మెయిల్ – గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
13-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 344, పేజీలు : 10+4 వెల : 6.50



కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ కన్నుమూత
2లో



గురువారం శ్రీకాకుళం జిల్లా తాళ్లవలస వద్ద జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్, పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు

# పెట్టుబడుల వరద

## యేడాదికి సగటున రూ. 11,994 కోట్లు రాక

### మార్చి 3-4న విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు

### త్వరలో జరిగే రెండు సదస్సులపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ, జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులను విరివి పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ క్రమంలోనే విశాఖలో మార్చి 3-4 తేదిల్ల గ్లోబల్ ఇన్వెస్టర్లు సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో మన రాష్ట్రంలో వనరులగురించి, రాష్ట్రంలో పెట్టుబడులగురించి వివరిస్తామని, అవకాశాలను కృత్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ పట్టణంలో త్వరలో జరగనున్న జి-20 వర్కింగ్ గ్రూపు సన్నాహక సమావేశం, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ -2023 ఏర్పాట్లుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు ఈ సదస్సులకు సంబంధించి ఏర్పాటు చేసిన నమునా కృత్యాలను, ప్రచారంశాల నమునాలను సిఎం జగన్ పరిశీలించారు. అనంతరం మార్చి 3-4 తేదిల్లో విశాఖలో జరగనున్న గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఏర్పాట్లుపై సిఎం జగన్ మాట్లాడుతూ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఇవి ఉండాలన్నారు. 2014-2019 మధ్య రూ.18.87 లక్షల కోట్లుకు ఎంఒయూలు చేసుకుంటే వాస్తవానికి ఆ మధ్య కాలంలో గ్రౌండ్ అయిన పెట్టుబడుల్లో ఏడాదికి సగటున రూ.11,994 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.

2019-2022 మధ్య గ్రౌండ్ అయిన పెట్టుబడుల్లో సగటున ఏడాదికి పెట్టుబడులు సగటున. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,693 కోట్లు వచ్చాయని వెల్లడి చేసారు. 2019 నుంచి ఇప్పటి వరకు ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రతిపాదనలు రూ.1,81,821 కోట్లు, ఈ పెట్టుబడులన్ని వేర్వేరు దశల్లో పురోగతిలో ఉన్నాయని, వీటి ద్వారా 1,40,903 మందికి ఉద్యోగ కల్పన జరుగుతొందన్నారు. వాస్తవిక పెట్టుబడులు లక్ష్యంగా సదస్సు ముందుగా సాగాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను సమగ్రంగా వివరించేలా కార్యక్రమం రూపొందించాలన్నారు. కొత్తతరహా ఇంధనాల తయారీసహా ప్రపంచవ్యాప్తంగా కొత్త తరహా ఉత్పత్తుల తయారీకి ఎపి వేదిక కావాలని సిఎం జగన్ తెలిపారు. దీనికి గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు ఊతం ఇవ్వాలన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా వివిధ దేశాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తామన్నారు. విదేశాలకు వెళ్తున్నప్పుడు అక్కడున్న పారిశ్రామికవాడలను పరిశీలించాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. వాటి నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే ఆ దేశాల్లో ఎంఎస్ఎంఇలు నడుస్తున్న తీరు అధ్యయనం చేయాలని సిఎం జగన్ అన్నారు. వాటి నిర్వహణ పద్దతులపై అవగాహన పెంచుకుని మన దేశంలో అమలు చేసే ప్రయత్నం చేయాలన్నారు. విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు మన దగ్గర ≫2

# జనసేనవస్తే ఉత్తరాంధ్ర ఆర్థిక రాజధాని

## యువశక్తి భారీసభలో పవన్ కల్యాణ్

### ఇది కళింగాంధ్రకాదు.. కలియబడే ఆంధ్ర

### మూడుముక్కల ముఖ్యమంత్రికి భయపడేదిలేదు: పవన్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) జనవరి 12ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను ఆర్థిక రాజధానిగా చేస్తానని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలోని తాళ్లవలస వద్ద గురువారం వివేకానంద జయంతి సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువశక్తి భారీ సభలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర పోరాట గడ్డ...ఇది కళింగ ఆంధ్ర కాదు .... కలియబడే ఆంధ్ర ... తిరగబడే ఆంధ్ర గిడుగు రామ్మూర్తి వంటి మహానుబావులనే ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇంకెన్నాళ్లు వెనుకబడిన ప్రాంతంగా ఉండాలని పాలకలకు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలో ఉపాధి కరువై వలసలు పోతున్నారని విమర్శించారు. నేను చివరి శ్వాసవరకు రాజకీయాలను వదలనన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని మూడు ముక్కల ముఖ్యమంత్రి పాలిస్తున్నారని జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తి తన గురించి మాట్లాడటం ఏంటని ఆయన ధ్వజమెత్తారు. తాను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్‌ను ఎదుర్కొన్న వాడినని.. వీళ్లకు ఎలా భయపడతానని ≫2

# జిఓ-1 తాత్కాలికంగా నిలిపివేత : హైకోర్టు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రోడ్లపైన, మూలాల్లో అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీను నిర్వహిం చడాన్ని నిలిపివేస్తూ జారీ చేసిన జీవో నెంబరు -1 ఏపీ హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెల 23వ తేది వరకు జీవో నెంబరు1పై హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. దీనిపై కౌంటన్ దాఖలు చేయాలని ఎపి ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. హైకోర్టు విచారణలో భాగంగా ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరాం వాదనలు వినిపించారు. పిల్‌పై ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం లేదన్నారు. నిబంధనలు ప్రకారం ఈ కేసులో రోస్టర్ రావడానికి ఆస్కారం లేదన్నారు.

వేకేషన్ బెంచ్ విధాన నిర్ణయాల కేసులను విచారించకూడదన్నారు. జడ్జీలను ఎంపిక చేసుకోవడంలో భాగంగా ఒక రాజకీయ పార్టీ దీన్ని ఉపయోగించుకుంటోందని స్పష్టం చేసారు. కందుకూరు, గుంటూరుల్లో ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో 11మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం జీవో నెంబరు1 ని తీసుకుని వచ్చింది. దీనిపై సీపీఐ నేత కె,రామకృష్ణ హైకోర్టు ఆశ్రయించారు. ఈ క్రమంలో హైకోర్టు జీవోనెం1పై తాత్కాలిక నిలిపివేత ఉత్తర్వులు ఇచ్చింది.

## ఎపి కేడర్ ఐఎఎస్‌లకు

# తెలంగాణలో ఇక్కట్లు!

### హైకోర్టు తీర్పు నేపథ్యంలో తప్పని పాలనా సమస్యలు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు, తదనంతర పరిణామాలు తెలంగాణ సర్కార్ ఇరకాటంలో పడింది. ఇదే సమయంలో రాష్ట్రంలో పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించిన ఐఎఎస్ అధికారులకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. సోమేశ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలతో పాటుగా, పరిపాలనలో కీలకమైన రెవెన్యూ, ఎక్సైజ్, సిసిఎల్‌ఎ, వాణిజ్య పన్నుల శాఖలే కాకుండా గనుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెరా ఛైర్మన్ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ శాఖలు, బాధ్యతలు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇప్పుడు ఈ కీలక శాఖల బాధ్యతన్నింటినీ ఎవరికి అప్పగించాలనే దానిపై సర్కార్ మల్లగుల్లాలు పడుతోంది. కొన్ని శాఖలు ఒకరికి, మరికొన్నింటి ఇంకొకరికి అప్పగించాలా లేక సిఎస్‌కే అదనపు బాధ్యతలు ఇవ్వాలా అనేది ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇప్పటికే ఐఎఎస్‌ల కొరతతో సతమతమవుతున్న ప్రభుత్వం ఇన్‌చార్జీలు, అదనపు బాధ్యతలతో నెట్టుకొస్తోంది. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో చూస్తే ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఐఎఎస్ అధికారి బిసి కార్పొరేషన్, గురుకులాలు, ఎంబిసి కార్పొరేషన్ ఇలా వివిధ విభాగాలకు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వాస్తవానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒక కమిషనర్, బిసి, ఎంబిసి కార్పొరేషన్లకు ఎండిలు, బిసి కమిషన్‌కు సెక్రటరీలుగా ఐఎఎస్ అధికారులు ఉండాలి. కానీ వీటన్నింటినీ ఒకే అధికారి అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కళాశాల విద్య, సాంకేతిక విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్ అదనంగా ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నారు.

ఇక అరవింద్‌కుమార్ ప్రస్తుతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటుగా, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గాకూడా వ్యవహరిస్తున్నారు. అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ అదనంగా తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరక్టరు, హౌసింగ్ శాఖ కమిషనర్‌గాను, పరిశ్రమల శాఖ కార్యదర్శి జ్యోతి బుధప్రకాశ్‌కు అదనంగా హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్‌తో పాటు, రవాణాశాఖ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా హైదరా ≫2



సిఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సోమేశ్

# ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన సోమేశ్

## సిఎం జగన్‌తో భేటీ

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారి సోమేశ్‌కుమార్ ఎపి ప్రభుత్వానికి జాయినింగ్ రిపోర్టును అందజేసారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎపి సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి సర్వీసుల్లో చేరికకు సంబంధించిన పత్రాన్ని అందజేసారు. సిఎస్ అనంతరం సోమేశ్ సిఎం జగన్మోహనరెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో సోమేశ్‌కుమార్ కొనసాగింపును ఇటీవల ఆరాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. విభజన సమయంలో ఆయన్ను ఎపికి కేంద్ర ప్రభుత్వం కేటా ≫2

## తిరుమలలో గదుల

# 'అద్దె' రగడ!

## 170 గదుల ఆధునీకరణ!

### విఐపిల వసతి అద్దె మాత్రమే పెంపు



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విఐపిలు బసచేసే గదుల "అద్దె"పెంపుపై రభస మొదలైంది. ఏకంగా 150 రూపాయలు అద్దె ఉన్న గదిని 1,700 రూపాయలకు పెంచడం, 750 రూపాయలు అద్దె గది 1,700 రూపాయలకు పెంచడంతో వసతి భారంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఇదే విశ్రాంతి భవనాల్లో కార్నర్ సూట్ గదుల అద్దె 250 రూపాయల నుంచి 2,200 రూపాయలకు , స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దె 750 రూపాయల నుంచి 2,200 రూపాయలకు టిటిడి పెంచడం పెద్ద దుమారాన్నే రేపుతోంది. అయితే కొండపై ఉన్న 7,500 గదుల్లో ఇక సామాన్య భక్తులు బసచేసే 50రూపాయలు, 100 రూపాయలు అద్దె ఉన్న 5వేల గదులు పెరగలేదు. పాత అద్దెలనే కొనసాగిస్తున్నారు. మిగిలిన 2,500 గదుల్లో మూడు విశ్రాంతి భవనాలు నారాయణగిరి ,వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి భవనాల్లోని 170గదులను 8 కోట్ల రూపాయలతో ఆధునీకరించి గీజర్లు, ఏసిలు, నాణ్య మైన కొయ్య మంచాలు, దివాన్, టివి తదితర వసతులు కల్పించారు. వసతులు కల్పించి ≫2





సిఎం జగన్‌తో కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారులు

## సిఎం జగన్‌ను కలిసిన కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ ఐఎఎస్ అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గురువారం ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌తో వారు పలుఅంశాలపై సౌహార్ద్ర పూర్వకంగా మాట్లాడారు. ఆయనను కలుసుకున్న అధికారులలో కేంద్ర ప్రభుత్వ డిఒపిటి కార్యదర్శి వి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎస్‌పిఎస్ రాజేపుత్. ఏపీ జీఏడీ స్పెషల్ సీఎస్ కె.ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## ఆర్థిక రాజధాని

≫ఆయన ప్రశ్నించారు. నేను ఒకే కులానికి చెందిన నాయకుడను కాను. తాను ఆంధ్ర, తెలంగాణ తెలుగు ప్రజలు బాగుండాలని కోరుకున్న వ్యక్తినన్నారు. నవరత్నాలు అని చెప్పే మూడు ముక్కల ముఖ్యమంత్రి పదకంతో డబ్బును అందించి మద్యంతో అదే డబ్బును లాగేసు కుంటున్న ఈ ప్రభుత్వం అవసరమాంటూ ఎద్దేవ చేశారు. నాకు సాటి మనిషి కోసం బతకడమే ఇష్టం. ప్రజా పోరాటంలో తానెవరికీ బయపడబోనని అవసరమైతే ప్రజల కోసం తన ప్రాణాలు కూడా అర్పిస్తానన్నారు. రాజు సరిగా లేకపోతే రాజ్యం నాశన మౌతుందని మనం మేల్కోకపోతే మన హక్కులను పరిర క్షించుకోకపోతే, జనసేన పార్టీకి మీరు అండగా నిలబడకపోతే మీ జీవితాలు మారవన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తానన్నారు. ఉత్తరాంధ్రలో ఉపాధి లేక యువత గంజాయి సాగులో నలిగిపోతుందని విమర్శించారు. నాకు అధికారంకన్నా మీ జీవితాలు బాగుండాలనే కోరుకుంటు న్నానన్నారు. ప్రజాస్వామ్యదేశంలో అందరూ సమాన మేనని తప్పుచేసినవాళ్లు నాయకులైనా సరే నిలదీయా ల్సిందేనని పవన్ అన్నారు. ఇసానైనా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సిపి బుద్ధి చెప్పాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తాను చంద్రబాబుతో మాట్లాడితే బేరాలు కుదిరిపోయాయని వైఎస్సార్‌సిపి మంత్రులు చులకన రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి చిల్లర వైఎస్సార్‌సీపీ పార్టీని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టాలన్నారు. పంచాయతీల్లో నిధులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దారిమళ్లించడంతో అభివృద్ధి కుంటిపడిందని సర్పంచ్, ఎంపిటిసీలు వాపోతున్నారని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను ఇస్తామన్నారు. తాను దశాబ్ధ కాలం పాటు ఒంటరిగా పోరాడాను. ఈసారి కూడా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సభలో పార్టీ పిఏసి సభ్యులు కె నాగబాబు, పార్టీ నేత నాదేండ్ల మనోహర్, హైపర్ ఆది తదితరలు పాల్గొన్నారు.

## పెట్టుబడుల వరద

≫పెట్టుబడి అవకాశాలు,రోడ్డు,జల,ఉపరితల రవాణా వ్యవస్థల గురించి వివరించాలన్నారు. మన రాష్ట్రం సాధిస్తున్న విజయాలు వివరించాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా,వైద్య రంగాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.గత మూడేన్నర ఏళ్ల కాలంలో రైతులకు వివిధ పథకాలు ద్వారా రూ.1.30లక్షల కోట్ల ఆర్థిక ప్రయోజనం కల్పించామన్నారు. విద్యా,వైద్య,ఆరోగ్యం,వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు.రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రతి నెల ఒకటో తేదినే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు.పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.30వేల కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా అయిదు కోట్ల మందికి అందించామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.23వేల కోట్లుపైగా అందించినట్లు చెప్పారు. విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనాలని, ఎరువులని, పురుగు మందులని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ-క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామంల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామంల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామంల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకేల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉండబోతున్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టర్లు అందుబాటులో ఉంటుందన్నారు.ఎప్పుడైనా రైతు ఆగ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.సమగ్ర భూసర్వే విధానం అమలులో ఉందన్నారు.అన్ని రంగాల్లోను రాష్ట్రం అభ్యున్నతి దిశలో ఉందన్నారు.విశాఖ పట్టణంలో జీ20 సన్నాహక సదస్సు కోసం ఏర్పాట్లు తదితరంశాలపై సిఎం జగన్ మాట్లాడుతూ ఈ సదస్సుకు ప్రపంచ దేశాలకు చెందిన 250మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఒక్కొక్క జీ-20 సభ్యదేశం నుంచి ఆరుగురు చొప్పున హాజరవుతారని తెలిపారు.అంతర్జాతీయ సంస్థల నుంచి నలుగురు చొప్పున హాజరవుతారన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మరో 100మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు.మార్చి 28-29 మధ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూపు సమావేశం జరుగుతుందన్నారు. సమావేశం కోసం విశాఖ నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రధాన జంక్షన్లు,సాగరతీరాలను సుందరీ కరించాలన్నారు. వీటిని శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేయాలన్నారు. ఆతిథ్యం, రవాణా ఏర్పాట్లలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు వీలుగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశాలకు వచ్చే వారికి సౌలభ్యం కోసం మొబైల్ యాప్‌ను అందు బాటులో ఉంచాలన్నారు. ప్రతినిధులు పర్యాటకప్రదేశాలను సందర్శించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పర్యాటక ప్రదేశాల వద్ద ఆహ్లాదక పరిస్థితులుండాలన్నారు. ఉప ముఖ్యమంత్రులు బూడి రాజన్నదొర,బూడి ముత్యాలనాయుడు,మంత్రులు తానేటి వనిత,బొత్స సత్యనారా యణ, బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్నాధ్,ఆదిమూలపు సురేష్,పినిపే విశ్వరూప్,దాడిశెట్టి రామలింగేశ్వర రావు(రాజా),చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, విడదల రజని,సీఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి,డీజీపీ కెవిరెడ్డి రాజేంద్రనాధ్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీ, పరిశ్రమలశాఖ ఎస్‌సీఎస్ కరికాల వలవన్,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,పర్యాటక సాంస్కృతి శాఖ ఎస్‌సీఎస్ రజత్‌భార్గవ్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు,ఐఅండ్‌పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె,శ్యామలరావు,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గ్లోబల్ ఇన్వెస్టర్స్, జీ-20 దేశాల సదస్సులకు సంబంధించి వివిధ ఉత్పత్తులను పరిశీలిస్తున్న సిఎం జగన్

## కేంద్ర మాజీమంత్రి శరద్ యాదవ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర మాజీ మంత్రి ఆర్జేడీ నేత శరద్‌యాదవ్ గురువారం కన్నుమూశారు. ఆయనకుమార్తె సుభాసిని యాదవ్ ఆయన మరణ వార్తను సోషల్‌మీడియా సైట్ ఫేస్‌బుక్‌లో ధృవీకరించారు. నా తండ్రి ఇకలేరు అని ఆమె ఫేస్‌బుక్‌లో పోస్టుపెట్టారు. ఏడుపర్యాయాలు లోక్‌సభకు ఎన్నిక యిన శరద్‌యాదవ్ రాజ్యసభకు కూడా జెడియు నుంచి మూడుసార్లు ఎన్నికయ్యారు. జనతాదళ్ యునైటెడ్ పార్టీకి మొట్టమొదటి జాతీయ అధ్య క్షుడుగా పనిచేసారు. 2003లో ఆపార్టీ ఆవిర్భావం నుంచి 2016వరకూ పార్టీ అధ్యక్షుడుగానే కొనసాగారు. తదనంతరం రాజ్యసభనుంచి అనర్హత పొంది పార్టీ సామాన్యసభ్యత్వం, ఇతర పార్టీపదవులనుంచి కూడా వైదొలాల్సి వచ్చింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. సోషలిస్టు నాయకునిగా శరద్ యాదవ్‌కు పేరుంది. తాను జీవితిలో స్థాపించిన లోక్‌తాంత్రిక్ జనతాదళ్(ఎల్జేడి)ని రాష్ట్రీయ జనతాదళ్‌లో విలీనంచేసారు. 2018లో ఆయన జెడియుతో విభేదించి సొంతంగా ఎల్జేడిని స్థాపించారు. తర్వాత ఈపార్టీని కూడా లాలూ ప్రసాద్‌యాదవ్ తనయుడు అధినేతగా ఉన్న రాష్ట్రీయజనతాదళ్‌లో విలీనంచేసారు.

## విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ డివిజన్‌లో గురువారం పలు రైళ్లు రద్దయ్యాయి.దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు.ట్రాక్ నిర్వహణ పనులు కారణంగా రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.13.14వ తేదీల్లో కొన్ని రైళ్లను రద్దు చేసామని వారు తెలిపారు.విజయవాడ - బిట్రగుంటరైలు, కాకినాడ పోర్టు- విశాఖపట్టణం, విజయవాడ- గూడూరు నేడు రద్దయ్యాయి..13న బిట్రగుంట- చెన్నయి సెంట్రల్, చెన్నయి సెంట్రల్-బిట్రగుంట ,విజయవాడ- ఒంగోలు.విజయవాడ-భద్రచలం ప్యాసింజరు రద్దు అయ్యాయి.13,14న బిట్రగుంట- చెన్నయి,.13న గూడూరు -విజయవాడ,రైలు రద్దయ్యాయి.

### వారం - వర్జ్యం

13-1-2023 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, శార్వరి ఋతుపాఠ

షష్ఠి మ.01-48; ఉత్తర మ.12-58

వర్జ్యం రా.09-44 ల 11-24

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

```
SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:12/01/23
DAY - SINGAM SERIES  Dr No:169
1st Prize Rs.100000/- 687592
2nd Prize Rs.7000/- 68487
3rd Prize Rs.3500/-
06197 07200 08085 17384 29259
30024 63111 72200 74305 84464
4th Prize Rs.200/-
1397 2505 2754 2765 3939 6039 6905
7151 7953 9080
5th Prize Rs.100/-
1732 1972 2570 4174 4529 4621 5208
6136 9112 9519
6th Prize Rs.50/-
0006 2304 3754 4398 5820 7672 8708
0219 2343 3788 4817 5907 7699 8780
0393 2531 3806 4860 5986 7788 9027
0509 2598 3816 4869 6012 7814 9060
0765 2608 3826 4987 6046 7902 9428
0875 2637 3857 5058 6161 7923 9775
0890 2733 3897 5140 6181 7977 9799
0952 2781 3951 5161 6220 8183 9875
1252 2921 4009 5216 7156 8215 9962
1313 2956 4049 5454 7232 8329 9966
1396 2973 4081 5468 7241 8334
1431 3204 4139 5626 7430 8385
2147 3223 4307 5659 7454 8525
2196 3511 4332 5679 7521 8532
2302 3732 4355 5704 7639 8664

DAY - KUIL SERIES  Dr No:169
1st Prize Rs.100000/- 584949
2nd Prize Rs.7000/- 26008
3rd Prize Rs.3500/-
08093 11113 21490 29507 36236
36929 48290 52658 61104 87523
4th Prize Rs.200/-
0806 2204 2393 2473 3080 3870 6487
7562 9176 9983
5th Prize Rs.100/-
0621 1378 1420 1821 4320 4862 7214
7859 8095 9022
6th Prize Rs.50/-
0118 1281 3006 4589 6476 7695 9115
0172 1321 3150 4642 6531 7813 9152
0190 1342 3156 4754 6674 7814 9225
0207 1526 3474 4807 6901 7821 9251
0208 1635 3524 4920 7078 7877 9314
0250 1839 3593 4932 7157 8010 9493
0395 2102 3604 4994 7186 8062 9555
0460 2236 3702 5001 7346 8133 9632
0697 2266 3836 5032 7388 8241 9636
0753 2316 3844 5035 7406 8301 9672
0765 2676 4011 5553 7508 8650
0780 2684 4019 5733 7535 8751
0834 2699 4059 5884 7563 8791
0966 2797 4330 6019 7566 8956
0978 2915 4449 6139 7618 9042

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:12/01/23
DAY - ROSA SERIES  Dr No:169
1st Prize Rs.100000/- 719428
2nd Prize Rs.7000/- 93908
3rd Prize Rs.3500/-
08837 14271 26113 31393 38801
44630 66327 69675 75651 90831
4th Prize Rs.200/-
1709 1981 2182 3191 5165 6204 6342
7237 7777 8957
5th Prize Rs.100/-
0468 1441 1733 4018 5408 5718 6956
8426 8893 9505
6th Prize Rs.50/-
0458 1817 2927 4724 6102 7873 9263
0649 1858 2973 4906 6186 7982 9341
0672 1965 3097 4913 6348 8174 9346
0722 1986 3241 5161 6391 8537 9369
0817 2118 3268 5175 6566 8639 9712
0938 2129 3451 5384 6756 8746 9755
0950 2269 3549 5388 6879 8763 9833
1059 2326 3557 5430 6987 8860 9853
1157 2368 3984 5733 7010 8898 9890
1163 2381 4126 5818 7013 8902 9950
1289 2504 4166 5843 7072 8945
1341 2555 4213 5870 7267 9062
1360 2598 4546 5873 7306 9081
1742 2626 4636 5892 7507 9095
1783 2884 4667 6097 7760 9129

DAY - DEER SERIES  Dr No:169
1st Prize Rs.100000/- 823477
2nd Prize Rs.7000/- 09999
3rd Prize Rs.3500/-
12983 24372 36614 36812 54988
68697 73029 80989 82243 84099
4th Prize Rs.200/-
0551 0622 1978 4614 4841 5037 6623
7479 8650 9208
5th Prize Rs.100/-
1315 1393 1697 2133 2378 3001 3357
5753 6875 9629
6th Prize Rs.50/-
0111 1071 3146 4585 5939 7464 8565
0175 1129 3280 4738 6038 7621 8798
0370 1347 3333 4833 6059 7679 8833
0408 1381 3586 4912 6077 7694 9183
0415 1385 3590 5016 6304 7834 9277
0439 1523 3623 5132 6461 7837 9410
0483 1732 3686 5262 6565 7878 9719
0534 2065 3765 5376 6791 8078 9821
0667 2118 3821 5379 6897 8124 9878
0720 2396 3907 5402 6943 8196 9983
0747 2816 3909 5589 6948 8199
0786 2817 4162 5726 7050 8223
0852 2952 4245 5756 7210 8237
0921 2956 4369 5890 7290 8297
0976 3064 4465 5893 7395 8311

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:12/01/23
DAY - THANGAM SERIES  Dr No:169
1st Prize Rs.100000/- 398936
2nd Prize Rs.7000/- 13843
3rd Prize Rs.3500/-
02220 30300 52463 70549 73521
84731 87018 88183 96372 96705
4th Prize Rs.200/-
3327 4231 4524 5105 5246 6445 6745
8791 9291 9680
5th Prize Rs.100/-
0693 0891 1574 2469 4543 5321 6399
7468 8020 8753
6th Prize Rs.50/-
0160 2065 3879 5547 6587 7402 9232
0334 2097 3881 5565 6718 7405 9453
0713 2291 4012 5599 6811 7498 9457
1190 2350 4155 5686 6844 7584 9550
1201 2489 4338 5956 6919 8254 9774
1410 2492 4594 5974 6929 8363 9775
1573 2545 4833 6130 6977 8603 9823
1652 2566 4875 6243 7027 8660 9878
1715 2842 4999 6247 7054 8825 9917
1740 3132 5012 6249 7154 8844 9948
1983 3369 5058 6297 7198 8853
1992 3620 5124 6402 7227 8863
2033 3685 5172 6427 7260 8886
2055 3703 5279 6466 7262 9023
2064 3789 5292 6478 7362 9224

DAY - VAIRAM SERIES  Dr No:28
1st Prize Rs.50000/- 275763
2nd Prize Rs.7000/- 03694
3rd Prize Rs.3500/-
10008 26277 37636 50784 64143
65277 79221 89451 91586 95897
4th Prize Rs.200/-
0382 0773 0968 1865 1899 2943 5941
5947 6424 8254
5th Prize Rs.100/-
0470 0990 1800 4539 6635 7281 8428
8522 8778 9830
6th Prize Rs.50/-
0241 1612 2964 4173 5512 7208 9286
0297 1652 3106 4180 5653 7228 9288
0437 2039 3148 4328 5895 7254 9357
0438 2046 3165 4344 5959 7480 9435
0461 2048 3300 4402 6258 7566 9487
0535 2140 3350 4591 6304 7641 9555
0689 2260 3356 4609 6314 8038 9766
0746 2559 3387 4620 6414 8196 9784
0814 2607 3563 4676 6439 8372 9833
0986 2707 3574 4856 6733 8535 9883
1153 2718 3668 4857 6781 8588
1239 2802 3675 5138 6807 8644
1253 2914 3721 5209 6834 8851
1488 2929 3723 5328 6860 8926
1558 2936 3790 5419 7016 9120

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:12/01/23
DAY - NALLANERAM SERIES  Dr No:169
1st Prize Rs.50000/- 615917
2nd Prize Rs.7000/- 16041
3rd Prize Rs.3500/-
09472 10523 38971 42026 51735
59818 65380 81123 93790 93865
4th Prize Rs.200/-
1040 1897 1955 3126 3998 5059 6496
6972 7432 9231
5th Prize Rs.100/-
1318 1388 2327 3973 4119 4442 4674
4837 9421 9951
6th Prize Rs.50/-
0120 1405 2477 4380 5785 7635 8960
0203 1491 2508 4775 5829 7709 9062
0290 1505 2548 4856 5969 7796 9095
0359 1547 2569 4858 6032 7832 9215
0404 1577 2948 4900 6045 7891 9493
0510 1742 3047 5010 6135 7898 9522
0554 1852 3187 5118 6349 8045 9671
0807 1952 3414 5231 6663 8101 9710
0842 2006 3483 5258 6885 8267 9759
0955 2181 3713 5287 6921 8404 9775
1172 2204 4033 5361 6982 8617
1197 2216 4035 5475 7020 8626
1204 2220 4127 5575 7225 8767
1357 2318 4128 5751 7274 8804
1385 2416 4272 5772 7362 8949

DAY - MANI SERIES  Dr No:28
1st Prize Rs.50000/- 193807
2nd Prize Rs.7000/- 40406
3rd Prize Rs.3500/-
05381 06263 12978 18267 18446
19722 29852 90750 93665 98858
4th Prize Rs.200/-
1009 1212 1308 1588 2801 3965 4149
4626 6574 8755
5th Prize Rs.100/-
2037 2211 3798 7109 7458 7656 8238
9112 9324 9854
6th Prize Rs.50/-
0131 1488 2864 4448 5553 7267 9197
0169 1501 2943 4453 5635 7304 9268
0212 1642 3068 4520 6098 7586 9285
0265 1728 3202 4621 6127 7734 9355
0294 1916 3254 4835 6258 7774 9357
0364 1918 3451 4899 6383 7879 9404
0523 1930 3556 4912 6445 8235 9405
0678 1937 3877 4925 6530 8254 9438
0893 1938 4114 4930 6565 8256 9641
0951 1993 4192 5002 6628 8406 9699
0964 1997 4204 5075 6734 8815
1002 2435 4305 5089 6781 8992
1253 2458 4318 5167 6960 9052
1280 2716 4326 5321 6965 9081
1383 2765 4405 5342 7243 9149

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:12/01/23
DAY - KUMARAN SERIES  Dr No:169
1st Prize Rs.50000/- 926262
2nd Prize Rs.7000/- 35457
3rd Prize Rs.3500/-
06753 21423 25573 44741 46319
61712 62704 69414 73757 92038
4th Prize Rs.200/-
1324 3046 3111 5089 5281 7247 7358
7402 8500 9986
5th Prize Rs.100/-
0895 3211 3259 3273 4116 4934 7177
8076 8581 8597
6th Prize Rs.50/-
0226 1993 3750 4961 5822 7151 9016
0461 2059 3811 4980 5931 7279 9107
0558 2273 3885 5049 5960 7334 9144
0596 2342 3897 5182 5990 7434 9172
0648 2563 3969 5252 6198 7473 9229
1032 2730 4075 5333 6235 7674 9432
1144 2756 4380 5413 6252 7702 9574
1415 2824 4422 5435 6325 7762 9597
1438 3074 4456 5507 6347 7975 9677
1628 3180 4585 5604 6395 7976 9933
1634 3290 4639 5625 6514 8097
1747 3368 4643 5667 6589 8332
1854 3478 4647 5738 6865 8629
1857 3619 4728 5754 6962 8768
1871 3635 4837 5820 7077 8940

DAY - VISHNU SERIES  Dr No:169
1st Prize Rs.50000/- 373644
2nd Prize Rs.7000/- 62346
3rd Prize Rs.3500/-
18600 20186 22010 30764 33851
43263 67198 75517 84148 96582
4th Prize Rs.200/-
0770 0894 3139 3482 6914 7035 7134
7145 8211 9777
5th Prize Rs.100/-
1226 3291 4896 5065 6638 6692 6768
7009 9511 9955
6th Prize Rs.50/-
0254 1710 3049 4762 6274 7574 8620
0264 1851 3271 4867 6448 7576 8905
0467 1857 3289 4945 6492 7742 8913
0632 2102 3354 4973 6517 7827 9255
0744 2216 3541 5088 6523 7837 9430
0856 2243 3562 5355 6640 7864 9487
0880 2356 3632 5565 6797 7992 9661
0915 2405 3810 5687 6944 8061 9691
0951 2431 3855 5806 6950 8063 9724
1271 2457 4097 5822 6963 8145 9864
1356 2648 4208 5843 7048 8209
1379 2783 4513 5878 7333 8305
1600 2810 4522 5983 7349 8310
1601 3029 4629 6166 7352 8354
1660 3045 4761 6259 7433 8532

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:12/01/23
SWARNALAXMI SERIES  Dr No:169
1st Prize Rs.50000/- 262718
2nd Prize Rs.7000/- 73104
3rd Prize Rs.3500/-
16432 16950 27535 38416 49217
51105 62422 73911 84396 95481
4th Prize Rs.200/-
1244 2170 2304 2962 4411 4750 5832
7150 9365 9861
5th Prize Rs.100/-
0038 0328 2275 2710 3059 3553 3675
8035 8695 9858
6th Prize Rs.50/-
0065 1722 2795 4489 5787 7198 8816
0203 1822 2908 4553 5808 7607 8883
0236 1904 2923 4643 5840 7608 9162
0245 1980 2925 4694 5926 7679 9245
0500 2018 3100 4799 6005 7729 9352
0569 2040 3201 4952 6050 7920 9516
0664 2056 3626 4958 6065 7944 9676
0736 2145 3882 5082 6183 8185 9685
0912 2152 3942 5178 6205 8186 9722
1068 2236 4020 5221 6365 8188 9923
1086 2297 4119 5432 6664 8408
1146 2332 4178 5496 6835 8444
1349 2347 4235 5502 6967 8768
1392 2378 4259 5641 7000 8783
1482 2383 4338 5682 7142 8796

DAY - LION SERIES  Dr No:28
1st Prize Rs.50000/- 315330
2nd Prize Rs.7000/- 61161
3rd Prize Rs.3500/-
15991 26934 37987 48267 48977
59496 61938 72924 83596 94323
4th Prize Rs.200/-
0003 0670 1259 2107 2674 2868 5095
7771 8233 9413
5th Prize Rs.100/-
1548 1875 2363 2898 4219 5306 5326
6079 9052 9729
6th Prize Rs.50/-
0006 1576 3030 5119 6780 7851 9358
0094 1641 3190 5361 6860 7942 9372
0196 1704 3227 5397 6868 8026 9395
0298 1773 3284 5653 6882 8069 9436
0680 1895 3366 5784 6910 8114 9482
0876 2143 3368 5854 7044 8154 9549
0888 2157 3856 6015 7054 8284 9563
1010 2266 3869 6111 7124 8341 9565
1182 2321 4061 6151 7356 8402 9706
1216 2371 4259 6210 7453 8403 9981
1338 2439 4353 6267 7494 8427
1404 2492 4363 6500 7575 8436
1517 2555 4976 6581 7669 8688
1535 2936 4997 6594 7835 9082
1574 2984 5100 6738 7843 9088
```

## తెలంగాణలో ఇక్కట్లు!

≫బాద్, మ మేడ్చల్ తదితర జిల్లాలకు పూర్తి స్థాయి కలెక్టర్లు కాకుండా ఇన్‌ఛార్జులే ఉన్నారు. ఈ విధంగా ఒకరికే పలు అదనపు బాధ్యతలు అప్పగించి పరిపాలనను సాగిస్తున్న తరుణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహారంలో కోర్టు తీర్పు, అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ విభాగం (డిఒపిటి) ఆ వెనువెంటనే రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వాన్ని గందరగోళంలో నెట్టేశాయి. మిగిలిన అధికారుల విషయంలోనూ ఇదే తరహా వైఖరిని అనుసరిచే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయింపులు జరిగినా కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) స్టేతో తెలంగాణలో కొనసాగుతున్న 8 మంది ఐఏఎస్‌లకూ ఇబ్బందులు తప్పకపోవచ్చని ఉన్నతాధికారవర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా వాణీప్రసాద్, ఎం ప్రశాంతి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, కాటా అమ్రపాలి తదితర ఐఏఎస్‌లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు జరిపినా క్యాట్ స్టేతో తెలంగాణలో కొనసాగుతున్నారు. ఇప్పుడు వీరందరి పరిస్థితి ఏమిటనేది అటు ఐఎఎస్ అధికారవర్గాల్లోనూ, మరోపక్క ప్రభుత్వంలోనూ సందిగ్ధత నెలకొంది.

## తిరుమలలో గదుల 'అద్దె' రగడ!

≫ధరలను పెంచడంపై గత కొద్దిరోజులుగా వస్తున్న ఆరోపణలు,విమర్శలను టిటిడి అధికారులు తప్పుపడుతున్నారు. విఐపిలు బసచేసే గదుల్లో అద్దె వ్యత్యాసం లేకుండా చేసేందుకే అద్దె నిర్ణయించామనే వాదన టిటిడి అధికారులు వినిపిస్తున్నారు. ఆధునీకరించిన గదుల్లో విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చుగా రోజుకు 600 రూపాయలు వరకు వ్యయం అవుతుందని, సామాన్యభక్తులు కోసం ఉన్న 50,100 రూపాయలు గదుల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యుత్ ఛార్జీలు. ఇతర నిర్వహణ ఖర్చులు రోజుకు 250 రూపాయలు వ్యయం అవుతుందని టిటిడి అధికారుల సమాచారం. ఈ నేపథ్యంలోనే విఐపిలు బసచేసే విశ్రాంతి భవనాల గదుల అద్దెమాత్రమే పెంచడం జరిగిందని టిటిడి వెల్లడించింది.

**రూ.120కోట్లతో కాటేజీల అద్దెగదుల ఆధునీకరణ!:**

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు బసచేసే జీఎన్‌సి, ఏఎన్‌సి, ఎస్‌ఎన్‌సి, ఎస్‌ఎంసి, టిబిసి, రాంభగీచా,సప్తగిరి విశ్రాంతి భవనాల్లోని 5వేల వరకు గదులు అద్దె రోజుకు 50రూపాయలు, 100 రూపాయలు గదులను 120కోట్ల రూపాయలతో గీజర్లు, ఫర్నీచర్, ఫ్లోరింగ్ తదితర ఆధునీకరణ పనులు చేపట్టినా అద్దె పెరగలేదు. తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని అతిధి గృహాలు గదులు గాక విఐపిలకు కేటాయించే నారాయణగిరి 1,2,3,4 విశ్రాంతి గృహాలు, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్ విశ్రాంతి గృహాల్లో 170 గదులు ఆధునీకరించడంతోనే అద్దెలను 1,700 రూపాయలు, 2,200 రూపాయలకు పెంచారు. ఈ గదుల అద్దెతో బాటు కాషన్ డిపాజిట్ కూడా అంతే మొత్తంలో భక్తులు చెల్లించాల్సి రావడం భారంగానే భావిస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్య భక్తులకు నాలుగు వసతి సముదాయల్లో దాదాపు 7,400 లాకర్లులో దాదాపు 15వేల మంది వరకు భక్తులకు ఉచితంగా బస కల్పిస్తోంది. ఇంకా తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాద వితరణ. జలప్రసాదం, ఉచిత బస్సుల రవాణా, ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ పంపిణీ వంటి సదుపాయాలు భక్తులకు టిటిడి కల్పిస్తున్నా, గదుల అద్దెల పెంపుపై దుమారం రేపడాన్ని టిటిడి అధికారులు, ఉద్యోగులు, కొందరు భక్తులు కూడా తప్పుపడుతున్నారనేది టిటిడి ఉన్నతాధికారుల వాదన. మొత్తం మీద గతంలో ఎన్నడూలేని విధంగా గదులు ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతోనే అద్దె పెంపు జరిగిందనేది టిటిడి కొసమెరుపు సమాధానం.

**100 కోట్లతో పిఎసి 5 నిర్మాణం!:**

సాధారణంగానే తిరుమలగిరులు రోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడితో కిటకిటలాడుతుంటుంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు 30వేలమందివరకు వసతి కల్పించే అవకాశం ఉంది. ఈ సంఖ్య దాటితే గదుల కొరత ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సామాన్యభక్తుల సౌకర్యార్థం తిరుమలలో యాత్రికుల ఉచిత వసతి సముదాయాలు పిఏసి 1,2,3లో 15వేలమంది వరకు భక్తులు బసచేసినా ఉచితంగా గదులు, లాకర్లు, మరుగుదొడ్లు, స్నానపగదులు కల్పించారు. ఇదే తరహాలోనే త్వరలోనే మరింతమంది సామాన్య భక్తులకు ఉచిత వసతి కల్పించే యోచనతో టిటిడి 100 కోట్ల రూపాయలతో పిఏసి 5 నిర్మాణం చేపట్టడంపై దృషిపెట్టింది. ఇందుకోసం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి కార్యాచరణ చేపట్టింది.

## ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన సోమేశ్

≫ యించగా, కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) తెలంగాణకు మార్చింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం 2017 తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను కొట్టేసి సోమేశ్‌కుమార్ ఎపిలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ తీర్పు వచ్చిన గంటల వ్యవధిలోనే కేంద్రసిబ్బంది,శిక్షణ వ్యవహారాల శాఖ (డిఒపిటి) ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమేశ్‌కుమార్ ఎపి ప్రభుత్వానికి రిపోర్టు చేసారు. తనకు అప్పగించే బాధ్యతల్లో కొనసాగాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు సోమేశ్‌కుమార్ స్థానంలో తెలంగాణా కొత్త సిఎస్‌గా శాంతి కుమారిని నియమించారు.సోమేష్‌కుమార్ విఆర్ఎస్ తీసుకుంటారని ప్రచారం జరిగింది.అయితే ఆయన ఇంకా తనకు ఆలోచనలేదని తెలిపారు.ప్రభుత్వం తనకు ఏ పనిని అప్పగిస్తే అది చేస్తానని తెలిపారు.ప్రభుత్వ సర్వీసుల్లో బాధ్యతలను సరిగ్గా నిర్వహించడం ముఖ్యమన్నారు.తనకు సముచితమైన బాధ్యత ఎపి ప్రభుత్వం అప్పగిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

### వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృత్తి కళాకారులకు లాభదాయకం.

**వృషభం:** బ్యాంకు రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది.ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** దైవ చింతన అలవడుతుంది. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** చిరు వ్యాపారులకు సామాన్యం. పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది.

**వృశ్చికం:** నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ ఖర్చులు అధికం.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**మకరం:** స్త్రీలకు సామాన్యం. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి.

**కుంభం:** సాహిత్య సభలకు హాజరవుతారు. ఉద్యోగులకు పనిభారం అధికం.

**మీనం:** ప్రారంభించిన పనులు వాయిదా. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 67.01 కోట్లు

మరణాలు-67.21 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 196


మరణాలు -0

**తెలంగాణలో**

తాజా కేసులు- 5

మృతులు -0

# సామాన్యభక్తులపై 'అద్దె'భారం లేదు!



## టిటిడిపై దుష్ప్రచారం నమ్మొద్దు: ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై అద్దె గదుల ధరలు పెంచామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, పూర్తి సమాచారం తెలుసుకోకుండా మాట్లాడటం బాధాకరమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అన్నారు. తిరుమలలో గదుల అద్దె పెంచారని విమర్శలు వస్తుండటం, రాజకీయంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి , జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్‌తోకలసి మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తిరుమలలో 7,500 గదులు ఉన్నాయని, వీటిలో సామాన్యభక్తులు బసచేసే కాటేజీల గదుల అద్దె 50,100 రూపాయలు గత40 సంవత్సరాలుగా అలగే ఉందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 116 కోట్ల రూపాయలతో గదులు ఆధునీకరణ చేశామన్నారు. తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే 50 రూపాయలు గదిని ప్రైవేటు హోటళ్ళలో 2వేల రూపాయలకు కేటాయిస్తారన్నారు. ఒక్కో గదికి ఆధునీకరణకు 5లక్షలు రూపాయలు ఖర్చుచేశామన్నారు. పెరిగిన అద్దె ధరల వల్ల టిటిడికి ఆదాయం నామమాత్రమే. సామాన్యభక్తుల కోసం టిటిడి అందిస్తున్న సౌకర్యాలకు నెలకు 30కోట్లు రూపాయలు ఖర్చుచేస్తోందన్నారు. టిటిడిపై విమర్శలనూ ఆయన ఖండించారు. టిటిడిపై విమర్శలు చేసేవారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని, తిరుమలకు వచ్చి స్వయంగా పరిశీలించవచ్చన్నారు. సామాన్యభక్తుల గదుల అద్దె పెరగలేదని, విఐపిలు బసచేసే విశ్రాంతి భవనాల అద్దె మాత్రమే పెంచామన్నారు. పద్మావతి, ఎంబిసి ప్రాంతాల్లో సౌకర్యాలు ఎక్కువగా ఉన్న గదుల అద్దె ఎక్కువగా ఉంటుందన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ టిటిడి నిర్ణయాలపై విమర్శించడం సరైన విధానం కాదన్నారు. వైకుంఠ ఏకాదశి వైకుంఠద్వార దర్శనాలు పదిరోజులు చేసి వ్యాపార కేంద్రంగా మార్చారని విమర్శలు చేయడం సబబు కాదన్నారు. దీనిపై చర్చకు సిద్దంగా ఉన్నామని, టిటిడి మాజీ ఛైర్మన్ చర్చకు రావాలని ఇఒ ఆహ్వానించారు. మఠాధిపతులు, పీఠాధిపతులతో చర్చించి సాంప్రదాయం ప్రకారం తీసుకున్న నిర్ణయాలను తప్పు పడుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైష్ణవ సాంప్రదాయం కావున 32మంది పీఠాధిపతులు, అనేకమంది ఆచార్యులు చెప్పిన తరువాతే పదిరోజులు వైకుంఠద్వార దర్శనం అమలుచేస్తున్నామన్నారు. పదిరోజులు పాటు వైకుంఠ దర్శనాలు 6.9లక్షలమంది భక్తులకు కల్పించామన్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని ఆధునీకరించిన నారాయణగిరి, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి గదులను అక్కడి సౌకర్యాల గురించి వివరించారు. తిరుమల, తిరుపతిలో టిటిడి చేపట్టిన సౌకర్యాలు, చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు హారీంద్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద స్వామికి నివాళిని అర్పిస్తున్న సిఎం జగన్

## స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తన కార్యాలయం ప్రాంగణంలో ఏపీ సీఎం జగన్ వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత శక్తివంతమైతే వ్యవస్థ అన్ని దిశలో దృఢపడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థి, యువతకు ప్రభుత్వం అత్యంతర స్ఫూర్తిదాయకమై సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలను అందించే దిశలో విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. జిల్లాకు ఒక వైద్యకళాశాల ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి ఆధారిత విద్యను కళాశాల స్థాయిలో అందిస్తున్నామన్నారు. ఐటిఐ.పాలిటెక్నికల్ విద్యలో అత్యాధునీక కోర్సులు తీసుకుని వస్తున్నామన్నారు. వివేకానందుడు చెప్పినట్లు విద్యార్థి,యువత బాధ్యతను గుర్తించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 28న మినీబ్రహ్మోత్సవంపై సమీక్ష

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం సప్తగిరుల్లో 28వతేదీ సూర్య జయంతి సందర్భంగా రథసప్తమి పర్వదినం వేడుకలు నిర్వహణపై గురువారం సాయంత్రం అన్నమయ్య భవనంలో టిటిడిఇఒ ఎవి ధర్మారెడ్డి సమీక్షించారు. ఒకేరోజు సప్తవాహనాలపై ఏడు కొండలదేవుడు ఊరేగనుండటం, ఉదయం తొలి వాహనంగా సూర్యప్రభవాహనం, రాత్రి చివరగా చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ ఒకేరోజు వేడుకలకు అశేషసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు హారీంద్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో బిందుసేద్య పరికరాలు అందించాలి




సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి

### -చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో సర్వే వేగవంతం చేయాలి!

### ఎపిఎంఐపి రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి

**కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త :** బిందుసేద్యం పరికరాలకు దరఖాస్తులు చేసుకున్న రైతులకు సకాలంలో పరికరాలు అందించాలని రాష్ట్ర మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి హరినాథ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం చిత్తూరు జిల్లా కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని పిడిలు, ఎపిడిలు, డిడిలు,ఎడిహెచ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు, తుంపర్ల సేద్యం రాయితీలకు దరఖాస్తు చేసుకున్న రైతుల భూముల ప్రాథమిక సర్వే, పరికరాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో బిందు సేద్యం పథకం అమలుకు ఎంఐ కంపెనీలు, మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది సర్వేలు చేయాలన్నారు. బిందుసేద్యం పరికరాల కోసం డిడిలు చెల్లించిన రైతులకు కంపెనీల ప్రతినిధులు జాప్యం చేయక సకాలంలో పరికరాలు అందించి అమర్చడం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మూడు జిల్లాల పరిధిలో అమలవుతున్న బిందు సేద్యం విస్తీర్ణం, పంటలసాగు, రైతులకు అందిస్తున్న రాయితీల గురించి అడిగి తెలుసుకున్నారు.

5 ఎకరాల లోపు ఉన్న సన్న,చిన్నకారు రైతులకు 90శాతం రాయితీతో రూ 2.18లక్షలకే బిందుసేద్యం పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. 5 ఎకరాల పైబడి కలిగిన రైతులకు 70శాతం రాయితీతో రూ 3.46 లక్షల రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే సన్న,చిన్నకారు రైతులకు స్ప్రింక్లర్లపై 55 శాతం, 5 ఎకరాలనుంచి పది ఎకరాలు కలిగిన రైతులకు 45శాతం రాయితీ అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి పిడి మధుసూధన్ రెడ్డి, హార్టికల్చర్ ఎడి కోటేశ్వరరావు, ఎపిఎంఐపి ఎపిడి రమణారెడ్డి, హెచ్ఓ డింపుప్రియశ్రీ, హార్టికల్చర్,ఎపిఎంఐపి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం ఆవరణలో ఆప్కో స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాధ్

**సచివాలయం. జనవరి 12. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆప్కో స్టాల్‌ను రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, ఐ.టి మరియు చేనేత, జౌళి శాఖల మంత్రి గుడివాడ అమర్నాధ్ గురువారం ప్రారంభించారు. స్టాల్‌లో క్రయాల కోసం ఉంచిన ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం తదితర ఫ్యాన్సీ చీరలతో పాటు పెడన కలంకారీ, పొందూరు ఖద్దరు వస్త్రాలను మంత్రి సందర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌కు డిజైన్‌ను రూపొందించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ప్రతినిదులను అభినందిస్తూ వారిని దుశ్శాలువాలతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ నూతన డిజైన్‌తో కూడిన చేనేత వస్త్రాలను ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సంక్రాతి కానుకగా ఈ స్టాల్‌ను సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా నున్న 90 అప్కో షోరూంల ద్వారా ఈ ఏడాది రూ.100 కోట్ల మేర వ్యాపారం చేయాలనే లక్ష్యంతో అప్కో సంస్థ పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేతన్న నేస్తం పథకం క్రింద ఇప్పటికే రూ.775 కోట్ల మేర ఆర్ధిక సహాయాన్ని చేనేత కార్మికులను అందజేయడం జరిగిందన్నారు.

చేనేత కార్మికులకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరాలన్న లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం చేనేత కార్మికుల పింఛను అర్హత వయస్సును 60 నుండి 50 సంవత్సరాలకు తగ్గించడం జరిగిందన్నారు. దీంతో లక్ష మంది చేనేత కార్మికులకు ఫింఛనును జగనన్న ప్రభుత్వం అందజేయడం జరుగుచున్నదన్నారు. ఇందు కోసం ఇప్పటి వరకూ రూ.1150 కోట్లను ఫింఛను రూపంలో చేనేత కార్మికులకు అందజేయడం జరిగిందన్నారు. విశాఖపట్నంలో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ జి-20 సదస్సులో కూడా అప్కో ఉత్పత్తులను ప్రమోట్‌చేసేలా ఒకకార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత, కమీషనర్ ఎం.ఎం.నాయక్, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తదితరు పాల్గొన్నారు.



## ఇకనైనా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయండి

### అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** జిఒ నెం.1ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పునివ్వడం హర్షణీయం. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతపక్షనేతలపై కక్షసాధింపు కోసం ఇచ్చే ఇటువంటి జీవోలు న్యాయస్థానాల్లో నిలబడవని సైకో సీఎం ఇప్పటికైన గుర్తించి తమ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పాలన సాగించిన హిట్లర్, ముస్సోలిని నియంతలు కాలగర్భంలో కలసిపోయారన్నారు. అధికారమదంతో మితిమీరి ప్రవర్తిస్తున్న జగన్‌రెడ్డి కూడా చివరికి చరిత్రపుటల్లో మాయనిమచ్చగా మిగిలిపోక తప్పదు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఒంటెద్దుపోకడలతో వ్యవహరించి నియంతల ముగింపు ఎంత దారుణంగా ఉంటుందో చరిత్రపుటలను సైకో సిఎం ఒకసారి తిరగేసి చూసుకోవాలి, ఇకనైనా రాజారెడ్డి రాజ్యాంగాన్ని వదిలి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది



స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకయ్యనాయుడు

### దేశ సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**వెంకటాచలం ( నెల్లూరు), జనవరి 12, ప్రభాతవార్త:** దేశం భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, దేశ సమైక్యత, సౌభ్రాతత్వాన్ని కాపాడడంలో యువత భాగస్వాములు కావాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి పారాయణుడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మహనీయులు చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. నేటి తరం విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ జాగృతమైన లక్షణాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేవరకు నిరంతరం కృషి చేయాలని వివేకానంద పిలుపునిచ్చారన్నారు.

ఆయన పిలుపును ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని స్వామి వివేకానంద సూక్తులు గుర్తుంచుకుని జీవితంలో ఆచరించాలన్నారు. నేటి యువత పాశ్చాత్య వ్యామోహం, సినిమా, టివి రంగంలో వస్తున్న మార్పుల పట్ల ఆకర్షితులు పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా భారతీయులం.. జన్మనిచ్చిన తల్లిని, జన్మభూమిని, మాతృబాషను, మాతృ దేశాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చదువు చెప్పిన గురువులను ఎప్పుడూ మరిచిపోరాదని, పెద్దలను సమాజంలో గౌరవించాలని, పశుపక్షాదులు సైతం భక్తితో నమస్కరించుకుని ప్రకృతిని ఆరాధించడం మరచిపోరాదన్నారు. భారతీయ సంస్కృతి, మన దేశ ఆధ్యాత్మిక సంపద గొప్పదనాన్ని, సనాతన ధర్మం గురించి చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని, వారి జీవితాన్ని పాఠంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు.

## ధర్మానికి హాని జరిగితే బిజెపి సహించదు

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు హెచ్చరిక



కొంతమూరు గ్రామంలో ధ్వంసం చేసిన హిందూ దేవాలయ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వీర్రాజు

**రాజమహేంద్రవరం,జనవరి 12, ప్రభాతవార్త:** పాలకులు అన్నివర్గాలకు న్యాయం జరిగేలా పాలన సాగించాలని,ఒకవర్గం మెప్పుకోసం ఇతర వర్గాలను ఇబ్బంది పెట్టడం పాలకులకు సరికాదని, ధర్మానికి అన్యాయం జరిగితే భారతీయ జనతాపార్టీ చూస్తూ ఊరుకోదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు హెచ్చరించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరుని సన్నిదిలో అతిధిగృహాల అద్దె ధరల భారీ పెంపును నిరసిస్తూ రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద బిజెపి గురువారం నిర్వహించిన ధర్నాలో వీర్రాజు పాల్గొన్నారు. అనంతరం రాజమహేంద్రవరం రూరల్‌మండలం కొంతమూరు గ్రామంలో హిందూ దేవాలయాన్ని హిందూ వ్యతిరేకులు ధ్వంసం చేయడంతో ఆప్రాంతాన్ని సోము వీర్రాజు సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా ఉన్న ఆలయం నిర్మాణంలో ఉండగా ఆరు నెలల క్రితం ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమ రిజిస్ట్రేషన్లు, రెవెన్యూశాఖ అవకతవకలు వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోయాయన్నారు. ఒక వర్గానికి కొమ్ము కాసే విదంగా వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, ఆ ధైర్యంతోనే ఇటువంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయన్నారు.

## పూజల పేరుతో 'ఆన్‌లైన్' మోసం

### శ్రీకాళహస్తిలో వెలుగు చూస్తున్న ఘటనలు



ఆలయ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తున్న నిజామాబాద్‌వాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆన్‌లైన్ పూజలు జరిపిస్తామనినమ్మించి భక్తుల నుంచి సొమ్ములు వసూలు చేసుకొని మోసగిస్తున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ కు చెందిన సతీష్‌రెడ్డి భక్తుల శివదీక్షితులు అనే పూజారిగా ప్రకటించుకున్న ఆయన చేతిలో మోసపోయిన సంఘటన గురువారం వెలుగు చూసింది.వారు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో శ్రీకాళహస్తి అర్బన్ ఎస్ఐ తిమ్మయ్యకు ఫిర్యాదు చేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ఆన్‌లైన్ పూజలు' జరిపిస్తామంటూ కొందరు తమ పేరుతో ఉన్న మెయిల్స్‌ను భక్తులకు అందజేస్తున్నారు.దానిని ఆధారంగాభక్తులు వారు సూచించిన పేరుకు సొమ్ములు ఆన్‌లైన్ ద్వారా పంపుతున్నారు.తీరాఇక్కడకు వస్తే ఈ మేయిల్ బోగస్, వ్యక్తులు మోసం అన్నట్లు మారింది.

**మోసపోయిన నిజామాబాద్ భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ, కాలసర్పదోష నివారణ పూజలు జరిపిస్తామని నిజామాబాదుకు చెందిన మన్నూరు సతీష్‌రెడ్డి అనే భక్తుని శ్రీకాళహస్తికి చెందిన శివదీక్షితులు అనే పూజారిగా నెట్‌లో పరిచయం చేసుకున్నారు.

ఇక్కడ పూజలు జరిపించుకొనుటకు అయ్యే ఖర్చు రూ.19వేలు పంపాలని ఆయన పేరుతో కాకుండా మోహన్ అనే పేరుకు ఫోన్‌పే చేయాలని సూచించారు. ఈ మేరకు నవీన్ ఫోన్ పే ద్వారా రూ.19వేలు సొమ్ములు చెల్లించారు. గురువారం ఇక్కడకు నిజామాబాద్ నుంచి పూజలు చేయించుకొనుటకు వచ్చారు. ఇక్కడకు వచ్చి శివదీక్షితులకు ఫోన్ చేస్తే ఆయన తాను ఇక్కడ లేదని మీరు గోపురం వద్ద ఉండండి నా శిష్యుడు వస్తాడంటూ సూచించారు. ఆయన ఇచ్చిన ఫోన్ నెంబర్‌తో ఫోన్ చేస్తే అదిగో ఇదిగో అంటూ చివరకు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు. తరువాత శివదీక్షితులకు ఫోన్ చేస్తే ఆయన కూడా తాను హెడ్ క్వార్టర్స్‌లో లేదని మరో సారి మీకు పూజలు చేయిస్తామంటూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు.

**ఛైర్మెన్ రంగ ప్రవేశం:**

ఈ వివాదాలు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దృష్టికి వచ్చింది. అయితే గోపురం వద్దకు బాధితులతో పాటు తన మనిషిని పంపి ఎవరు వస్తారో చూడాలని పంపారు. కానీ అక్కడకు రాకపోయే సరికి నిజామాబాద్ వాసుల నుంచి జరిగిన తతంగంను రాతపూర్వంగా తీసుకొని ఫోన్ నెంబర్లను నమోదు చేసుకున్నారు. బాధితులకు శ్రీకాళహస్తీశ్వరాలయం అనేది పెద్ద ఆర్గనైజేషన్ దీనికి ఈ మెయిల్ అధికారికంగా ఉంది. ఇక్కడ ఇఒ ఉంటారు. ఆయన పేరుతో డిడిలు పంపితే ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరిపించుకునే అవకాశం ఉంది. కానీ ఎందుకు ఇలా మోసపోతున్నారంటూ వారిని అవుట్ పోస్ట్‌లో ఉన్న ప్రోటోకాల్ పోలీసు నరేష్‌కు అప్పగించారు. ఆయన సమస్యను ఎస్ఐ తిమ్మయ్య వద్దకు పంపారు. బాధితులు జరిగినదంతా తమను మోసం చేసిన ఆయన ఫోన్ నెంబర్లు ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు కొల్లలు. ప్రతిరోజూ ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన బాధితులు బయటపడుతూనే ఉన్నారు. కానీ దేవస్థానం మాత్రం తమకు సంబంధం లేదని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించటం తప్ప పరిష్కారం కనుగొనటం లేదు.

## ధర్మాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### టిప్పర్ ఢీకొని ముగ్గురు మృతి

**జమ్మలమడుగు, జనవరి 12, ప్రభాతవార్త:** జమ్మలమడుగు పట్టణం నుంచి ప్రొద్దుటూరు వెళ్లే దారిలో ధర్మాపురం గ్రామం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగు వైపు వస్తున్న 10 టైర్ల టిప్పర్ వాహనం అతి వేగంగా రోడ్డుపై నిలబడి ఉన్న ముగ్గురిపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు శరీర భాగాలుతునాతునకలై అతి దారుణంగా మృతి చెందారు. అనంతరం టిప్పర్ పల్టీలు కొట్టింది. ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్ ఉప్పలపాడు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌గా తెలిపారు. ఈ ప్రమాదాన్ని చూసి సమీపంలోని గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. విషయం తెలిసిన వెంటనే జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో స్టాంప్ వెండర్స్‌పై దాడులు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారి స్టాంపులను విక్రయిస్తున్న నలుగురు స్టాంప్ వెండర్లపై గురువారం ఏలూరు విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా పొందిన డాక్యుమెంట్ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఏలూరు విజిలెన్స్ ఎసిపి కరణకుమార్ ఆదేశాల మేరకు ఈదాడులు నిర్వహించామని సిఐ శివరామ కృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ విలేకర్లకు తెలిపారు. స్టాంపువెండర్లు ప్రసాద్, బాజీ, తులసి, రాధలపై కేసు నమోదు చేశామని, వారి వద్ద నుంచి విక్రయించకుండా మిగిలిన స్టాంపులను స్వాధీపర్చుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూకుమ్మడి తనిఖీల్లో భాగంగా ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. విజిలెన్స్ బృందంలో ఎస్సై నాగరాజు, ఎఇ శ్రీధర్ పాల్గొన్నారు. విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయ పరిధిలో 200 మీటర్లు లోపు దూరంలో స్టాంపులు విక్రయించడం నేరమని, తాము దర్యాప్తు చేసిన అంశాలతో నివేదికను రాష్ట్ర అధికారులకు సమర్పిస్తామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ జగన్మో హన్‌రావు వద్ద నుంచి వారు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

వార్త


ప్రపంచంలో ప్రతి మనిషి ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.

-నథానియల్ హాథోర్న్

# కల్తీని కట్టడి చేస్తేనే ఆరోగ్యభారతం!

జనారోగ్యమే దేశ సౌభాగ్యం. ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా పాలకులు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతూనే ఉన్నారు. లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. నిత్యావసర వస్తువులను సరసమైన ధరల్లో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించలేకపోతున్నారు. రోజురోజుకు కల్తీ అదుపులేకుండా పెరిగిపోతున్నది. కల్తీకారణంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అనారోగ్యానికి గురై రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనాల ప్రకారం కలుషిత ఆహారంతో యేటా నాలుగు లక్షల ఇరవైవేల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో ఒకరు అనారోగ్యం పాలవుతున్నారని వెల్లడించింది. సురక్షితం కాని ఆహారం వల్ల అనారోగ్యంపాలైనవారు వైద్యఖర్చుల రూపేణా యేటా పదకొండువేలకోట్ల డాలర్లు నష్టపోతున్నారని అంచనా. కల్తీ భారతదేశంలో కూడా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించేఅంశం. అక్కడా ఇక్కడా అనికాదు. తాగే నీటినుంచి తినేపప్పులో, ఉప్పులో, నూనెల్లో, ఎరువుల్లో, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో అదీఇదీ అని లేకుండా మొత్తం కల్తీమయమైపోతున్నది. రానురాను మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. అన్నింటికంటే మించి చిన్నపిల్లలనుంచి వృద్ధుల వరకు వయసుతో నిమిత్తం లేకుండా తాగే పాలల్లో కల్తీ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. తెలుగురాష్ట్రాల్లో కల్తీ ప్రమాదకరస్థాయిలో విస్తరిస్తున్నట్లు సమాచారం. తాజాగా తెలంగాణాలో భువనగిరి జిల్లాలో పాలల్లో కల్తీ చేస్తున్న ఒక వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కల్తీ పాలను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం అధికారులు బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై వెళ్తున్న పాల వాహనాన్ని తనిఖీ చేశారు. పాలల్లో ప్రమాదకరమైన రసాయనికాలు కలుపుతున్నట్లు తెలుసుకొని అదుపులోకి తీసుకొని విచారించగా కొండమడుగు గ్రామంలోని పాలకేంద్రాల్లో హానికర రసాయనికాలు ఉపయోగిస్తున్నట్లు వెలుగుచూసింది. దీంతో అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని పాలసేకరణ చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో రైతుల నుంచిపాలను సేకరించి వాటికి రసాయనికాలు కలిపిరోజూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని మిఠాయి దుకాణాలకు క్యాన్‌లలో గత ఇరవైఏళ్లుగా సరఫరా చేస్తున్నాడు. అయితే పాలువిరిగిపోకుండా శవాలను భద్రతపరచడానికి ఉపయోగించే ఫార్మల్‌హైడ్ సుక్రోజ్ అమోనియా సల్ఫేడ్ రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఆ రసాయనాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతనిని పోలీసులకు అప్పగించారు. ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు, చివరిసారి కూడా కాకపోవచ్చు. కల్తీచేసి పట్టుబడి జైలుకు వెళ్లివచ్చినవారు కూడా తిరిగి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. ప్రజలప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించడానికి నిర్మాణాత్మక చర్యలుచేపట్టి కల్తీ పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదా అంటే అదేమీ లేదు. నగరాల్లో సైతం పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నది. ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఆర్థికపరంగా నష్టపోతేపోయారు. ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. కేన్సర్, క్షయ లాంటిరోగాలకు కూడా గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికి అంకితమై అసువులు బాస్తున్నారు. నిరుపేదల దగ్గర నుండి కోటీశ్వరుల వరకు వాడే టీ పొడిలో కూడా భారీగానే కల్తీ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా యేటా టీపొడి దాదాపు నలభై కోట్ల కిలోలవరకు వాడుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో మూడుకోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికార వర్గాలను బట్టి తెలుస్తున్నది. జీడిమామిడికాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడి మామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతంలో ఈ కల్తీ కార్యక్రమం కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా ఇనుపరజన్‌ను కలుపుతున్నారు. ఇందువల్ల తూకం కూడా బాగాపెరిగే అవకాశం ఉంది. ఇక అసోం తదితర ప్రాంతాల నుండి వచ్చే టీపొడిలో క్యాషూ హస్క్‌ను కలుపుతున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో కొత్త పొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు. ఈ విషయాలు ఏమీ కొత్తవి కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసిన దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. గిరిజన ప్రాంతాలు, కుగ్రామాల్లో అమ్ముతున్న టీ పొడి గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఇలాంటి టీపొడి వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు. అలాగే ప్రజలు నిత్యంవాడే కారం, పసుపు, నూనెల్లో కూడా కల్తీ అదుపు లేకుండాపోతున్నది. కారం పొడిలో రంపపుపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు. ప్రభుత్వ వసతిగృహాలకు సరఫరా చేస్తున్న సరుకులను ఒకసారి తనిఖీచేస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మందుల్లో కల్తీ అదుపు లేకుండాపోతున్నది. కల్తీని అరికట్టకుండా ప్రజలందరిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే లక్ష్యం ఎన్నటికీ నెరవేరే అవకాశంలేదు. పాలకులు ఈవిషయంలో ఇప్పటికైనా దృష్టిపెట్టి మనిషి మనుగడకే సవాల్‌గా మారుతున్న ఈ కల్తీని అరికట్టాల్సిన అవసరంఉంది. ఈ బాధ్యతను ప్రభుత్వంపైనే వదిలివేయకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు కలిసికట్టుగా నడుం బిగించాలి.

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్స్పియర్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు. కానీ మనిషిగా భూమ్మీద బతకడం నేర్చుకోలేదు.



బెట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు

### ఉక్రోష వీరులతో ఉపద్రవం

కొంతమంది నాయకులు ఉక్రోష వీరులు గెలిస్తే అహంకారం, ఓడిపోతే ఉక్రోషం. ఓడిపోయినప్పుడు తమలోతాము ఉడుక్కుంటే ఎవరికీ నష్టం లేదు. అలాకాకుండా గుండెలు బాదుకుంటూ వీలైనంత నష్టాన్ని అందరికీ కలిగించాలనుకుంటేనే ప్రమాదం. అలాంటి ధోరణిని ఎక్కడున్నా ఛీకొట్టి తప్పుపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యానికి, ప్రజాభిప్రాయానికి విలువనివ్వని ధోరణి సమాజానికి చేటు. బ్రెజిల్‌లో నిన్నటి దాకా అధ్యక్ష పీఠంపై ఉన్న మితవాది బొల్సనారో అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయాడు. కొత్త అధ్యక్షుడిగా లులాని ప్రజలు తమ తీర్పుద్వారా పట్టంకట్టారు. ఓటమి రూఢీ అయిన క్షణమే బొల్సనారో ఎన్నికల ప్రక్రియనే తప్పుపట్టాడు. అందరూ కలిసి కుట్ర చేసి తప్పుడు ఫలితాల్ని తెప్పించారంటూ ఆ ఫలితాల్ని ఫేక్‌గా ప్రచారంచేశాడు. తన మద్దతుదారుల్ని రెచ్చగొట్టి తాను అమెరికా యాత్ర చేపట్టాడు. ఆ మహానుభావుడి అనుచరగణం అక్కడి పార్లమెంట్‌ని, సుప్రీంకోర్టుని చుట్టుముట్టి విధ్వంసం సృష్టించింది. అయినా వారినివారించిన పాపానపోలేదు. పెద్దమనిషి ఓడిపోగానే చేసిన నిర్వాకమిది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### శబ్దకాలుష్యం

శబ్దకాలుష్యం వలనచెవిలోని కర్ణభేరికూడా నిత్యం తట్టుకోలేకపోతుంది. ప్రకటనలు, ప్రసంగాలు, ఊరేగింపులు, ఉత్సవాలు, మైకులు, డీజే శబ్దాల వలన ప్రజల వినికిడి సమస్యలుఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పోటీ పరీక్షల కోసం, వార్షిక పరీక్షల కోసం సిద్ధం అవుతున్నారు. గ్రామాలలో పట్టణాలలో అధికారులు అధిక శబ్దం చేసే వారికి నోటీసులుజారీ చేయాలి. ప్రజలను శబ్దకాలుష్యం నుండి రక్షించాలి. దీనివలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### సెల్‌ఫోన్ మోజులో యువత

నేటి యువత సెల్‌ఫోన్ మోజులో ఎక్కువగా పడిపోతున్నారు. ఇంటర్ విద్యను అభ్యసించే వారు తమకు తప్పకుండా సెల్‌ఫోన్ కావాలని తల్లిదండ్రులపై భారం పెడుతున్నారు. మధ్య తరగతి కుటుంబాలకు ఇది శక్తికి మించిన భారం అవుతుంది. సెల్‌ఫోన్‌లపై యువత ఎక్కువగా ఆధారపడకూడదు. ఒకవేళ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే ఒక గంటపాటు కంప్యూటర్ నుంచి తీసుకున్న చాలా బాగుగా ఉంటుంది. సెల్‌ఫోన్‌ను కాలేజీల్లో అనుమతించరాదు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### గోవధను నిషేధించాలి

తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందలకొద్ది గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి, చోటులేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్ల కోట, పిఠాపురం ప్రాంతాలలో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగా వధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు అలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం పట్ల స్థానికులకు తీవ్రఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. నిత్యం గోవధ చేస్తూ పశు వ్యర్థాలను రోడ్లపైనే పడేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రాథమిక తరగతులకు వర్ణమాల

ప్రభుత్వం ప్రాథమిక తరగతులకు తెలుగు పాఠ్యాంశంగా వర్ణమాల గుణింతాలు కనీసం ఐదో తరగతి వరకు ముద్రించాలి. అలాగే తెలుగు హిందీ పాఠ్యాంశంగా ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి దాకా వర్ణమాల గుణింతాలు పాఠ్యాంశంగా పెట్టడంమంచిది. ఎందుకంటే ఒకటి, రెండు తరగతుల్లో విద్యార్థులు పూర్తిగావర్ణమాల గుణింతాలు నేర్చుకున్నా మరిచిపోయే అవకాశంఉంటుంది. కావునప్రభుత్వం ఐదోతరగతిదాకా పాఠ్యాంశంగా తెలుగు హిందీ సబ్జెక్టులకు వర్ణమాల గుణింతాలు ముద్రించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం ఆప్రతిపాదితసాగునీటి ప్రాజెక్టులకు నిధులుఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండా ఉదాసీనంగా ఉండటం పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్మార్ట్‌ఫోన్లు జన జీవనానికి వరమా! శాపమా?

**సెల్‌ఫోన్ల ద్వారా విస్తరిస్తున్న చెడును కృత్రిమ మేధస్సు ద్వారా కట్టడి చేసే బాధ్యతను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు నిర్వర్తించాల్సి ఉంది. ఈ క్రమంలో దేశ మొబైల్‌ఫోన్ల ప్రపంచంలోకి 5జి ఐదోతరం అట్ట హాసంగా అడుగిడుతున్న వేళ ఊహాకందని వేగంతో సోషల్ లైఫ్‌లో అది సృష్టించబోయే విధ్వంసంతోపాటు అతిభయంకర మైన రేడియేషన్‌తో వివిధ జీవరాశుల మనుగడయే ప్రశ్నార్థకంగా మారు తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నవేళ స్మార్ట్‌ఫోన్ల ఆకర్షణతో కొట్టుకుపోతున్న పౌర సమాజాన్ని ప్రభుత్వాలెలా కాపాడతాయో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.**

నీలం సంపత్

అప్పుడెప్పుడో కూడు, గూడు, గుడ్డ మానవ మనుగడకు అత్యవసరాలైన వస్తువులుగా అర్థశాస్త్రవేత్తలిచ్చిన నిర్వచనాన్ని తిరగరాస్తూ సదరు వస్తువులకు స్మార్ట్‌ఫోన్లని జతచేయడమే కాకుండా వాటిని మానవజాతి చరిత్రను మార్చే అల్లావుద్దీన్ అద్భుతదీపంగా అభివర్ణించకతప్పదు. రమారమి 140 కోట్ల ఈ దేశ జనాభాలో మూడు పూటలా కాదు కనీసం రెండు పూటలా కూడా కనీస పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందలేకపోతున్న వారి శాతం 12.4 శాతం. ఇకపోతే ఈ దేశ ప్రజల్లో 95 శాతంమంది ప్రజలు మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. అందులో 75 శాతం మంది స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తుండడం గమనార్హం. కేవలం ఐదు శాతం మంది ప్రజలకు మాత్రమే మొబైల్ ఫోన్లు అందుబాటులోలేవు. అంటే ఆకలి తీర్చుకునే శక్తి లేనివారిలో సైతం 7.4 శాతం మంది మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నిన్నటి తరం పిల్లలు చాక్‌లెట్ కావాలని మారం చేసేవారు. కానీ ఈ తరం పిల్లలు ట్యాబ్ లేదా మొబైల్ కావాలని డిమాండ్ చేయడాన్నిబట్టి సెల్‌ఫోన్ల వాడకం ఏ స్థాయికి ఎదిగిందో సులభంగానే అర్థంచేసుకోవచ్చు. క్యాష్ లావాదేవీలను క్రమక్రమంగా మరుగునపరుస్తూ మొబైల్ బ్యాంకింగ్‌కు ఊపిరులూదుతూ ఫోన్‌పే, గూగుల్‌పే, పేటియమ్ లాంటి అన్ని ఈ పేమెంట్స్‌కి యూ.పి.ఐ సౌకర్యంతో అనుసంధానకర్తగా మారుతున్న మొబైల్ ఫోన్లు లేని ఆర్థిక వ్యవస్థకు మనుగడే లేదని చెప్పక తప్పదు. ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజ్‌లో తనకు తానే సాటిగా ఊహించని వేగంతో, ఎక్యూరసీతో సమాచారాన్ని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓ వ్యక్తినుంచి మరోవ్యక్తికి చేరవేస్తున్న వైనం నిస్సందేహంగా అభినందనీయమే. మరోవైపు ఉదయం నిద్ర లేపే అలారంతోపాటు బ్రేక్‌ఫాస్ట్‌ని అందించే స్విగ్గీ, జొమాటోలతోపాటు ఇంటిల్లిపాదికి అవసరమైన రేషన్‌ను, సేవలనూ సమకూర్చే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మింత్ర, రెడ్‌బస్, ఐ.ఆర్.సి.టి.సి, టిఫోలియో, ఆర్.టి.ఏ.యమ్, వ్యాలెట్ లాంటి అనేక ప్రభుత్వ ప్రైవేట్ యాప్‌ల సేవలు సెల్‌ఫోన్ల ద్వారానే లభ్యమవుతుండడం గమనార్హం. ఇకపోతే స్మార్ట్‌ఫోన్లకు ఆరోప్రాణంగా భావించే ఇంటర్‌నెట్ సదుపాయాన్ని కలిగించడం కోసం దేశవ్యాప్తంగా ఇబ్బడిముబ్బడిగా నిర్మిస్తున్న సెల్‌టవర్లు వెదజల్లుతున్న రేడియేషన్ ఆ పరిసర ప్రాంతాలలో తిరుగాడే మనుషులకే కాదు అన్ని జీవరాశులకు అంచనాలకు మించిన హానిని కలిగిస్తోంది. పది నెలల పిల్లల నుండి పండుముదుసలి వరకు సెల్‌ఫోన్ లేని జీవితం జీవితమే కాదనే విధంగా వ్యవహరించడానికి కారణం కారుచౌకగా ఇంటర్‌నెట్ సదుపాయం లభించడంతోపాటు కలల ప్రపంచంలోకి వారిని తీసుకెళ్లే శక్తిని కలిగి ఉండడమే. అమ్మమ్మలూ, నానమ్మలు చందమామ రావే, జాబిల్లిరావేకి చెల్లుచీటి చెప్పి సెల్‌ఫోన్లలో పాటలు పెట్టి చిన్న పిల్లలకు ఉగ్గూ, పాలు అందిస్తుండడం ఆధునిక నాగరికతలో భాగమైంది. టీనేజ్ పిల్లలూ, యువతా వీడియోగేమ్‌లు, పబ్జీగేమ్‌లూ, ఆన్‌లైన్ రమ్మీలు, ఇతర గేమ్‌లతోపాటు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, స్నాప్ షాట్, టెలిగ్రామ్, ట్విట్టర్, మెసెంజర్, క్యాప్ కాట్ వీడియో, ఎడిటర్, బిజినెస్, స్పాటిఫై లాంటి సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల్లో మూవీస్, మెసేజ్, మస్తీలూ, ఛాటింగ్‌లతో హ్యాంగ్ ఔట్ మత్తులో అల్లాడుతున్నారు. సీనియర్ సిటిజన్లుగా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాల హారంలో దారంగా మారాల్సిన పెద్దవాళ్లు సైతం అందరినీ గాలికొదిలి సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. మరోవైపు దేశాధినేత చొరవతో సెల్ఫీవిత్ స్టూడెంట్స్‌తో ప్రారంభమైన సెల్ఫీల కార్యక్రమం పుణ్యమా అని సెల్‌ఫోన్ల వినియోగదారులనేకమంది వెర్రిగా సెల్ఫీలకు ఎగబడి ప్రమాదాలకు



గురై విలువైన ప్రాణాలను కోల్పోతున్నవైనం అత్యంత బాధాకరం. ఇన్‌స్టంట్‌లోన్ యాప్‌లూ సబైర్ నేరగాళ్ల దుశ్చర్యలతో ఫొటోల మార్ఫింగ్‌లూ, ఆన్‌లైన్ దోపిడీలతో మానసిక వేదనకు గురవుతున్న సెల్ వినియోగదారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ పేపర్, ఈ మార్కెటింగ్, ఈ కామర్స్ లాంటి ఇంటర్నెట్ ఆధారిత మొబైల్ యాప్‌లే నేటి ప్రపంచ గమనాన్ని శాసిస్తున్న వైనం లోకవిదితమే. సోషల్ నెట్‌వర్కింగ్‌ల పుణ్యమా అని పట్టుమని పది మంది స్నేహితులను కలిగివుండే అవకాశమే లేని యువత సైతం వివిధ షోషల్ మీడియాల ద్వారా వేలాదిమందితో స్నేహాన్ని కొనసాగిస్తూ తద్వారా తమ వ్యక్తిగత సమాచారాన్ని వారికి చేరవేస్తూ వారిచ్చే లైక్‌ల కోసం, షేర్‌ల కోసం వెంపర్లాడుతూ విలువైన సమయాన్ని వృథాచేసుకోవడమే కాకుండా కొంత మంది మోసగాళ్ల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. తిండి, నిద్ర, విశ్రాంతులకు దూరమై ఏ పనిపై మనస్సుని లగ్నం చేయలేక తీవ్రమైన మానసిక ఒత్తిళ్లతో జీవనాన్ని కొనసాగిస్తున్నవైనం ఆందోళనకలిగిస్తోంది. ఇక ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ అన్నిస్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పని వేళల్లో సైతం పనికి పాతరేసి సెల్‌ఫోన్లతో సమయాన్ని వెల్లిబుచ్చుతున్న వైనం బహిరంగ రహస్యమే. వీధుల వెంటా, వాహనాలను నడిపేటప్పుడు, చివరకు బాత్‌రూమ్‌లో సైతం, అప్పుడిప్పుడని కాదు ఎల్లవేళలా ఆడా, మగా తేడా లేకుండా మనుషులందరి శరీరంలో భాగంగా మారుతున్న మొబైల్ ఫోన్లు అత్యంత భయంకరమైన బాక్టీరియాను కలిగివుంటూ సృష్టిస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. మనుషులను యంత్రాలుగా మారుస్తూ, కుటుంబ సభ్యులు తలా ఒక సెల్‌ఫోన్‌తో ఒకే ఇంట్లో నివసిస్తున్నా వారి మధ్య ఆశించిన ప్రేమానురాగాలు లేకుండా ఎవరి ఫోన్‌తో వారు కాలం గడుపుతున్నారు. ఫలితంగా కుటుంబ కలహాలకు ఊపిరిపోస్తూ, నిద్రలేమితో ఫోన్ ఫోబియా చట్రంలో బిగించి రేడియేషన్‌తో కేన్సర్ లాంటి భయంకరమైన రోగాలతో వినియోగదారుల ఆరోగ్యాన్ని పాడుచేయడంతోపాటు వారి డి.యన్.ఏపై సైతం ప్రభావాన్ని చూపుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. కరోనా కాలంలో ఫిజికల్ డిస్టెన్స్ మెయింటెన్ చేయడం తప్పనిసరై విద్యాసంస్థలన్ని మూసివేసిన సందర్భంలో సుదీర్ఘకాలంపాటు విద్యార్థులు తరగతుల్లో విద్యాబోధనకు దూరమైనప్పుడు ఆన్‌లైన్‌ద్వారా విద్యాబోధన కోసం సెల్‌ఫోన్లు లెర్నింగ్ యాప్‌లతో విద్యార్థుల విద్యావసరాలను తీర్చడానికి ఎంతగానో తోడ్పడిన వైనం బహిరంగ రహస్యమే. ఆన్‌లైన్ తరగతులు ప్రత్యక్ష విద్యాబోధనకు సరైన ప్రత్యామ్నాయం కాకపోయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లోతాత్కాలిక వెసులుబాటు కోసం ఆమార్గమే శరణ్యమైంది. అనుకోని పరిస్థితుల్లో అనివార్యంగా ప్రారంభించిన ఈ చర్య అదనంగా లక్షలూ, కోట్లాది మంది విద్యార్థులకు సెల్‌ఫోన్‌ను పరిచయం చేయడం గమనార్హం. నిజానికి ఓ లక్ష్యంకోసం మొదలైన సెల్‌ఫోన్ల అలవాటు ఈ రోజు వారిని ఆ లక్ష్యానికి దూరం చేసి, అశ్లీల విడియోలు, ఆన్‌లైన్ గేమ్‌ల్లాంటి దురలవాటుకు బానిసలుగా మార్చిందని సగటు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. లింగ, వయోభేదం లేకుండా ఆధునిక మానవుల జీవనాన్ని అత్యధికంగా ప్రభావితం చేస్తున్న ఈ బహుళ ప్రయోజన దాయకమైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌కు శాస్త్రసాంకేతిక విజ్ఞానపు ఫలాలను మానవాళికి అందిస్తూ వారికి ఓ అద్భుతమైన జీవితాన్ని కానుకగా ప్రసాదించే శక్తి ఉండడం గమనార్హం. దానితోపాటు మానవీయ విలువలను విధ్వంసం చేస్తూ ఈ సమాజాన్ని అమానవీయంగా మార్చి అర్థాంతరంగానే మానవ జీవితాన్ని అంతం చేసే దుష్టశక్తి కూడా ఉందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. అందుకే సెల్‌ఫోన్ల ద్వారా విస్తరిస్తున్న చెడును కృత్రిమ మేధస్సు ద్వారా కట్టడి చేసే బాధ్యతను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిఉంది. ఈ క్రమంలో దేశ మొబైల్‌ఫోన్ల ప్రపంచంలోకి 5జి ఐదోతరం అట్టహాసంగా అడుగిడుతున్న వేళ ఊహాకందని వేగంతో సోషల్ లైఫ్‌లో అది సృష్టించబోయే విధ్వంసంతోపాటు అతిభయంకరమైన రేడియేషన్‌తో వివిధ జీవరాశుల మనుగడయే ప్రశ్నార్థకంగా మారు తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నవేళ స్మార్ట్‌ఫోన్ల ఆకర్షణతో కొట్టుకుపోతున్న పౌర సమాజాన్ని ప్రభుత్వాలెలా కాపాడతాయో కాలమే తేల్చి చెప్పాల్సిఉంది. ●

# అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం


ఐ.పి.రావు

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొత్త ఒరవడులు, విపరీతమైన ధోరణులు పెచ్చుమీరుతున్నవేళ ప్రజాస్వామ్యవాదులు అంతా ఉలిక్కిపడుతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి, ఫలితాలు అనంతరం కొత్త పార్టీలు అధికారంలోకి వస్తున్న తరుణంలో, అప్పటివరకూ అధికారం చెలాయించిన పార్టీ నాయకులు కార్యకర్తలు విధ్వంసం సృష్టిస్తూ ఆయా దేశాల్లో అరాచకాలకు పునాదులు వేస్తూ, నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వాలను అస్థిరత చేయడానికి ప్రయత్నాలు చేయడంపట్ల మిగిలిన ప్రజాస్వామ్యదేశాలు అవాక్కవుతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం ప్రజాస్వామ్యదేశంగా పేరుపొందిన అమెరికాలో ట్రంప్ ఓడి, జోబైడెన్ అధికారం చేపట్టే సమయంలో ట్రంప్ మద్దతు దారులు ఎంత అలజడి సృష్టించినారో మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. సాక్షాత్తు దేశ అధ్యక్షుడు భవనాన్ని కూడా తమ ఆధీనంలో తీసుకోవడానికి ఎన్నిరకాల దాడులు చేశారో ప్రపంచపౌరులు అందరికి తెలిసిందే. నేటికీ అమెరికాలో పలుప్రాంతాల్లో ఈ అసంతృప్తి జాడలు కనపడుతున్నాయి. దీని వెనుక అప్పటివరకూ అధికారంలో ఉన్నప్రభుత్వాధినేతలు, పార్టీలే అని చెప్పకనే తెలుస్తోంది. ఇక ప్రస్తుతం దక్షిణ అమెరికా ఖండంలోని 'బ్రెజిల్'లో అ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల ఈ దేశంలో జరిగిన ఎన్నికల్లో నియంతగా పాలించిన బొల్సినారోను ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధిచెప్పి, లులాకు విజయం అందించిన విషయం తెలిసిందే. అయితే గతవారంలో అధికారం చేపట్టిన లులా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి, మొన్నటి వరకూ అధికారం చెలాయించిన బొల్సినారో మద్దతుదారులు అధ్యక్ష భవనం ఇతర ప్రాంతాల్లో హింసా పద్ధతులకు పాటుపడుతూ విధ్వంసం సృష్టిస్తూ, ఆ దేశవ్యాప్తంగా అలజడి సృష్టించడం పట్ల సర్వత్రాఉత్కంఠం నెలకొంది. ఇటువంటి చవకబారు పనులకు ప్రజాస్వామ్యవాదులు అంతా చెక్ పెట్టాలి. ఇటువంటి విధ్వంసాలను, వీటిని వెనుక ఉండి నడిపించే శక్తులను, వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. ముఖ్యంగా




ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు, ప్రజలతీర్పు. వీటిని గౌరవించే వారే ప్రజాప్రతినిధులు, నాయకులు. అంతేగానీ ఓడినా గెలిచినా మేమే అధికారంలో ఉండాలనే నాయకులు సాక్షాత్తు నియంతలతో సమానం. ఇటువంటి నైజం కలవారిని శాశ్వతంగా అధికారానికి దూరంగా ఉంచాలి. ప్రజలకు నిస్వార్థంగా, ఉపయోగకరంగా పనిచేసిన ప్రభుత్వాలను, పార్టీలను, నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ గెలిపిస్తారు అని చరిత్ర చెబుతోంది. ముఖ్యంగా మనదేశంలో సుమారు 30సంవత్సరాలు పశ్చిమబెంగాల్‌ను పాలించిన సిపియంపార్టీ, జ్యోతిబసును, అలాగే వరుసగా రెండు పర్యాయాలు కేరళలో సిపియం పార్టీవిజయన్ సారథ్యం, ఢిల్లీలో ఆప్ సర్కార్ కేజ్రీవాల్ నేతృత్వం మన చూస్తూనే ఉన్నాం. కావున ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక ఎన్నికలను, ఫలితాలను నేటికాలంలో అందరూ గౌరవించాలి. ప్రజాతీర్పులకు శిరస్సువంచి ఆమోదించాలి. పరిణితి చెందిన ప్రజాస్వామ్యవాదులుగా పేరుగాంచాలి. వారు అధికారంలో ఉన్న కాలంలో చేసిన పొరపాట్లకు నెమరువేసుకుంటూ, తదుపరి ఎన్నికలలో సరిదిద్దుకునే విధంగా ముందుకు సాగాలి. ప్రజల అభిమానాన్ని చూరగొనాలి. అంతేకానీ ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసేందుకు ప్రయత్నించి, ప్రజలకు మరింత దూరం కాకూడదు. ఇకనైనా ఓటమిని హుందాగా తీసుకుని, చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించి భవిష్యత్తులో ప్రజాస్వామ్య పద్ధతిలో గద్దెఎక్కే ప్రయత్నాలు చేయడం శ్రేయస్కారం. లేనియెడల వారి భవిష్యత్తు రాజకీయ జీవితం మరింత దుర్భరం అవుతుంది అని గ్రహించాలి. ప్రజాతీర్పేనాయకులను, పార్టీల భవిష్యత్‌ను నిర్ణయించేది అనిఅందరూ గ్రహించాలి. గౌరవించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, సంపద అంటే ఆ దేశాల ప్రజల ఆస్తి అని గ్రహించాలి. అసంతృప్తితో ఆ ఆస్తులను ధ్వంసం చేయడం ఆ దేశాలను అన్ని రకాలుగా, అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టించడానికి కారణం అవుతుంది అని గ్రహించాలి. ఇకనైనా గద్దెదిగిన నాయకులు గుణపాఠాలు నేర్చుకుని, ఎన్నికల ఫలితాలను, కొత్త ప్రభుత్వాలను గౌరవించాలి. ప్రభుత్వాలు చేసేతప్పులను ప్రజాస్వామ్య పద్ధతిలోఎండగట్టాలి. అధికార పార్టీనేతలు చేస్తున్న తప్పులను, బలహీనతలను ప్రతిపక్షాలు తమకు బలంగామలుచుకుని, ప్రజామోదం ద్వారా తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేయడం మంచిది. ●

# జనాభా పెరుగుదల దేశాభివృద్ధికి ఆటంకం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

బీహార్ ప్రభుత్వం ఇటీవల కులాల వారీగా జనాభా సేకరణ ద్వారా వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధిని లెక్కించడాన్ని ఒక మహత్తర కార్యంగా చేపట్టినారు. ఎందుకంటే స్వాతంత్ర్యం అమృత మహోత్సవాల నాడు దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు? ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనరో? వృద్ధి ఫలాలు ఎవరు పొందలేకపోయారో ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాల వారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టితే దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు వీలవుతుంది. ప్రపంచ దేశాలలో మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటే సరిపోదు. జనాభారీత్యా కూడా మనం తొందరలో ప్రపంచంలోనే మొదటి స్థానంలోకి వెళ్లిపోతున్నాం. అందుకే మనం జనాభా రీత్యా అందరి ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. గత రెండు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం 85 కోట్ల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసిందని మరువరాదు. విభజించు పాలించు విధానంతో కులాల మధ్య చిచ్చుపెడుతూ మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తిచెప్పి ఏ కులం వారు ఏ మతం వారు వృత్తి ఉద్యోగ ఆదాయాలలో వెనుకబడిపోయారో లేదా ముందంజలో ఉన్నారో అనే దానిని తెలుసుకోవాలంటే కుల జన గణన సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. వెనుకబడిన కులాలతోపాటు అగ్రవర్ణాల వారికి కుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల వారికి అభివృద్ధి అందిరాదనేది తెలుసుకోవాలి. ఇప్పటికీ దేశంలో ఎన్నో సామాజిక వర్గాలకు కనీస సదుపాయాలు అందడం లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఇది తెలియాలంటే కులాల వారీగా లెక్కలు కావాలి. ముఖ్యంగా జనాభాలో 52 శాతం ఉన్న బిసిలు ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. 2011లో యూపిఏ ప్రభుత్వం కులాల జనాభా లెక్కల సేకరణను ఆక్షేపం లేకుండా సమ్మతించి శాస్త్రీయంగా చేపట్టగా 2016లో గ్రామీణ అభివృద్ధి పార్లమెంటరీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవని తేల్చింది. అయితే ఎన్డీయే ప్రభుత్వం ఈ జనాభా లెక్కలను బయటపెట్టకపోగా ఆ జనాభా లెక్కలు తప్పుడు తడకలని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. కొత్తగా జనాభా లెక్కల సేకరణ చేపట్టను లేదు. బ్రిటిష్ పాలనలో 1931లో జనాభా లెక్కల ప్రకారం 4417 కులాలను గుర్తించి లెక్కించినారు. మన సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం 6400



కులాలు, ఆరు మతాలు, 1618 భాషలు దేశంలో ఉన్నాయి. 2011లో సామాజిక ఆర్థిక కులాల లెక్కలలో 46 లక్షల కులాల పేర్లు ఉన్నాయి. ఒక్కో కులానికి ఎన్నో ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయో ఈ కులాల గణన ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలను ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు? దేశంలో అనేక గణాంకాల వివరణ ప్రకారం కుల సంఘాల ప్రకారం 80 శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం పెరుగుతున్న జాతీయ ఆదాయాలు అందరికీ అందడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. మానవ అభివృద్ధి రీత్యా అత్యంత అల్పంగా ఉన్న దేశం మనది. స్థూల జాతీయోత్పత్తి రీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ మానవాభివృద్ధి రీత్యా 2021-22లో ఐక్యరాజ్య సమితివారు చేపట్టిన నివేదిక ప్రకారం 191 దేశాలలో మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా, వైద్యం, రీత్యా, ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్ రీత్యా భారత ప్రజలు 153దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపుగా మనదేశం ఎదుగుతున్నదంటే ఇలా పెరుగుతున్న ఆదాయాలు ఎవరి జేబుల్లోకిపోతున్నాయో పాలకులకు తెలియదా? లోపభూయిష్టమైన ఆర్థిక అభివృద్ధి ఫలితమిది. కావున కులాల జనాభా లెక్కల సేకరణతో వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలను ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు. 114సార్లు రాజ్యాంగ సభ సభ్యులు కూర్చుని భావి భారత దేశ సమాజం ఎలా ఉండాలి అని చర్చించి అతి పురాతన సంస్కృతి సంప్రదాయాలు కలిగిన మన సమాజం ఆధునిక సమాజంవైపు అడుగులు వేసేందుకు ప్రభుత్వం చేపట్టవలసిన విధానాలను సూచించింది. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అన్ని కులాల వారు అన్ని మతాలవారు అభివృద్ధి చెందాలని ఆశించారు. కులం అనేది సామాజిక వర్గం అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి. ఆర్టికల్ 15(4), 15(5), ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వారిని షెడ్యూల్ కులాల తెగల కన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయసహకారాలు అందించి అభివృద్ధిపరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం రాజ్యాంగ పరిధిలోనిదే. అందుకే కులాల సెన్సెస్ లేదా జనాభాలెక్కల ద్వారా వారి విద్యఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలను పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి. ●

# దేశవ్యాప్తంగా బిఐఎస్ తనిఖీలు

## 25 రిటైల్ స్టోర్ల నుంచి 18,600 బొమ్మలు స్వాధీనం


**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశవ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో 25 రిటైల్ స్టోర్లనుంచి సుమారు 18,600 బొమ్మలను స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ అధికారులు తెలిపారు. భారతీయ ప్రమాణాల సంస్థ నిర్వహించిన నాణ్యతా తనిఖీల్లో ఇవన్నీ నాసిరకంతో ఉన్నట్లు తేలడంతో వాటిని స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్‌ప్రకటించింది. బిఐఎస్ ధృవీకరణలేకుండా వాటిని ఉత్పత్తిచేయడం లేదా అమ్మడం, దిగుమతిచేసుకోవడం, లేదా పంపిణీచేయడం వంటివి చేయకూడదు. కానీ ఇవన్నీ కూడా బిఐఎస్ ముద్రలేకుండానే విక్రయిస్తున్నట్లు



తేలింది. వినియోగరంగ పరిరక్షణ సంస్థ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ వంటి ఇతర ఆన్‌లైన్ మార్కెటింగ్ వెబ్‌సైట్లకు కూడానోటీసులు జారీచేసింది. బిఐఎస్ క్వాలిట ఈమార్కులేకుండా విక్రయించడానికి వీల్లేదని కూడా వాటిని హెచ్చరించింది. ఇందుకు సంబంధించి సిసిపిఎ చీఫ్ నిధి ఖేర్ వివరాలను వెల్లడించారు. గత ఏడాదిజనవరినుంచి బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరి అని సంస్థ ప్రకటించింది. ఇందుకు విరుద్ధంగా నాసిరకం, చౌకరకం బొమ్మలను మార్కెట్లలో యథేచ్ఛగా విక్రయిస్తున్నట్లు బిఐఎస్ అధికారులు గుర్తించారు.వీటిలో విద్యుత్, విద్యుత్‌కాని బొమ్మలు కూడా ఉన్నాయి. బొమ్మలున స్లైడ్లు వేటిని విక్రయించినా విధిగా బిఐఎస్ మార్కు ఉండాలని తేల్చారు. వీటికిసంబంధించి స్థానిక ఉత్పత్తిదారులనుంచి అనేక ఫిర్యాదులు అందాయని ఇందుకు సంబంధించి 44 ప్రాంతాల్లో దాడులునిర్వహించి 18,6900 బొమ్మలను స్వాధీనంచేసుకున్నట్లు బిఐఎస్ డైరెక్టర్‌జనరల్‌ప్రమోద్‌కుమార్ తివారి వెల్లడించారు. హామ్లేస్, ఆర్చీస్, డబ్ల్యుహెచ్‌స్మిత్; కిడ్స్ జోన్; కోకోకార్ట్ వంటి స్టాల్స్‌లో సోదాలునిర్వహించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా మేజర్ ఎయిర్‌పోర్టులు, భారీ షాపింగ్‌మాల్స్‌ల్లోనే ఉంటున్నట్లు తేలింది. అంతేకాకుండా ఈసంస్థలపై న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తివారిచెప్పారు. మండేగుణం, పదునుగా ఉన్న బొమ్మలతోపాటు పేలుడు తత్వం కలిగిన బొమ్మలకు విధిగా బిఐఎస్ మారున ఉంటేనే అనుమతిస్తారన్నారు. కొందరు అయితే విదేశీ బొమ్మలను దిగుమతిచేసుకుంటున్నారని ఆయన చెప్పారు. విధిగా విదేశీ సంస్థలు కూడా బిఐఎస్ ముద్రనను పొందాల్సి ఉంటుందని స్పష్టంచేసారు. 2020లో ప్రవేశపెట్టినా చట్టం 2021నుంచి అమలుకువచ్చిందని, ఉత్పత్తిదారులు,ట్రేడర్లకు తగినంత వ్యవధిని కూడా ఇచ్చామని తివారిచెప్పారు. వారి పాతస్టాక్ క్లియర్‌చేసుకునేందుకు ఉత్పత్తిచేసే బొమ్మలకు ఇకపై ఐఎస్ఐ మార్కు విదిగా ఉండాలన్న సర్క్యులర్‌ను కూడాజారీచేసామని, అయినా కూడా నాసిరకం నాణ్యతలేని బొమ్మల విక్రయం జోరుగా సాగుతున్నట్లు బిఐఎస్ డైరెక్టర్‌జనరల్‌చెప్పారు.

# శబరిమల అరవణ ప్రసాదం

## అమ్మకాలు నిలిపివేత




**కోచి, జనవరి 12:** శబరిమల ఆలయంలో పవిత్ర' అరవణ ప్రసాదం' విక్రయాలు నిలిచిపోయాయి. ఈ ప్రసాదం తయారీ, అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని కేరళ హైకోర్టు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డునే ఆదేశించింది. దీనిలో ఉపయోగించే యాలకుల్లో పరిమితికి మించి రసాయనాలు వినియోగించారన్న నివేదిక ఆధారంగా హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసింది. వీటిని లేకుండా తయారుచేసిన ప్రసాదం విక్రయించుకోవచ్చని న్యాయస్థానం సూచించింది. అరవణ ప్రసాదంలో వినియోగించే యాలకులను ట్రావెన్‌కోర్ బోర్డు అంతకుముందు అయ్యప్ప స్పైసెస్ అనే కంపెనీ నుంచి కొనుగోలు చేసింది. అయితే 2022-23 సీజన్‌లో ఈ యాలకుల కాంట్రాక్టును కొల్లాంకు చెందిన ఓ స్లయియర్‌కు బోర్డు అక్రమంగా అప్పగించింది అయ్యప్ప స్పైసెస్ కంపెనీ ఆరోపించింది. ఈ క్రమంలోనే యాలకుల నాణ్యతపై ఈ కంపెనీ ఫిర్యాదు చేయడంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫన ఇండియా లాబొరేటరీలో పరీక్షించారు. ఈ యాలకులు అసురక్షితమైనవిగా తేలాయి. కొల్లాం కంపెనీ సప్లయ్ చేసిన వాటిల్లో 14 రకాల రసాయనాలు మోతాదుకు మించి ఉన్నాయని ఎఫ్ఎస్ఎస్ఎఐ నివేదిక ఇచ్చింది. అనంతరం ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన ధర్మాసనం, ప్రసాదం విక్రయాలపై మధ్యంతర ఆదేశాలు జారీచేసింది.' అరవణ తయారీలో వినియోగించే యాలకుల మొత్తం చాలా తక్కువే అయినప్పటికీ, నాణ్యత లేని, అసురక్షితమైన పదార్థాలను ఉపయోగించడం సరైంది కాదు. అలాంటి వాటితో తయారైన ప్రసాదాలను బోర్డు విక్రయించకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో అరవణ ప్రసాదాన్ని భక్తులకు అమ్మకుండా ట్రావెన్‌కోర్ బోర్డుకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ దీన్ని విక్రయించకుండా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలి అని కోర్టు స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 13వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రపంచ దేశాలను భయపెడుతున్న కరోనా వేరియంట్లు

## 67.01కోట్లకు పెరిగిన కేసులు

## 67.21 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 12:** ప్రపంచదేశాల్లో కొత్తకొత్త వేరియంట్లతో మహమ్మారి కరోనా భయపెడుతోంది. చిన్నదేశాలకు వ్యాక్సిన్ సరఫరాలో అవాంతరాల కారణంగా వైరస్ బారినపడుతున్న రోగులు రోజు రోజుకూ పెరుగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 67.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.21 లక్షల మంది చనిపోయారు. మరో 48,429 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 64.12 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.21 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.37 కోట్లమందికి కరోనా సోకి వారిలో 19.91 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.85 లక్షలమందిచనిపోయారు. మరో 10,089 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.73 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.02 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.19 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 19.50 కోట్లకు పైగా నమోదయ్యాయి. మరో 1.36కోట్లమంది ఇప్ప టికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. మరో 19,768 మందిపరిస్థితి క్లిష్టంగా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.73 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.44 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 6.50 కోట్లకుపైగా నమోదు కాగా మరో 8.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. మరో 10,317 మదిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,391 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23,861 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండామరో 2,62,075 మందిపరిస్థితి మరింతగా విషమించినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.



## ఆరు యూట్యూబ్ చానళ్లపై కేంద్రం వేటు

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వ సమాచారప్రసార మంత్రిత్వశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఆరు యూట్యూబ్‌ఛానళ్లలో బోగస్ వార్తలుప్రసారం అవుతున్నట్లు గుర్తించి వాటిపై వేటువేసింది. మంత్రిత్వశాఖపరిధిలోని పిఐబి ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఈ ఆరుఛానళ్లు విడుదలచేసిన వందకుపైగా విడియోలను పరిశీలించింది. ఇవన్నీ బోగస్ వార్తలని వీటిని సుమారు 50 కోట్లమంది వీక్షించినట్లు గుర్తించింది. ఇలాంటి బోగస్ వార్తలకు కళ్లెంవేసేందుకు మంత్రిత్వశాఖపరిధిలోని పిఐబిలో ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఏర్పాటుచేసింది. ఇలాంటి బోగస్ వార్తల పరంగా సుమారు 20 లక్షలవరకూ చెలామణి అవుతోంది.

ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్‌లకు సంబంధించి ఇలాంటి బోగస్ వార్తలను ఎలాంటి ధృవీకరణలేకుండా ప్రసారంచేస్తున్నట్లు గుర్తించారు. వీటిలో నేషన్‌టివి, సమ్‌వాద్‌టివి, సరోకార్‌భారత్; నేషనల్24, స్వర్ణిమ్‌భారత్, సమ్‌వాద్ సమాచార్‌యూట్యూబ్‌ఛానళ్లపై వేటువేసినట్లు వెల్లడించింది.

# రామసేతుపై ఫిబ్రవరిలోనే విచారణచేస్తాం

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 12:** రామ్‌సేతుపై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఫిబ్రవరిలో విచారణచేస్తామని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రహ్మణ్యస్వామి రామసేతును జాతీయ చరిత్రాత్మక కట్టడంగా ప్రకటించాలని రామ్‌సేతుకు ఆ హోదా కల్పించాలని డిమాండ్‌చేస్తూ వ్యాజ్యాన్ని దాఖలుచేసారు. స్వామి దాఖలుచేసిన ఈ పిటిషన్ చీఫ్‌ఝస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలు ఉన్న బెంచ్‌పైకి వచ్చింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇందుకు సంబంధించి గత ఏడాది డిసెంబరు 12వ తేదీ ప్రభుత్వ వివరణ ఇస్తామని చెప్పారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటి అఫిడవిట్ దాఖలుకాలేదని సుప్రీం అభిశంసించింది. ప్రస్తుతం ఈప్రాజెక్టు సమస్య ప్రభుత్వ



రిశీలనలో ఉందని, చర్చలుజరుగుతున్నాయన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో విచారించేందుకు కోర్టు అవకాశం కల్పించాలని సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. అప్పటికి ప్రభుత్వ స్పందన కూడా దాఖలు చేస్తామని చెప్పారు. దీనితో సంతృప్తి చెందిన సుప్రీంబెంచ్ విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదావేసింది.

అయితే ఈ పిటిషన్‌లో సుబ్రహ్మణ్యస్వామి కేబినెట్ కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరయి ప్రభుత్వ జాప్యానికి వివరణ ఇవ్వాలని కోరారు. అయితే చీఫ్‌జస్టిస్ ఈ వాదనను అంగీకరించలేదు. రామసేతు సున్నపురాళ్లు, గులకరాళ్లతో తమిళనాడులోని రామేశ్వరం దీవినుంచి శ్రీలంకలోని మన్నార్ దీవివరకూ నిర్మించినట్లు చరిత్ర చెపుతోంది. 2007కు ముందు సుబ్రహ్మణ్య స్వామి ఈ ప్రాజెక్టును జాతీయ కట్టడంగా పరిగణించాలని ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. రామ్‌సేతును ప్రాచీన పురాతన కట్టడంగా పేర్కొనాలని ఆదేశించాలని బిజెపినేత కోర్టును ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి కేంద్రం పురావస్తుసర్వేశాఖ, భూగర్భసర్వే శాఖలను సమగ్రసర్వేచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.



## బిజెపి మాజీ అధికార ప్రతినిధి నూపుర్‌శర్మకు గన్ లైసెన్స్ మంజూరు

**న్యూఢిల్లీ, జనవరి 12:** గతేడాది ఓ టివి చర్చా కార్యక్రమంలో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ అధికార ప్రతినిధి నుపూర్‌శర్మకు ఢిల్లీ పోలీసులు గన్ లైసెన్స్ ఇచ్చారు. తన భద్రతకు ముప్పు ఉన్నదని, తన రక్షణ కోసం తాను తుపాకీ వెంట తీసుకువెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా.. ఢిల్లీ పోలీస్ విభాగం సానుకూలంగా స్పందించింది. గన్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. జ్ఞానవాపి మసీదు విషయంలో గతేడాది నుపూర్‌శర్మ ఓ టివి చర్చలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మహమ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దుమారం రేపాయి. దాంతో, ఆమెను బిజెపి నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత ఆమె తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. తన వ్యాఖ్యలు మతపరమైన మనోభావాల్ని గాయపరచడం కోసం కాదని, చర్చలో పాల్గొన్న ఓ వ్యక్తి శివలింగాన్ని ఎగతాలి చేస్తూ మాట్లాడినందుకు కౌంటర్ ఇచ్చానని నుపూర్‌శర్మ వివరించారు. అయినప్పటికీ ఆమెను హత్య చేస్తామంటూ మతోన్మాదులు హెచ్చరించారు.

# కర్ణాటకలో బిజెపికి షాకిచ్చిన ఎమ్మెల్సీ విశ్వనాథ్

## త్వరలో కాంగ్రెస్‌లో చేరుతానన్న సీనియర్ నేత

## 2019లో జెడిఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడంలో కీలక పాత్ర



**బెంగళూర్, జనవరి 12:** కర్నాటకలో అధికార బిజెపికి ఆ పార్టీ ఎంఎల్‌సి, సీనియర్ నేత హెచ్.విశ్వనాథ్(73) షాకిచ్చారు. త్వరలో బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరుతానని స్వయంగా ప్రకటించారు. తన రక్తంలోనే కాంగ్రెస్ ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. 2019 జులైలో జెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చడంలో విశ్వనాథ్‌ది కీలక పాత్రగా భావిస్తారు. సాహిత్యరంగం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించిన విశ్వనాథ్ పలు రాజకీయ పార్టీలను మారారు. అయితే, సుదీర్ఘకాలంపాటు ఆయనకు కాంగ్రెస్‌తోనే అనుబంధమున్నది. అంతేగాక ఆ పార్టీలో పలు పదవుల్ని కూడా ఆయన అనుభవించారు. 2018 ఎన్నికలకు ముందు అప్పటి సిఎం సిద్ధరామయ్యతో విభేదించి కాంగ్రెస్‌ను వీడి జెడిఎస్‌లో చేరారు. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారు. ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ తర్వాత సంకీర్ణ ప్రభుత్వంలో అప్పటి సిఎం కుమారస్వామితో విభేదించి జెడిఎస్‌ను వీడారు. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసిన విశ్వనాథ్..ఆ తర్వాత బిజెపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కళాకారుల కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. మూడేళ్లపాటు ఎమ్మెల్సీగా కొనసాగిన విశ్వనాథ్..బిజెపి అగ్రనేత యడియూరప్పతో విభేదించారు. తాజాగా తన రక్తంలోనే కాంగ్రెస్ ఉన్నదంటూ విశ్వనాథ్ పేర్కొనడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వ్యక్తి జెడిఎస్‌లో రెండేళ్లు, బిజెపిలో మూడేళ్లు ఎందుకు ఉన్నట్లు అని వారు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఉన్నపుడు రెండుసార్లు( 1993 నుంచి 1994 వరకు, 1999 నుంచి 2004 వరకు) ఆ రాష్ట్రమంత్రిగా, 2009 నుంచి 2014 వరకు ఎంపీగా విశ్వనాథ్ పని చేశారు.

# పబ్లిసిటీ ఖర్చు 163.62 కోట్లు చెల్లించాలంటూ ఆప్‌కు నోటీసులు

## పదిరోజుల్లోపు చెల్లించాలని డిఐపిఆర్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఆమ్ ఆద్మీపార్టీకి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ 163.62 కోట్లరూపాయలు చెల్లించాలని రికవరీనోటీసులు జారీచేసింది. రాజకీయ ప్రచారప్రకటనలను ప్రచురించిందని, ప్రభుత్వ ప్రకటనల మాటున రాజకీయ ప్రకటనలు కూడా ప్రకటించినట్లు కేంద్రం తన నోటీసులో పొందుపరిచింది. ఆమ్ ఆద్మీపార్టీ ఈ మొత్తాన్ని పదిరోజుల్లోపు చెల్లించాలని లేనిపక్షంలో పార్టీ కార్యాలయానికి సీల్‌వేసి రికవరీ చేస్తామని డిఐపి కార్యాలయంనోటీసులు జారీచేసింది. అంతకుముందే నెలరోజులక్రితం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఆమ్ ఆద్మీపార్టీకి నోటీసుజారీచేసి 97 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రభుత్వ ప్రకటనల మాటున రాజకీయ ప్రకటనలు ప్రచురించారంటూ ఇందుకుగాను వ్యయంచేసిన మొత్తం రికవరీ చేయాల్సి ఉంటుందని వెంటనే వాటిని చెల్లించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఆప్ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ వెంటనే చెల్లింపులు చేయనిపక్షంలో న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, పార్టీ ఆస్తులను జప్తుచేస్తామని, సమయానుకూలంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లెఫ్టినెంట్ గవర్నర్ వెల్లడించారు. మొత్తం 99.31 కోట్లు




ప్రిన్సిపల్ మొత్తమని, 2017 మార్చి 31వ తేదీవరకూ జారీచేసిన రాజకీయ ప్రకటనలకు అయిన ఖర్చు ని మిగిలిన 64.31 కోట్ల రూపాయలు అపరాధవడ్డీగా పరిగణించి వసూలుచేస్తామని డిఐపి వెల్లడించింది. దీనిపై డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా మాట్లాడుతూ ఢిల్లీలోని అధికారులు, ప్రభుత్వ కార్యాలయాలను లెఫ్టినెంట్ గవర్నర్; బిజెపి దుర్వినియోగంచేస్తున్నాయని, వారిని ఎలాంటి ప్రజాపనులు చేయవద్దని హెచ్చరికలు చేస్తున్నారని, ఎన్నికైన మంత్రులను భయాలకు గురిచేసేం దుకు ఆప్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసేందుకే ఈచర్యలు చేపట్టినట్లు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని అందరు సిఎంలు కూడా ఢిల్లీ పత్రికల్లో భారీ ప్రకటనలు ఇచ్చారని, ప్రభుతన హోర్డింగ్‌లు, వారి ముఖ్యమంత్రు ఫోటోలతో అన్నిచోట్లా ప్రదర్శన ఏర్పాట్లుచేసారని, వాటికి అయిన ఖర్చులను కూడా ఆ బిజెపి ముఖ్యమంత్రులనుంచి రికవరీచేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగేతర శక్తులపరిధిలో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపించాలని బిజెపి భావిస్తోందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రతినిధి షెహజాద్‌పూనావాలా స్పందిస్తూ ఆప్ పార్టీని ఔర్ అడ్వర్టైజ్‌మెంట్ వాలిపార్టీగా ఆయన పేర్కొంటూ ఎద్దేవాచేసారు. వెంటనే సొమ్ము చెల్లించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.



# 5.72%గా రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశంలో రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరునెలలో 5.72శాతంగా ఉంది. ఆర్‌బిఐ వేసిన అంచనాలకు అనుగుణంగానే రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలున్నట్లు ఆర్థికరంగ నిపుణులుచెపుతున్నారు. నవంబరు నెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం 11నెలల గరిష్టానికి అంటే 5.88శాతంగా నిలిచింది. భారతీయ రిజర్వుబ్యాంకు నాలుగుశాతంకు అంచనావేసి రెండునుంచి ఆరుశాతంగా ఉంటుందని ప్రకటించింది. అక్టోబరునెలలో 6.7శాతం, సెప్టెంబరులో 7.14శాతం, 2021డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.66శాతంగా నిలిచింది. కాగా గత ఏడాది రిటైల్‌ద్రవ్యోల్బణం అంతకుముందు సంవత్సర రిటైల్‌ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగానే ఉంది. ఆహార ఉత్పత్తులదరల్లో తగ్గుదల, కూరగాయల ధరలు తగ్గుముఖం వంటివి రిటైల్‌ద్రవ్యోల్బణం తగ్గుదలకు కారణంగా కేంద్ర అర్థగణాంకశాఖ వివరిస్తోంది. ద్రవ్యోల్బణంలో 40శాతంవరకూ ఆహారద్రవ్యోల్బణమే ఉంటుంది. డిసెంబరులో 4.19శాతంగా నమోదయింది. అంతకుముందునెలలో 4.67శాతంనుంచి తగ్గింది. ఏటికేడాదిపెరుగుతూ ఇందన ద్రవ్యోల్బణం ఇంధనం, విద్యుత్‌కేటగిరీల్లో 10.97శాతంగా ఉంది. ఇక దుస్తులు, పాదరక్షల కేటగిరీలో 9.58శాతంగా ఉంది. ఇక ఆహారం శీతల పానీయాల కేటగిరీలో ద్రవ్యోల్బణం 4.58 శాతంగా ఉన్నట్లు తేలింది. గ్రామీణద్రవ్యోల్బణం 6.05శాతంగా ఉంది. అదే పట్టణప్రాంతాల్లో 5.39శాతంగా ఉంది. డిసెంబరునెలలో పట్టణప్రాంతాల్లోకూడా ద్రవ్యోల్బణం గరిష్టంగా ఉంది. మధ్యంతర లక్ష్యం నాలుగు శాతంగా ఉండాలన్నదే ఆర్బీఐ అంచనా. కనీసం మూడేళ్లపాటు కొనసాగించాలని ఆర్‌బిఐ చూస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ ప్రతికూలంగా ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ కూడా తనవంతుకృషిచేస్తుందని, సమీపభవిష్యత్తులో ద్రవ్యోల్బణంపై మరింత నిఘా ఉంటుందని వెల్లడించారు.

## హర్యానాలో ఘోరం..సిలిండర్ పేలి ఆరుగురు మృతి

**ఛండీగఢ్, జనవరి 12:** హర్యానాలో ఘోరం జరిగింది. పానిపట్ జిల్లాలో గురువారం ఉదయం సిలిండర్ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఉదయం వంట చేస్తుండగా సిలిండర్ లీక్ అయ్యి పేలినట్లు తెలుస్తోంది. గది తలుపులు తెరుచుకోకపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సజీవ దహనమయ్యారు. పానిపట్‌లో సిలిండర్ పేలి ఆరుగురు మృతి చెందడం ఈ ప్రాంతంలో కలకలం సృష్టించింది. మృతుడు పానిపట్ తహసీల్ క్యాంపు ప్రాంతంలో అద్దెకు ఉంటున్నట్లు తెలిసింది. మృతులను అబ్దుల్‌కరీమ్(50), అఫ్రోజా(46), ఇష్రత్ ఖటుమ్(17), రేష్మా(16), అబ్దుల్ షకూర్(10), అఫాన్ (7)గా పోలీసులు గుర్తించారు. కాగా వీరంతా బంగాల్‌కు చెందిన ఉత్తర దినాజ్ పుర్ వాసులని పోలీసులు తెలిపారు. అయితే ఉదయం వంట వండుతున్నప్పుడు గ్యాస్ లీకై ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు. సిలిండర్‌కు ఎలా మంటలు అంటుకున్నది ఇంకా తెలియరాలేదు.

# ఒక్క రోజులో కరోనా కేసులు 196

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,583

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 196 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,583కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,551మంది కోలుకోగా 2309మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,723కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,865కి చేరగా,79,88,302 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,29,040కి చేరింది.అందులో 67,56,119మంది కోలుకున్నారు. 71,568మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,398 చేరింది.అందులో 40,31,896మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,531కి చేరింది.అందులో 35,56,429 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# దగ్గు మందు తయారీ కంపెనీ ఉత్పత్తి లైసెన్స్ రద్దు

## నాణ్యతాపరీక్షలకు దగ్గు మందు శాంపిల్స్

**నోయిడా, జనవరి 12:** ఢిల్లీ యుపి సరిహద్దుల్లోని నోయిడా క్లస్టర్‌లో ఉన్న మారియన్ బయోటెక్ ఉత్పత్తి లైసెన్సును కేంద్రం రద్దుచేసింది.సంస్థ ఉత్పత్తిచేసిన దగ్గుముందును తీసుకున్న ఉజ్బెకిస్తాన్ చిన్నారులు చనిపోవడంతో కేంద్రం సీరియస్‌గా పరిగణించి వెంటనేఉత్పత్తి లైసెన్సును రద్దుచేసింది. దగ్గుమందును ప్రయోగశాలల విశ్లేషణకు పంపించామని వివరాలు అందాల్సి ఉందని యుపి అదికారులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోన ఇఔషధ నియంత్రణశాఖ అధికారులు గతనెల 29వ తేదీ మరో ఆరు శాంపిల్స్ సేకరించారు. తనిఖీల్లో కంపెనీ ప్రతినిదులు ఎలాంటి పత్రాలను అందచేయలేదని, డాక్‌వన్ మాక్స్ దగ్గు మందు ఉత్పత్తికి వినియోగించే ఫార్ములా సంబంధి తపత్రాలను నివేదించలేదని తేలింది. దీనివల్లనే ప్రభుత్వం వెంటనే కంపెనీ ఉత్పత్తిని నిలిపివేయాలని ఆదేశించింది. గౌతమ్‌బుద్ధనగర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వైభవ్ బబ్బర్ మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తిలైసెన్సు తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకూ రద్దుచేసామని గత ఏడాది 29వ తేదీనే ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. అలాగేఈ సస్పెన్షన్ ఉత్తర్వులను లిఃతపూర్వకంగా సంస్థకు ఈనెల 10వ తేదీ అందచేసామని, కంపెనీకూడా తమకు అందినట్లు రసీదులు ఇచ్చిందన్నారు. ఉజ్బెకిస్తాన్‌లో ఈసంస్థ దగ్గుముందను సేవించి 18 మంది చిన్నారులు చనిపోయినట్లు తేలింది. దీనితో సిడిఎస్‌సిఒ మారియన్ బయోటెక్ కంపెనీకి సంబంధించి దగ్గుమందును ఎగుమతి చేసినట్లు తేలింది.

మారియన్‌బయోటక్ న్యాయప్రతినిధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, యుపి ప్రభుత్వంతోపాటు ఉజ్బెకిస్తాన్ స్థాయిలో ఈ కేసుకు సంబంధించి దర్యాప్తుజరుగుతున్నదని తెలిపారు. కంపెనీ ఇప్పటికే ఈ దగ్గుమందు ఉత్పత్తిని నిలిపివేసినట్లు తెలిపారు.



# పాలకులు పారిశుధ్య నిర్వహణపై కఠిన వైఖరినవలంభించాలి

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు

## కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యునిగా మంగు సాయి చైతన్య శర్మ ఎన్నిక

**జగ్గయ్యపేట, జనవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు సైతం పారిశుద్ధ్య నిర్వహణ తీరుతెన్నులపై విమర్శలు, ఆరోపణలు, సూచనలు చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. తొలుత ఇటీవల రాజీనామాచేసిన కో-ఆప్షన్ సభ్యులు చౌడవరపు జగదీష్ స్థానంలో అధికార వైఎస్ఆర్‌సిపి ప్రతిపాదనతో మంగు సాయి చైతన్య శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్ రాఘవేంద్ర సాయిచైతన్యశర్మ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం నియామక ఉత్తర్వును అందజేశారు. అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో నెలకున్న పలు సమస్యలపై పాలక, ప్రతిపక్ష సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపర్చారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానాలిస్తూ, సంబంధిత అధికారులతో వివరణలు వెల్లడింపజేశారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను సబ్‌లీజులకివ్వటం, బినామీలుగా షాపుల్లో వ్యాపారాలు చేస్తుండటం వంటి మున్సిపల్ చట్ట ఉల్లంఘన అంశాలపై టిడిపి కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి పలు సందేహాలు వెలిబుచ్చారు. అందుకు చైర్మన్ రాఘవేంద్ర నేరుగా సమాధానమివ్వకుండా అనారోగ్యంతోఉండేవారు, తమకు మారుగా సహాయకులను ఏర్పాటుచేసుకుని వ్యాపారాలు చేసేవారు ఉన్నారని పేర్కొన్నారు. ఇంకా పారిశుద్ధ్యం, విద్యుత్, రేషన్, మంచినీటి సరఫరా, పైపులైన్లు-రోడ్లు-డ్రైన్ల నిర్మాణ పనుల గురించి వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు సామినేని వెంకటకృష్ణప్రసాదు, తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా, వట్టెం మనోహర్, వేదులాపురి అలేఖ్య, గీతారాణి, జి వెంట్రామయ్య, పి రోశయ్య, నూకల సాంబ తదితరులు ప్రశ్నించారు. కమిషనర్ ఇన్‌ఛార్జి డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, పలు విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. భరతమాత ముద్దుబిడ్డడు, ఆదర్శమూర్తి, నవయుగ వైతాళికుడు స్వామి వివేకానందుడు నిర్దేశించిన మార్గం యువతకు ఎంతగానో ఉపకరిస్తుందని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలోని ఆర్టీసి బస్‌స్టేషన్ ఎదురుగాగల శ్రీసామినేని విశ్వనాథం మున్సిపల్ ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో గల వివేకానందుని విగ్రహానికి వైఎస్ఆర్‌సిపి నాయకులు గురువారం వివేకానందుని జయంతి సందర్భంగా పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఏకాదశరుద్రుల దర్శనం సర్వపాప హరణం



జగ్గన్నతోట ప్రభల తీర్థంలో కొలువైన ఏకాదశరుద్రులు ( ఫైల్‌ఫోటో)

**అంబాజీపేట, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రతీ ఏటా ధనుర్మాసంలో వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కనుమనాడు జగ్గన్నతోటలో నిర్వహించే ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవంను కనులారా తిలకించడం మహాబాగ్యం.ఒకే చోట కొలువైయుండే 'ఏకాదశరుద్రుల దర్శనం...సర్వపాప హరణం' అని భక్తుల నమ్మకం.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోట ప్రభల తీర్థంలో కొలువైయుండే రుద్రప్రభలను ఏకా దశరుద్రులంటారు. అంబాజీపేట మండలంలోని తొమ్మిది గ్రామాలు,అయినవిల్లి మండలం నేదునూరు,అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మిల నుండి భాజాభతింత్రీలు, మేళతాళాలు,మంగళవాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా కనుమనాడు జగ్గన్నతోటకు చేరుకుంటాయి. ఏకాదశరుద్రులను ఏకకాలంలో దర్శించుకునేందుకు జగ్గన్నతోటకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు.ఏకాదశరుద్రులు ఒకేచోట కలిసి దర్శనమీయడం చాలా అరుదని వేద పండితులు చెబుతారు.ఈ ఏకాదశరుద్రులలో ఎంతో శక్తివంతమైన ఈశ్వరునిగా శ్రీ బాలా త్రిపురసందరీ సమేత వ్యాఘ్రేశ్వరునిగా నిత్యం బిల్వార్చన అందుకుంటున్నాడు.

**1.విశ్వేశ్వరరుద్రుడు- వ్యాఘ్రేశ్వరం**
**(శ్రీబాలా త్రిపుర సందరీ సమేత వ్యాఘ్రేశ్వరస్వామి)**

పూర్వకాలంలో ఒక బ్రాహ్మణుడు పత్రిని తీసుకువచ్చేందుకు అడవికి వెళతాడు.అక్కడ ఒక పెద్దపులి అతనిని తరుముతూ వస్తే ప్రాణభయంతో ఎదురుగా కనిపించిన చెట్టు ఎక్కేస్తాడు.ఆ చెట్టు మారేడు చెట్టు.క్రిందకు వచ్చే బ్రాహ్మణుడిపై దాడి చేసేందుకు ఆ పులి చెట్టు క్రిందనే కూర్చుంటుంది.చీకటి పడింది.రాత్రంతా బ్రాహ్మణుడు చెట్టుపైన,పులి చెట్టు క్రింద.ఆ బ్రాహ్మణుడు శివుడిని తులుసుకుంటూ తాను కూర్చున్న చెట్టు మారేడు దళాలను పీకి క్రిందకు వేస్తాడు.తెల్లవారి చూసేసరికి చెట్టు క్రింద పులి ఉండదు. అక్కడ ఆ బ్రాహ్మణునికి శివలింగం కనిపిస్తుంది.మారేడు దళాలలతో శివుని ధ్యానిస్తూ అర్చన చేయడం వలన ఆ పెద్దపులి ( వ్యాఘ్రము) శివలింగ రూపం పొందిందని కథనం.అప్పటినుండి ఆ పరమశివుడు వ్యాఘ్రేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు.

**2.మహాదేవరుద్రుడు-కె.పెదపూడి**
**( శ్రీ పార్వతీ మేనకేశ్వరస్వామి)**

విశ్వామిత్రుడుని కలిసిన మేనక ఇచ్చట ఒక శివలింగమును ప్రతిష్ఠించి స్వర్గమునకు పోవ కరుణించెనని కథనం.మేనకచే ప్రతిష్ఠింపబడుటచే మేనకేశ్వరస్వామి అని పిలువబడెను.

**3.త్రయంబకేశ్వరుడు-ఇరుసుమండ**
**(శ్రీ బాలా త్రిపుర సందరీ సమేత ఆనందరామేశ్వరస్వామి)**

రావణ సంహారం తర్వాత శ్రీరామచంద్రమూర్తి ఆయోధ్యకు వెల్తుండగా వారి పుష్పకవిమానం ఇరుసుమండలో నిలిసిపోయింది.శ్రీరాముడు అక్కడ శివలింగం ప్రతిష్ఠించి,పూజలు చేయడంతో పుష్పక విమాణం ముందుకు కదిలిందని కథనం.శ్రీరామునిచే ప్రతిష్ఠింపబడినది కావున రామేశ్వరునికి,అందరికీ ఆనందదాయకమమగుటచే ఆనందరామేశ్వరుడని పిలువబడెను.

**4.త్రిపురాంతకరుద్రుడు-వక్కలంక**
**( శ్రీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి)**

దేవతలందరూ త్రిపురాసులను సంహారింపుమని శివుని ప్రార్థింపగా రాక్షసులను శివుడు సంహారించి వక్కలంకలో శివలింగ రూపంలో ఆవిర్భవించెనని కథనం.

**5.త్రికాగ్నికాలరుద్రుడు-నేదునూరు**
**( శ్రీ సర్వమంగళాపార్వతీ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి)**

మూడు అగ్నిగుండములలో హోమము చేసిన ద్రవ్యములను స్వీకరించిన శివుడు లింగరూపమును పొందుటచే త్రికాగ్నికాలునిగా పిలువబడినాడు. అగస్త్య మహర్షిచే నేదునూరు గ్రామమున ఈ శివలింగము ప్రతిష్ఠింపబడినది.

**6.కాలాగ్నిరుద్రుడు-ముక్కామల**
**( శ్రీ బాలా త్రిపురసుందరీ సమేత శ్రీ రాఘవేశ్వరస్వామి)**

రావణ సంహారం తర్వాత అగస్త్యమహాముని అయోధ్యకేగుచున్న రామునిచే ఈ ప్రదేశాన శివలింగమును ప్రతిష్ఠింపజేసెను.రాఘవునిచే ప్రతిష్టింపబడుల వలన రాఘవేశ్వరస్వామిగా పిలువబడెను.

**7.నీలకంఠరుద్రుడు-మొసలపల్లి**
**( శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత అనంత భోగేశ్వరస్వామి)**

శివుడు హాలమును తన కంఠమునందు నిక్షిప్తము చేసికొని నీలకంఠుడైనాడు.ఆ గరళకంఠుడే మొసలపల్లి గ్రామమునందు లింగరూపమున ఆవిర్భవించెను.కొలిసిన వారికి అనంత భోగాలను అందించేవాడుగా పేరు.అనేక భోగులను (పాములను)ఆభరణములుగా ధరించినవాడు అగుటవలన అనంత భోగేశ్వరస్వామిగా కొలువుదీరాడు.

**8.మృత్యుంజరుద్రుడు-పాలగుమ్మి**
**(శ్యామలాంబ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి)**

అర్థాయుష్కుడైన మార్కండేయుడిని శివుడు మృత్యు ముఖమునుండి రక్షించెను.ఈ మృత్యుంజయ రుద్రుడు పాలగుమ్మి గ్రామమునందు లింగరూపమున ఆవిర్భవించిన పరమశివుడు చెన్నమల్లేశ్వరస్వామిగా పూజలందుకుంటున్నాడు.

**9.సర్వేశ్వరరుద్రుడు-గంగలకుర్రు అగ్రహారం**
**(ఉమాపార్వతీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి)**

శివాంస సంభూతుడైన వీరభద్రుడు దక్ష యజ్ఞమును ద్వంసం చేస్తాడు.ఉగ్రరూపుడైన శివుడు వీరేశ్వరస్వామిగా లింగరూపమున గంగలకుర్రు అగ్రహారం నందు వేదపండితులైన బ్రాహ్మణోత్తములచే ప్రతిష్ఠింపబడెను.

**10. సదాశివరుద్రుడు-గంగలకుర్రు**
**( సర్వమంగళా పార్వతీ సమేత శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి)**

లింగరూపమును ధరించిన శివుని తల చూసితినన్న అబద్ధం వల్ల బ్రహ్మను పూజా పునస్కారములు లేకుండునని శపించి, విష్ణువే అగ్రగణ్యుడని చెప్పెను.ఆ లింగధారియైన సదాశివుడు గంగలకుర్రు గ్రామంలో వేదపండితులైన బ్రాహ్మణోత్తములచే ప్రతిష్ఠింపబడెను.

**11. శ్రీమన్మహాదేవరుద్రుడు-పుల్లేటికుర్రు**
**(శ్రీబాలా త్రిపుర సందరీ సమేత అభినవ వ్యాఘ్రేశ్వరుడు)**

విష్ణుమూర్తి పూజలకు సంతసించిన మహాదేవుడు విష్ణువుకు సుదర్శన చక్రమును బహుకరించెను.ఆ మహాదేవుడు పుల్లేటికుర్రు గ్రామమునందు లింగరూపమున ఆవిర్భవించెను.( పుల్లేటికుర్రు 'పుండరీకపురము').వ్యాఘ్రేశ్వరం నందు వ్యాఘ్రేశ్వరస్వామి ఉండుటచేత ఇక్కడ అభినవ వ్యాఘ్రేశ్వరస్వామిగా భక్తులచే పూజలందుకుంటున్నాడు.



విరాళం అందజేస్తున్న నితిన్ సాయిగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి గోనుగుంట్ల నితిన్‌సాయి

# టిటిడికి నితిన్ సాయిగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి గోనుగుంట్ల నితిన్‌సాయి 60 లక్షలు విరాళం

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుసు_్తన్న పలు సంస్థలకు నితిన్‌సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తనయుడు గోనుగుట్ల నితిన్‌సాయి భారీ విరాళం అందజేశారు. నితిన్‌సాయి ఇవాళ ఉదయం శ్రీవారిని దర్శించుకుని టిటిడి డొనేషన్ సెల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సెల్వంని కలిసి రూ.60 లక్షల డీడీలను అందజేశారు. ఎస్‌వి అన్నప్రసాదం కొరకు రూ.10లక్షలు, ఎస్‌వి గోసంరక్షణ ట్రస్టు కొరకు రూ.10లక్షలు, అనాధ పిల్లలసంరక్షణకు రూ.10లక్షలు, తిరుమలలో కాటేజీల నిర్మాణానికి రూ.10లక్షలు అందజేశారు. ఇవాళ శ్రీవారిని దర్శించుకున్న గోనుగుంట్ల నితిన్‌సాయి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర ంయలో జరుగుతున్న పలు ధార్మిక సేవా కార్యక్రమాలకు తనవంతు చేయూతను ఇవ్వాలని ముందు నుంచి అనుకున్న నితిన్‌సాయి ఇవాళ టీటీడీ అధికారులను కలిసి తన స్వయం సంపాదనను డిడిల రూపంలో నిధులు అందజేశారు.

# దేశవ్యాప్తంగా విద్యుత్ స్కూటర్ల షోరూమ్‌లు

## డిసెంబర్ నాటికి 200 ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యుత్ స్కూటర్ల షోరూమ్‌లను ఏర్పాటు చేయాలని విద్యుత్ స్కూటర్ల తయారీ సంస్థ ఫ్రాంక్లిన్ ప్రకటించింది. విద్యుత్ స్కూటర్ల తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఫ్రాంక్లిన్ దేశ వ్యాప్త విస్తరణపై దృష్టిపెట్టినట్టు ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ ముగింపు వరకు 200 షోరూంలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేసుకున్నట్టు సంస్థ ఫౌండర్ డాక్టర్ శశిధర్, కో-ఫౌండర్స్ రంజిత్ కుమార్, నవీన్ కుమార్ తెలిపారు. తమ లక్ష్యాలను చేరుకోవడానికి రూ. 50 కోట్లు వ్యయం చేయనున్నట్టు తెలిపారు. తమ సంస్థ ఇప్పటికే హైదారబాద్, బెంగళూరు, చెన్నై, వైజాగ్, విజయవాడ వంటి 30 నగరాల్లో మొత్తం 54 షోరూంలను నిర్వహిస్తోందని తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే 14 షోరూంలను కొనసాగిస్తున్నట్టు చెప్పారు. రెండేళ్లలోనే 6 వేల మంది వినియోగదారులను సొంతం చేసుకున్నట్టు ప్రకటించారు. కొత్తగా ఫ్రాంచైజీల కోసం 30 మంది ఔత్సాహికులతో చర్చలు జరుగుతున్నాయని వారు తెలిపారు. తమ విద్యుత్ స్కూటర్లను నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్రికాకు ఎగుమతి చేస్తున్నట్టు శశిధర్ తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో స్వీప్ కోర్ కమిటీలను ఏర్పాటు చేయాలి



రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, జనవరి 12, ప్రభాతవార్త :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన రాష్ట్రస్థాయిలో స్వీప్ కోర్ కమిటీలను ఎన్నికల కమిషన్ ఏర్పాటుచెయ్యాలని కోరుతూ ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు ఏపి రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి వెంకటేశ్వరరావును కలుసుకుని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో కూడా ఈకమిటీల ఆవశ్యకత ఉందని విన్నవించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిఘా వేదిక గత మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో ప్రధానంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఎలక్ట్రోలర్స్ లిటరసీ క్లబ్స్ ఏర్పాటుకు నిఘా వేదిక సహకరించినట్లు వివరించారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (ఎస్‌విఇఇపి) క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యంపై ప్రజల్లో చైతన్యం నిరంతర కార్యక్రమంగా పేర్కొన్నారు. ఎన్నికల నిఘావేదిక విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని వెంటనే స్పందించిన జిల్ల కలెక్టర్ డిఆర్‌ఓలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని, రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు ఎన్నికల నిఘా వేదిక తరపున కృతజ్ఞతలను తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో కన్వీనర్స్ మోగులూరు నాగేశ్వరరావు (ఒంగోలు), మోత్కూరు వెంకటేశ్వరరావు (విజయవాడ), మహ్మద్ బాజీ తదితరులతో సిఇఓను కలిసినట్లు తెలిపారు.

## తెలంగాణ సిఎస్ శాంతికుమారికి మెగాస్టార్ చిరంజీవి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి శాంతికమారికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన శాంతికుమారికి టాలీవుడ్ హీరో, మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలిపారు. ఈ మేరకు గురువారంనాడు చిరంజీవి ట్వీట్ చేశారు.

శాంతికుమారి చిత్తశుద్ధి తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని మెగాస్టార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తెలంగాణకు తొలి మహిళా సిఎస్‌గా శాంతికుమారి నియామకం కావడం సంతోషంగా ఉందని చిరంజీవి తెలిపారు.

# జగ్గయ్యపేటలో సాంప్రదాయక క్రీడలు ప్రారంభించిన పోలీసులు




**జగ్గయ్యపేట, జనవరి 12, ప్రభాతవార్త :** విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసి మేరి ప్రశాంతి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి నాగేశ్వరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి జగ్గయ్యపేట పట్టణం, మండల ప్రాంతాల్లో పోలీసు సంప్రదాయ క్రీడలను గురువారం ప్రారంభించారు. పట్టణంలోని ఆర్‌టిసి డిపో క్రీడామైదానంలో జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో సంక్రాంతి సందర్భంగా యువత తప్పుదోవ పట్టకుండా వారి కోసం బాల్‌బ్యాట్మింటన్, ముగ్గుల పోటీలు, గోనెసంచుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ తదితర ఆటల పోటీలను ప్రారంభించారు. విజేతలకు సాయంత్రం ఎస్‌ఐలు బహుమతి ప్రధానంచేశారు. సిఐ నాగమురళి మాట్లాడుతూ కోడి పందాలు, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో వ్యాయామశాఖ ఉపాధ్యాయుడు గంటా వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది, పలు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పంట రుణాల మాఫీలో వెనుకబడిన రాష్ట్రాలు

- ఎంపి, పంజాబ్, కర్ణాటక, యుపిల్లో స్వల్పఅమలు
- తెలంగాణలో 5 శాతం మాత్రమే వర్తింపు
- కష్టాల్లో ఉన్న రైతులకు ఉపశమనం కలిగించని మాఫీ
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీ చేసే విషయంలో తెలంగాణలో అత్యంత పేలవంగా అమలవుతోందని బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అధ్యయనంలో తేలింది. తెలంగాణతో పాటు, మధ్యప్రదేశ్, పంజాబ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రుణాల మాఫీ అమలు రేటు దారుణంగా ఉందని నివేదికలో వెల్లడించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధకుల అధ్యయనం ప్రకారం 2014 సంవత్సరం నుండి తొమ్మిది రాష్ట్రాలు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించాయని పేర్కొంది. అయితే ఈ తొమ్మిది రాష్ట్రాల్లో ఇటీవల కాలం వరకూ వ్యవసాయ రుణాల మాఫీ యొక్క ఉద్దేశించిన లబ్దిదారుల్లో సగం మంది మాత్రమే వాస్తవానికి రుణ మాఫీని అందుకున్నారని తెలిపింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం, మధ్యప్రదేశ్‌లో 12 శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, పంజాబ్ రాష్ట్రంలో 13 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ అమలు అత్యంత పేలవంగా నమోదైందని వివరించింది. వ్యవసాయ రుణాల మాఫీని ప్రకటించిన నేపథ్యంలో అర్హులైన రైతులకు వాటిని అమలు చేసే సందర్భంలో వెనుకబడి పోయాయని వ్యాఖ్యానించింది. అయితే కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రం రుణ మాఫీ అమలుకు సంబంధించి రైతులకు ఒకింత మెరుగ్గా ఉందని తెలియచేసింది. ఇందులో భాంగా కర్నాటకలో 38 శాతం, ఉత్తర్తప్రదేశ్‌లో 52 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ జరిగడం ఒకింత రైతులకు ఊరట కలిగించే అంశమని పేర్కొంది. కాగా 2018 సంవత్సరంలో చత్తీస్‌గఢ్, 2020లో మహారాష్ట్ర అమలు చేసిన వ్యవసాయ రుణాల మాఫీ వరుసగా 100 శాతం, 91 శాతం మేర అర్హులైన రైతులకు అమలు చేశాయి. 2017 సంవత్సరంలో మహారాష్ట్ర ప్రకటించిన 67 లక్షల మంది రైతులకు 34 వేల కోట్ల రూపాయల విలువైన మాఫీ 68 శాతం మంది లబ్దిదారులైన రైతులకు అమలు చేయబడిందని ఎస్‌బిఐ పరిశోధకులు ఆ నివేదికలో తెలిపారు.2014లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణతో ప్రారం భించి తొమ్మిది రాష్ట్రాలు ప్రకటిం చిన సుమారు 2.53 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రుణాల మాఫీ ఫలితాలపై ఆధారపడింది. ఆంధ్రప్రదేశ్ లోని 42 లక్షల మంది రైతులలలో 92 శాతం మంది రుణాల మాఫీకి అర్హులైన రైతులు ప్రయోజనం పొందారు. తెలంగాణలో ఆ సంఖ్య కేవలం 5 శాతం మాత్రమే అని పేర్కొంది. 2014 సంవ త్సరం నుండి 3.7 కోట్ల మంది అర్హులైన రైతుల్లో కేవలం 50 శాతం మంది రైతులు మాత్రమే ఈ ఏడాది మార్చి నెల నాటికి రుణ మాఫీ మొత్తాన్ని అందుకున్నారు. రుణ మాఫీ ప్రచారం పెద్ద ఎత్తున ప్రకటించినప్పటికీ వ్యవసాయ రుణాల మాఫీలు ఉద్దేశించిన అంశాలకు ఉపశమనం కలిగించడంలో విఫమైనట్లు వెల్లడించింది. రైతుల క్లైములను తిరస్కరించడం, వాగ్దానాలను పరిమితి విధించడ వంటి వాటి వల్ల రుణ మాఫీ రేటు తక్కువగా ఉండటానికి కారణమయ్యాయని ఎస్‌బిఐ పేర్కొంది.



# 'హిడ్మా' క్షేమమే

- మావోయిస్టుల ప్రకటన

**ప్రభాతవార్త, చర్ల:** ఖమ్మం జిల్లాకు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన కాల్పులపై మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. మావోయిస్టు అగ్రనేత మాడావి హిడ్మా అలియాస్ సంతోష్ చనిపోలేదని అందులో పేర్కొన్నారు. ఆయన చనిపోయినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపారు. హిడ్మా సురక్షితంగా ఉన్నాడని దక్షిణ బస్తర్ కమిటీ కార్యదర్శి గంగ, అల్లూరి సీతరామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో విడుదలైన వేరువేరు ప్రకటనల్లో మావోయిస్టులు తెలిపారు. వారి లేఖలోని వివరాల ప్రకారం.. అటవీ ప్రాంతంలోని కొండలపై పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్రోన్‌లు, హెలికాప్టర్‌లతో దాడులు చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లోనూ వైమానిక బాంబు దాడి జరిగింది. మావోయిస్టు పార్టీ నాయకత్వం, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని దెబ్బతీయాని వందల సంఖ్యలో బాంబులు పేల్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల లోపు మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. దీనిలో భాగంగానే మాపై ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ భీకర దాడుల కారణంగా ప్రజలు పోలాలకు వెళ్లలేకపోతున్నారని, దేశంలోని పాలకవర్గాలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య కూటములు ఏకం కావాలని అని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. హిడ్మా కోసం కొంత కాలంగా చత్తీస్‌గడ్ పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ కోబ్రా బలగాలు, తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయని, నాలుగు నెలల కిందట సైతం భద్రతా బలగాల ఆపరేషన్ నుంచి హిడ్మా తప్పించుకున్నాడని, చత్తీస్‌గడ్-తెలంగాణ-ఒడిశా సరిహద్దుల్లో హిడ్మా తన అనుచరులతో మకాం వేసినట్లు బలగాలకు తాజాగా సమాచారం అందడంతో బీజాపూర్-సుక్మా సరిహద్దులో ధరేబీ-కామరతోగు మధ్య కూబింగ్ నిర్వహించాయని తెలిపారు.

# 18న ఖమ్మం నుంచి 'కంటివెలుగు'ను ప్రారంభించనున్న సీఎం



- శుక్రవారం సాయంత్రానికే కంటి పరీక్ష పరికరాలు.. కళ్లద్దాలు పిహెచ్‌సిలకు చేరాలి
- విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హారీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి ప్రారంభించినున్న 'కంటివెలుగు' రెండో విడతను ఖమ్మం వేదికగా ముఖ్య మంత్రి కె.చంద్రశేఖరరావు ప్రారంభించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను, వైద్యాధికారులను వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హారీశ్‌రావు ఆదేశించారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం అమలుపై మంత్రి హారీశ్‌రావు గురువారం ఖమ్మం నుంచి అధికారులు, కలెక్టర్లతో విడియో కాన్ప రెన్స్‌ను నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డిఎంఇ రమేష్‌రెడ్డి, డైరెక్టర్ పబ్లిక్‌హెల్త్ శ్రీనివాసరావు, టిఎస్‌ఎంఎస్‌ఐడిసి ఎండి చంద్రశేఖరర్‌రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం వేదికగా సీఎం కేసీఆర్ ఈ నెల 18న మధ్యాహ్నం ఒంటి గంటకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించగానే అన్ని జిల్లాల్లో కంటిపరీక్షలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రానికే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు కంటి పరీక్షలు నిర్వహించే మిషన్లు, కళ్లద్దాలు, ముందుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేత మహంతికి ఫిర్యాదు చేయాలని మంత్రి సూచించారు.

జిల్లా స్థాయి అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని సమన్వయం చేసుకోవాలన్నారు. బృందాలు ఉదయం 9 గంటలకు ఒకసారి.. సాయంత్రం 4 గంటలకు ఒకసారి వాట్సాప్ అప్‌డేట్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి హారీశ్ సూచించారు. ప్రజలకు అర్థం అయ్యేలా వివరాలతో కూడిన ఫ్లెక్సీలు, బోర్డులు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ ద్వారా స్క్రీనింగ్ నిర్వహణ ఉంటుంది కాబట్టి సాంకేతిక సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆధార్ తప్పనిసరి అని ముందస్తుగా ప్రచారం చేయాలని.. లేదంటే పరీక్షా కేంద్రానికి వచ్చి ఆధార్ కోసం మళ్లీ వెళ్లాల్సి వస్తుం దన్నారు. మొదటివిడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలపాటు జరిగితే ఈ ఏడాది 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి హారీశ్‌రావు స్పష్టం చేశారు. ఇందుకుగానూ గతంలో బృందాలను 1500కు పెంచు కున్నామన్నారు. ఈ బృందాలకు వసతి, ఇతర సౌకర్యాలు స్థానికంగా సమకూర్చాలన్నారు. బృంద సభ్యులు వసతి.. క్యాంపుకు సమీపంలోనే ఉండేలా చూడాలన్నారు. విడతల వారీగా 16,533 లోకేషన్స్‌లో క్యాంపుల నిర్వహణ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అందులో 12,763 రూరల్‌లో.. 3788 అర్బన్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ప్రాథమికంగా 30లక్షల రీడింగ్‌గ్లాస్, 25లక్షల ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమైన వారికి ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లా స్థాయిలో డీఎంహెచ్‌వో, ప్రోగ్రాం ఆఫీసర్స్ క్యాంపులను మానిటరింగ్ చేయాల్సి ఉంటుందని.. క్యాంపులను సందర్శన చేసేలా వీరికి జిల్లా కలెక్టర్లు టూర్ షెడ్యూల్‌ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రతి రోజూ క్యాంపు సందర్శన ఉండేలా చూడాలన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అందరూ ప్రజాప్రతినిధులు ఇందులో భాగస్వామ్యం కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసి సీఎం కేసీఆర్ తీసుకున్న నివారింపదగిన అంధత్వరహిత తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేయాలని మంత్రి హారీశ్‌రావు పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో ఐటి దాడుల కలకలం

### బాలానగర్‌లోని రెండు కెమికల్ కంపెనీల్లో సోదాలు

### ఆరు బృందాలుగా మూడు ప్రాంతాల్లో తనిఖీలు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణలో ఐటీ సోదాలు కలకలం సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో తరచూ ఐటీ శాఖ సోదాలు జరుపుతూ సంచల నం సృష్టిస్తున్నాయి. ఇందులో భాగంగానే గురువారం నగరంలోని పలు చోట్ల తనిఖీలు చేపట్టారు. బాలానగర్‌లోని పలు కెమికల్ కంపెనీలు, కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. రెండు కెమికల్ పార్టీలకు సంబం ధించి మూడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈరెండు కంపెనీలు పన్ను ఎగవేతకు పాల్పడినట్లు సమాచారం అందడటంతో రంగంలోకి దిగిన ఐటీ అధికారుల సోదాలు చేపట్టారు.

ఢిల్లీనుంచి మొత్తం ఆరు బృందాలు రంగంలోకి దిగి తనిఖీలు చేస్తున్నారు. వారం రోజుల కిందట హైదరాబాద్‌లో పలు చోట్ల ఐటీశాఖ అధికారులు సోదాలు కలకలం రేపాయి. సుమారు 20బృందాలుగా ఏర్పడిన 60మంది అధికారులు ఒకేసారి వివిధ చోట్ల దాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎక్సెల్‌గ్రూప్‌తోపాటు అనుబంధ సంస్థల్లో జరిగాయి.

గచ్చిబౌలి మైండ్ స్పేస్ సమీపంలోని ఎక్సెల్ సంస్థలో అధకిఆరులు తనిఖీలు చేశారు. ఇన్‌ఫ్రా, ఐటీ గ్రూఫ్ ఇంజనీరింగ్, హెల్త్‌కేర్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీలను ఎక్సెల్ గ్రూప్ నడుపుతుంది. అలాగే బాచుపల్లి,చందానగర్, కోకాపేట్, ఖాజాఖాన్ లేక్ ఫ్రంట్ విల్లాస్‌లోని అనుబంధ సంస్థల్లోనూ ఐటీ అధికారులు తనిఖీ చేశారు. ఈసంస్థ ఆదాయ పన్ను చెల్లింపుల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇలా తరచూ హైదరాబాద్‌లోని పలు కంపెనీల్లో ఐటీ సోదాలు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,445పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5322మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,28,209మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,37,281మంది కోలుకోగా (99.51శాతం) గురువారం 8 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 53కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో నాలుగు కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటిషన్ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటీషన్‌ను సిబిఐ కోర్టు ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ దాఖలు చేసిన కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్‌పై రౌస్ ఎవెన్యూ కోర్టులో వాదనలు కొనసాగాయి. ఈడీ అధికారులు అభిషేక్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిబిఐ కోర్టులో హాజరుపరిచారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి కేసు తదుపరి విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కాం. మనీలాండరింగ్ కేసులో ఈడీ శుక్రవారం దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను విచారణకు స్వీకరించడంపై ఈనెల 28న నిర్ణయం తీసుకుంటామని సిబిఐ స్పెషల్ కోర్టు తెలిపింది. శుక్రవారం దాఖలు చేసిన 13,567 పేజీల చార్జ్‌షీట్‌లో ఐదుగురు నిందితులు,ఏడు కంపెనీలపై అభియోగాలు మోపినట్లు ఈడీ తరపు న్యాయవాది నవీన్‌కుమార్ వివరించారు. ఇందులో రాబిన్ డిస్టిలరీస్ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్,అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, ఇండో స్పిరిట్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ మహేంద్రు,ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ విజయ్ నాయర్, బిజినెస్ మెన్ బినోయ్ బాబు, అమిత్ అరోరా పేర్లను ప్రస్తావించినట్లు బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

## ఇతర పార్టీల నేతలు టచ్‌లో ఉన్నారు

### కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:**తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ బలో పేతంపై ఫోకస్ పెట్టారు. ఇతర పార్టీల నాయకులు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ క్యాడర్ బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తు న్నారు. ఇప్పటికే ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించిన కాసాని... ఫిబ్రవరి మొదటి వారంలో నిజామాబాద్‌లోనూ భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తొలి టిక్కెట్ ఏ సామాజిక వర్గానికి ఇస్తారో ముందుగానే స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తొలి టిక్కెట్ నాయీ బ్రాహ్మణులకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మిగతా 11 కులాల వారికి టిక్కెట్ ఇస్తామని చెప్పారు. ఖమ్మం సభ కన్నా నిజామాబాద్ మీటింగ్ విజయవంతమవుతుందని కాసాని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. సంక్రాంతి లోపు కొత్త కమిటీ వేస్తామని పేర్కొన్నారు.

## వేరుశెనగకు రికార్డు ధర

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వేరుశెనగకు రికార్డు స్థాయిలో ధరలు పలుకుతున్నాయి. కనీస మద్దతు ధర క్వింటాలుకు 5,850 రూపాయలు ఉండగా, ఇంచుమించు దానికి రెట్టింపు పలుకుతోంది. రాష్ట్రంలోని వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం క్వింటాలుకు వేరుశెనగ ధర రికార్డు స్థాయిలో 9,419 రూపాయలు రేటుకు వ్యాపారులు కొనుగోలు చేశారు. వనపర్తి జిల్లా చిన్నంబాయి మండలం కాలూరు గ్రామానికి చెందిన రామకృష్ణ అనే రైతు పండించిన వేరుశెనగను వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకురాగా క్వింటాలుకు మద్దతు ధర కంటే అదనంగా 3,569 రూపాయల చొప్పున రేటు పలికింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ ఆ రైతును సన్మానించి మిఠాయి తినిపించారు.

## 'రైతు బంధు' కింద రూ.482 కోట్లు విడుదల

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రైతు బంధు కింద 482.32 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం నాడు 1,76,604 మంది రైతులకు సంబంధించి 9,64,658.38 ఎకరాలకు గాను ఈ మొత్తాన్ని విడుదల చేశారు. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 60,85,057 మంది రైతుల ఖాతాల్లో 5,801.06 కోట్ల రూపాయలను జమ చేసినట్లుయింది.

## నేటి యువత వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సాల్

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సాల్ పిలుపునిచ్చారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బన్సాల్ మాట్లాడుతూ యువత మేలుకో నీ గమ్యం చేరే వరకు విశ్రమించకు అనే వివేకానంద చూపిన మార్గంలో యువత ధైర్యం ముందుకు వెళ్లాలన్నారు. దేశానికి స్వామి వివేకానంద అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ సురేష్ బన్సాల్‌ను శాలువతో సత్కరించారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు మనోహార్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, సుధాకర్‌శర్మ, బిజెపి ఒబిసి మోర్చా ఐటి సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తిలు పాల్గొన్నారు.

# ఫ్యూడల్ మనస్తత్వంతో కెసిఆర్ రాచరిక పాలన

- హుజూరాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జహీరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** ఫ్యూడల్ మనస్తత్వంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిరంకుశ, రాచరిక పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి, హుజూరాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేం దర్ ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా నియో జకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాని శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య విలువలకు కేసిఆర్ తిలోదకాలు ఇచ్చారని నీరరో చక్రవర్తిలా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలు, యువజన సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతారన్న ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తుగానే అరెస్టు చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**అప్పుల రాష్ట్రంగా మారిన తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాడు 10,700వందల కోట్లతో మిగులు బడ్జెట్‌గా



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

ఉన్న తెలంగాణను అసమర్థ పాలన మూలంగా 5లక్షల కోట్ల వరకు అప్పుల్ప చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో చేసిన రుణమాఫీ హామీని నెరవేర్చడంలో కేసిఆర్ విఫలమయ్యారని దుయ్యబట్టారు. మంత్రులను, శాసన సభ్యులను సంప్రదించకుండా పాలన సాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని కేసిఆర్‌పై ఫైర్ అయ్యారు. ప్రజలకు కలవని ముఖ్యమంత్రి భారత దేశంలో ఒక్క తెలంగాణ ముఖ్యమంత్రి అని వ్యంగంగా ఆరోపించారు. రాష్ట్రాని తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని దుయ్యబట్టారు. రాష్ట్ర ఖజానా దివాళా తీయడంతో మద్యం అమ్మకాలపైనే కేసిఆర్ దృష్టి పెట్టారని వాపోయారు.

**బిజెపితోనే బంగారు తెలంగాణ సాధ్యం**

భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడం తధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ జ్యోషం చెప్పారు. కేసిఆర్ వాగ్దానాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఈటెల రాజేందర్ విచారం వ్యక్తం చేశారు. మధ్యం అమ్మితేనే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే దుస్థితి నెలకొందని వాపోయారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు తెరలేపారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ ఉన్నా కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, బిఎస్పీ పార్టీల శాసన సభ్యులను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. సమావేశంలో బిజెపి నియోజకవర్గ కన్వీనరర్ జనార్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నౌబాద్ జగన్, నాయకులు చింతల గట్టు సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలోని జాతరకు సర్వం సిద్ధం

- నేడు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం
- భారీ బందోబస్తు నిర్వహించనున్న పోలీసులు
- హైకోర్టు ఉత్తర్వులతో ఆగిపోయిన ప్రమాణస్వీకారం

**ఐనవోలు, జనవరి 12, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండో పెద్ద జాతరగా ప్రసిద్దిగాంచిన ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీమల్లికార్జునస్వామి జాతరకు సర్వం సిద్దమైంది. నేడు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమై ఉగాది వరకు కొనసాగుతాయి. భోగి,మకర సంక్రాతి రోజుల్లో వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోనున్నారు. అందుకు తగిన సౌక ర్యాలు కల్పించడంలో అధికారులు నిమగ్నమయ్యారు. భక్తుల సౌకార్యార్థం జా తరలో అధికారులు తాగునీటి వసతి, స్నానాల కోసం 4చోట్ల ట్యాప్స్,రెండు చోట్ల సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారు. జాతరలో అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేలా పనులు చేపట్టారు. పారిశుధ్య పనుల నిర్వహణకు 350 మందిని కేటాయించారు. భక్తులను తరంచేందుకు హన్మ కొండ డిపో నుండి ఆర్టీసి బస్సులు రానున్నాయి. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా బందోబస్తును పర్యవేక్షించనున్నారు.



**సర్వాంగ సుందరంగా మల్లన్న ఆలయ ప్రాంగణం**

ఆలయ ప్రాంగణం విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకార్యార్థం కోసం చలువ పందిళ్ల వేసి భక్తుల తాకిడిని తట్టుకునే విధంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో రూ.1.10 లక్షలతో నిర్మించిన నిత్యాన్నదాన సత్రం,భక్తుల సౌకార్యార్థం కోసం మల్లన్న సదన్ 44 విశ్రాంతి గదులకుగాను ఎనిమిది రూంలు అందుబాటులోకి రానున్నాయి. జాతరలో నీటి సరఫరాకు మిషన్ భగీరధ నీటిని వినియోగి స్తున్నారు.ఆలయ ప్రాంగణంలోని ట్యాంక్‌ను అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా దేవాలయ బోర్లతో నీటిని నిల్వచేసి ట్యాప్స్ ద్వారా నల్లాలను వదులుతున్నారు. వరంగల్ మునిపల్ కార్పొరేషన్ నుండి 10వాటర్ ట్యాంకర్లను తెప్పిస్తున్నారు. 6 మొబైల్ టాయిలెట్స్,చెత్త క్లీనింగ్ మిషన్, మహిళలు దుస్తువులు మార్చుకునేందుకు రూంలను స్నానాల ఘట్టాల వద్ద ఏర్పాటు చేశారు. అలాగే 2 చోట్ల సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారు.అంతేకాకుండా జాతరలో అగ్నిప్రమాదం సంభవించ కుండా ముందస్తుగా ఫైర్ వాహనం అందుబాటులో ఉండనుంది.వ్యాపారస్తుల కోసం 30 శాశ్వత షట్టర్లను నిర్మించారు. డిఅండ్‌హెచ్‌వో ఆధ్వర్యంలో ముగ్గురు డాక్టర్లు, పిహెచ్‌సీ సిబ్బంది షిఫ్టుల ద్వారా 24గంటల వైద్య సేవలు అందించనున్నారు.ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు సేవలు వినియోగించనున్నారు. రెండు 108 వాహనాలను అందుబాటులో ఉండనున్నాయి.

**ట్రస్ట్‌బోర్డు కమిటీ నియామకం రద్దు**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి దేవస్ధానం ధర్మకర్తల మండలి నియామకం అధికారికంగా రద్దయింది.ట్రస్ట్‌బోర్డు కమిటీని నియమిస్తూ ఎండోమెంట్ 10న జీవో నెంబర్ 11ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు ఎండోమెంట్ నిబందనల ప్రకారం పాలక మండలి సభ్యుల పదవీ,గోప్యత ప్రమాణ స్వీకారం గురువారం 3గుంటలకు నిర్వహించాలని ముహూర్తం ఖరారు చేశారు.సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇదిలా ఉండగా ట్రస్ట్‌బోర్డు కమిటీ నియామకంపై బుధవారం హైకోర్టు సస్పెన్షన్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆర్‌జెసి ఎండోమెంట్ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడిన తర్వాత ట్రస్ట్‌బోర్డు కమిటీ నియామకం రద్దయిందని అధికారికంగా ప్రకటించారు.హైకోర్టులో జీవో నెంబర్ 11ను టార్గెట్ చేస్తూ పిటిషన్ ఉందని స్పష్టత వచ్చేంత వరకు ప్రమాణ స్వీకారం చేయించడం జరగదని తెల్చి చెప్పారు.

# ఉద్యోగులకు రివర్షన్.. కోర్టు ఉత్తర్వుల ప్రకారం తప్పదు

- గత యేడాది కన్నా 30 శాతం పెరిగిన విద్యుత్ వినియోగం
- మార్చి నాటికి 16,500 మెగావాట్లు దాటే అవకాశం
- ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు రివర్షన్ ఇవ్వాలనేది తమ ఉద్దేశం కాదని, కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఇవ్వక తప్ప లేదని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ యేడాది 30శాతం విద్యుత్ వినియోగం పెరిగిందని మార్చినాటికి విద్యుత్ డిమాండ్ 16వేల నుంచి 16.500 మెగావాట్లు దాటు తుందన్నారు. ఈమేరకు గురువారం విద్యుత్‌సౌధలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శివాజీ, ప్రధాన కార్యదర్శి రామేశ్వరయ్యశెట్టి ల ఆధ్వ ర్యంలో రూపొందించిన 2023 డైరీ, క్యాలెండర్‌ను టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి, జెఎండీ శ్రీనివాస్‌రావులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నాటికి ఆరువేల పై చిలుకు ఉన్నవిద్యుత్ డిమాండ్ ఎనిమిది సంవత్సరాల కాలంలో రెండున్నర రెట్లకు మించిపోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రూ.37వేల కోట్లతో చేసుకున్న అభివృద్ధి వల్ల నేడు ఎంత డిమాండ్ వచ్చినా విద్యుత్‌ను అందించగలమని తెలిపారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు రివర్షన్ ఇవ్వాలనేది తమ ఉద్దేశ్యం కాదని, కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఇవ్వక తప్పలేదని అన్నారు. మొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌కు ఇంకా ఒకసంవత్సరం కాలం ఉన్నప్పటికీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోక తప్పలేదన్నారు. అయితే రివర్షన్ అయిన వారందరినీ సర్దుబాటు చేయడం కష్టంగా ఉందని ,40మందికి అవకాశం కల్పించాలంటే కనీసం 400మందికి అవకాశం కల్పించాల్సి వస్తుందనే విషయం అన్ని అసోసియేషన్ల ప్రతినిధులకు తెలుసన్నారు. అయితే అవకాశం ఉన్నవారందరికీ సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి మాట్లా డుతూ సంస్థను కాపాడుకో వాల్సిన బాధ్యత ఉద్యోగు లపై ఉందన్నారు. తల్లి లాంటి సంస్థను ముందుకు తీసుకుని వెళ్ళాలని ,విద్యుత్ వినియోగదారులను విసి గించకుండా వారికి మెరుగైన సేవలు అందించాలని కోరారు. అంతర్గత సామర్థ్యం పెంచడం, నష్టాలను తగ్గించుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు సురేందర్ రెడ్డి, ప్రతినిధులు నర్సింహారెడ్డి, తుల్జారాం సింగ్, లక్ష్మయ్య, తిరుప తయ్య, వెంకట్రామయ్య, శ్రీరాంనాయక్, మహేందర్ రెడ్డి, సంపత్ కుమార్, రవికుమార్, మధు, ప్రవీణ్‌కుమార్, పున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



టిఇఇం డైరీ ఆవిష్కరిస్తున్న ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, శ్రీనివాస్‌రావు, శివాజీ, రామేశ్వయ్యశెట్టి తదితరుల

# ఆన్‌లైన్ మార్కెట్‌లోకి ఆయిల్ ఫెడ్

### ఇక ఇంటికే వంట సరుకులు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ ఫెడ్ ఇక నుండి ఆన్‌లైన్ మార్కెట్‌లోకి ప్రవేశించాలని నిర్ణయించింది. ఆన్‌లైన్‌లో ఆర్డరు ఇస్తే ఇక నేరుగా ఇంటికే వంట సరుకులను సరఫరా చేయనుంది. విజయ బ్రాండ్ పేరుతో వంట సరుకులను వినియోగదారులకు అందిస్తున్న ఆయిల్ ఫెడ్ వాటిని ఈ కామర్స్ సైట్లలో అందుబాటులోకి తేనుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఆన్‌లైన్ మార్కెటింగ్ హవా కొనసాగుతున్న నేపథ్యంలో మార్కెట్లో పోటీని తట్టుకునేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించింది.

ఇందులో భాగంగా రోజు రోజుకూ ఈ కామర్స్, ఆన్‌లైన్ మార్కెటిగ్ యాప్‌లు, సైట్లకు డిమాండ్ పెరుగుతుండటంతో విజయ బ్రాండ్ వంట సరుకులను కూడా ఆన్‌లైన్‌లో విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నెలాఖరు కల్లా ఆన్‌లైన్ కార్యకలాపాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించి జియో మార్ట్, స్విగ్గీ, బాస్కెట్ వంటి ప్రముఖ ఈ కామర్స్ సంస్థలతో త్వరలో ఆయిల్ ఫెడ్ ఒప్పందం చేసుకోనుందని సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి. దీంతో విజయ బ్రాండ్ పేరుతో వేరుశెనగ, పామాయిల్, సన్ ఫ్లవర్, రైస్ బ్రాన్, గానుగ నూనె, కొబ్బరి నూనె, దీపం నూనెతో పాటు, హెచ్‌ఎంటీ, సోనామసూరి సన్న బియ్యం, పప్పులు తదతర 30 రకాలకు పైగా సరుకులను ఆన్‌లైన్ మార్కెట్ ద్వారా వినియోగదారులకు అందించనుంది.



## బిసిల లెక్క తీయకుంటే సమరమే

- సంక్రాంతి తర్వాత అమరావతి నుంచి హైదరాబాద్‌కు యాత్ర: జాజుల

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:**దేశంలో జంతువులకు ఉన్నవిలువ బిసిలకు లేదని కేంద్ర ప్రభుత్వం బిసిల కులగణన చేపట్టకపోతే దేశవ్యాప్తంగా సమరం తప్పదని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం బిసిల కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ సంక్రాంతి తర్వాత అమరావతి నుంచి హైదరాబాద్‌కు యాత్ర చేయనున్నట్లు ఆయన తెలిపారు. బిసిల కులగణన విషయంలో వెనకడుగు వస్తున్న కేంద్ర ప్రభుత్వం అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఏప్రాతిపదికన ఇచ్చారో చెప్పాలన్నారు. ఒకేదేశం ఒకే విధానం అంటూ బిజెపి రెండు నాలుల ధోరణి అవలంబి స్తుందన్నారు.

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కులగణన చేయాలని డిమాండ్ చేసిన బిజెపి ఇప్పుడేమో కులగణన చేయమని చెప్పడమేంటని ప్రశ్నించారు. తమ పోరాటల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించిందని అయితే అటు రాజ్యసభ, పార్లమెంట్‌లో దానిపై ఎందుకు నిలిదీయడం లేదని ప్రశ్నించారు.

ఇటీవల కేంద్ర కులగణన చేయకుంటే తామే చేసుకుంటామని బిహార్ ప్రభుత్వం ప్రకటించిందని తెలంగాణ ప్రభుత్వం సైతం కులగణన చేస్తామని ప్రకటన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, ఎంబిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు బడేసాబ్, సదానందం, వరికుప్పల మధు, మనిమంజరి, సమత, సాయి, నాగరాజు,సాయితేజ తదితరులు పాల్గొన్నారు.


న్యూ ఫొటోలుక్: జాన్వీ కపూర్

# తెలుగులో కూడ బ్లాక్‌బస్టర్ అవుతుంది

## -మీడియా సమావేశంలో 'వారసుడు' టీం

దళపతి విజయ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీపైడిపల్లిల ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వారసుడు..విజయ్ సరసన రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రి యేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్‌వి.పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి ప్రతిష్టా త్మకంగా నిర్మించారు.. జనవరి 11నతమిళంలో విడుదలైన వారిసు అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించింది. జనవరి14న తెలుగులో వారసుడుగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వంశీపైడిపల్లి మాట్లాడుతూ, నా జీవితంలో కుటుంబానికి చాలా ప్రాధాన ఉంటుందని, ఎన్ని కష్టాల్లో కూడ మనతో తోడుగా ఉండేది మనకుటుంబమే అన్నారు.. ప్రతి కుటుంబాల్లో లోపాలు ఉంటాయని, కానీ ఉన్నది ఒకటే కుటుంబం అన్నారు. ఈ ఆలోచనతోనే కథపై వర్క్‌చేశామన్నారు. విజయ్ గారి కథ చెబితే ఒకే ఒక సిట్టింగ్‌లో ఒకే అయిపోయిన కథ ఇది అన్నారు. అయితే విజయ్‌గారితో ఈసినిమా చేస్తున్నామన్న తర్వాత టెన్షన్ మొదలైందన్నారు.. ఆయన ఇండియాలోనే బిగ్గెస్ట్ స్టార్ అన్నారు.. ఆయనకు సరిపడే విధంగా ఈ సినిమాచేయటం కోసం మంచి టీం వర్క్‌చేశామన్నారు. వారిసు సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు.. సినిమా చూసి అందరూ క్లాప్స్ కొడుతున్నారన్నారు. ఒక మంచి కథనిచెబితే ప్రేక్షకులు ఎంత గొప్పగా ఆదరిస్తారో వారసుడు మురోసారి నిరూపించిందన్నారు.. ఈ సంక్రాంతికి వారసుడు సంక్రాంతి సెలబ్రేట్ అవుతుందని నమ్మకం ఉందన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ఈసినిమాపై మాకు నమ్మకం ఉందనానరు. సినిమా బావుందనే నమ్మకం ఉన్నపుడు భయపడాల్సిన అవసరం లేదన్నారు.



క్లైమాక్స్ పూర్తవ్వగానే వంశీని హగ్ చేసుకున్నా అన్నారు. కష్టాలు మర్చిపోయాం అన్నారు. ఈసినిమా కోసం అందరం కష్టపడ్డా మన్నారు.. వంశీ ప్రతిసినిమాను కొత్తగా చెప్పాలనే తపన ఉన్న దర్శకుడు అన్నారు.. ఈసినిమా కోసం దాదాపు ఏడున్నరేళ్లు ప్రయాణించా అన్నారు. తమన్‌మాట్లాడుతూ, చాలా బిగ్ కాన్వాస్‌లో చేసిన సినిమా అన్నారు. జయసుధగారిలో మా అమ్మను చూశానని అన్నారు. అందుకే అమ్మ పాట అంత ఈజీగా రావటం జరిగిందన్నారు.. జయసుధగారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో శరత్‌కుమార్, జయసుధ, శ్రీకాంత్, శ్యామ్, హరి, డైలాగ్ రైటర్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

# ఈ విషయంలో చాలా గర్వంగా ఉంది

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలోపూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. చిరంజీవి సరసనశృతిహాసన్‌హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలోనిర్మిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే వాల్తేరు వీరయ్య ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.**

**ఒకవైపు జై చిరంజీవి, మరోవైపు జైబాలయ్య అంటున్నారు? ఏమైనా ఒత్తిడి ఉందా?**

ఎలాంటి ఒత్తిడి లేదండి.. కథ ప్రకారమే మ్యూజిక్ చేస్తాం.. పైగా వాల్తేరు వీరయ్య , వీరసింహారెడ్డి చిత్రాలను నిర్మించి మా నిర్మాతలే.. రెండు సినిమాలు మావే.. ఈ విషయంలో చాలా గర్వంగాఉంది.. రెండు సినిమాలు అద్భుతంగా ఆడాలి

**వాల్తేరు వీరయ్యలోమ్యూజిక్ పరంగా కొత్తగాచేసే అవకాశం దొరికిందా?**

పూనకాలు లోడింగ్ పాట చూసే ఉంటారు.. బూరలాంటి వాయిద్యంతోఆ ట్యూన్‌ను కంపోజ్ చేయటం జరిగింది.. చిరంజీవిగారికి చాలా నచ్చింది. అదంగొట్టావ్ అబ్బాయ్ .. అన్నారు. నేను కంపోజ్ చేసిన ట్యూన్ ఒక ఎత్తు అయితే మెగాస్టార్ గారు ఆయన డ్యాన్సులతో పాటను మరోస్థాయికి తీసుకెళ్లారు.. బాస్ పార్టీ యూత్‌కు కనెక్ట్ అయ్యేలా చేశాం.. బాస్‌ని చాలా రోజుల తర్వాత పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌లో చూస్తున్నాం.. ఎక్కడా తగ్గకూడదని ప్రతి పాట విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం..

**వాల్తేరు వీరయ్యలోఎలాంటి ఎలిమెట్స్ ఇవ్వబోతున్నారు?**

ఈచిత్రం గురించి చెప్పాలంటే ముందు దర్శకుడు బాబీ గురించి చెప్పాలి.. బాబీతో నాకు చాలా అనుబంధం ఉంది. వాల్తేరు వీరయ్యలో అని్న పాటలు హిట్ కావటానికి కారణం బాబీగారు చెప్పిన సబ్జెక్టు.. నాపై పెట్టుకున్న నమ్మకం. అన్నిటికిమించి బాస్ మా ఇద్దరిపై పెట్టుకున్న నమ్మకం.. ఈసినిమాతో మెగాస్టార్‌తో సినిమా చేయాలనే బాబీ డ్రీమ్ నెరవేరటం చాలా ఆనందంగా ఉంది.. ఇందులో మాస మహారాజా రవితేజ గారిని తీసుకురావటం బాబీ వల్లే సాధ్యమైది.. ఇందులో రవితేజగారిది కీలకపాత్ర.. సినిమా చూసి చిరంజీవిగారితో ఒకే ఒకమాట చెపాప.. నవ్విస్తూ ఏడిపించారు.. ఏడిపిస్తూ నవి ్వంచారు.. అనిచెప్పా.. ఆయన కాసేపు మౌనంగా ఉండి ఎంత బాగా చెప్పావ్ మై బాయ్ అన్నారు. ఇందులో కంటతడితో నవ్వుతూ క్లాప్స్ కొట్టే సీన్స్ చాలా ఉంటాయి.. బాబీ చాలా అద్భుతంగాతీర్చిదిద్దారు.. రవితేజ, చిరంజీవి గారి సీన్స్‌కు క్లాప్స్ మామూలుగా ఉండవు... మాస్ యుఫోరియా మామూలుగాఉండదు.. బాస్‌ని మంనెలా అయితే చూస్తే పెరిగామో, ఆ ఎలిమెంట్స్ అనీన ఉంటూ వాటితోపాటు కొన్నికొత్త ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి.. కామెడీ, డ్యాన్స్, ఫైట్స్, అన్నీ కుమ్మేశారు.

**ఈ సినిమాలో మీకు సవాల్‌గా అన్పించిన పాట?**

ప్రతి సినిమా సవాల్‌గానే ఉంటుంది. నేను పెద్ద ఒత్తిడిపెట్టను.. చాలా సరదాగా చేసాతను.. నేను బాస్‌ని చూస్తూపెరిగాను.. ఆయన్నిచూడగానే ఒక ఎనర్జీ వస్తుంది.. ఇందులో నువ్వు శ్రీదేవి పాట ఆయన స్క్రీన్‌పై ఎలా చేస్తారో ముందే ఊహించేసి కంపోజ్ చేసి బాబీకిచూపించా... అలాగే పూనకాలు పాట కూడ అంతే ..రవితేజగారు చిరంజీవిగారు కన్పిస్తే ఎంత సందడిగా ఉంటుందో ఆ ఎనర్జీ పాటలో ఇచ్చేశాం.. శేఖర్ మాస్టర్ గారికి కూడ థాంక్స్ చెప్పాలి.. నేను, బాబీ,శేఖర్ ఎలాంటి ఈగోలు లేకుండా పనిచేస్తాం... ఈ మధ్య కాలంలో శేఖర్ కంపోజ్ చేసిన సిగ్నేచర్ స్టెప్స్ ఎక్కువగా హిట్స్ కావటం చాలా ఆనందంగా ఉంది.



# ఏటీఎం ..క్రెడిట్ అంతా దర్శకుడికే దక్కాలి: హరీశ్ శంకర్

టాలీవుడ్‌లో స్టార్ ఫిల్మ్ డైరెక్టర్ హరీశ్‌శంకర్‌కు సెపరేట్ గుర్తింపుఉంది.. సినిమాలను డైరెక్టు చేయటంతోపాటు ఆయన తన రూట్‌నుమార్చారు.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి సిద్ధమయ్యారు.అందులో భాగంగా ప్రముఖ ఓటిటి సంస్థ జీ5తో కలిశారు. శంకర్ ఆయనకు సపోర్ట్‌గా టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడ జాయిన్ అయా ్యరు. వీరిద్దరూ కలిసి ఏటీఎం అనేవెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. బిగ్ బాస్ విన్నర్ వీజే సన్నీ, కృష్ణ,రవిరాజ్ , రాయల్‌శ్రీ, దివి తదితరులు కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సి.చంద్రమోహన్ దర్శకత్వం



వహించారు.. జనవరి 20న రాబోతున్న ఈ ఏటిఎం ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ ట్రైలర్ రిలీజ్ కార్యక్రమంలో దర్శకుడు చంద్రమోహన్ మాట్లాడారు.. ఈ కథను నాకు ఇచ్చి చేయని చెప్పిన హరీష్‌శంకర్‌గారికి థాంక్స్ అన్నారు. దిల్‌రాజుగారి ప్రొడక్షన్‌లో సినిమా చేయాలని ఎంతో మది కలలు కంటారని, నాకు ఈ ప్రాజెక్టుతోఅవకాశం దొరికిందన్నారు. నా టీం ఎంతో సహకరించిం దన్నారు. మాస్ వైబ్ అనేది మ్యూజిక్ ఆర్‌ఆర్‌తో అర్థమవుతుందనానరు.. సుబ్బరాజుగారి పాత్ర , షఫీగారి పాత్ర చాలా బాగుంటుందన్నారు. జీ5 టీంకు థాంక్స్ అన్నారు. అంతా కలిసి కష్టపడినందుకే ఈ ప్రాజెక్టు ఇంత బాగా వచ్చిందన్నారు. హరీశ్ శంకర్‌గారు మా వెనకాల ఉన్నారనే ధైర్యంతోనే ముందుకు వెళ్లామని అన్నారు.. నిర్మాతహన్షిత మాట్లాడూత, హరీష్ శంకర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లాంటి వారన్నారు. ఆయన ఆలోచనల్లోంచే ఈ ఏటీఎం కథ పుట్టిందన్నారు.. దర్శకుడుచాలా బాగా తెరకెక్కించారన్నారు. నటీనటులంతా కూడ చక్కగా నటించారన్నారు. నిర్మాత హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, ఏటీఎం ప్రాజెక్టు హరీష్ శంకర్ అన్న వల్లే మొదలైందన్నారు. దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, కరోనాకంటే ముందు ఈ కథను రాసుకున్నట్టు తెలిపారు. కరోనాలో ఇంకా డెవలప్ చేశామన్నారు.. ఓటిటిలకు రాస్తే క్రియేటివ్ లిబర్టీ ఉంటుందని , మంచి కంటెంట్‌ను జనాలముందుకు తీసుకురావటానికి ఫైనాన్షియల్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, తర్వాత నాకు అన్పించిందన్నారు. ఏటిఎంసినిమాకు ప్రశంసలు వస్తే అవన్నీ దర్శకుడు చంద్రమోహన్‌కు మాత్రమే దక్కాలన్నారు.. సినిమాను అద్భుతంగా తీశారన్నారు.. బడ్జెట్ విషయంలోసహకరించిన జీ5టీంకు థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో జీ5 కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ దేశ సాయితేజ్, హీరో సన్నీ, ప్రశాంత్ ఆర్ విహారి, దివి, షఫీ ,సుబ్బరాజు తదితరులు మాట్లాడారు.




# రామ్‌చరణ్‌చే 'అహింస' ట్రైలర్

యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లను రూపొందంచటంలో స్పెషలిస్టు అయిన దర్శకుడు తేజ,,. అభిరామ్, తొలిచిత్రంగా తెరకెక్కుతున్న అహింస చిత్రంతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ముందుగా విడుదల చేసిన ఈసినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా అహింస ట్రైలర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ లాంచ్ చేసి టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ట్రైలర్ సూచించి నట్టుగా అహింస టిపికల్ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కాదు. ఈచిత్రం లో ఆహ్లాదకరమైన ప్రేమకథ ఉన్నప్పటికీ అనిన వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయన్నారు. ట్రైలర్ సినిమాలోని విభిన్నకోణాలను ప్రజెంట్ చేసింది... అభిరామ్‌ను క్రిమినల్ కేసులో అరెస్టు చేయటం, హీరోను కొందరు క్రిమినల్స్ వెంబడించటంతో క్రైమ్ థ్రిల్లర్ మొదలవుతుంది.. ఒక ప్రముఖ క్రిమినల్ లాయర్ అభిరామ్ కేసును టేకప్ చేయటానికి నిరాకరించటంతో అభిరామ్‌ను కాపాడటానికి యంగ్ లాయర్‌సదా వస్తుంది. ట్రైలర్ విలేజ్‌లో అభిరామ్, మరదలు గీతికల అందమైన ప్రేమకథను కూడచూపిస్తుంది.. తన కష్టాలు నుంచి బయటపడటానికి శ్రీకృష్ణుని మార్గాన్ని అవలంభిస్తాడు అభిరామ్..ట్రైలర్‌ను పరిశీలిస్తే దర్శకుడు తేజ విభిన్నమైనకథాంశంతో ముందుకు వచ్చాడని స్పష్టంగా తెలుస్తోంది.. ఈచిత్రం క్రైమ్ అంశాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా ఉటుందని తెలుస్తోంది. అభిరామ్ చాలా షేడ్స్‌తో కూడిన ఇంటెన్స్ క్యారెక్టర్‌లోఅద్భుతంగా కని ్పంచాడు.. ఇందులో గీతిక అతని ప్రేయసిగా ఆకట్టు కుంది.. సదా లాయర్‌గా కీలకపాత్రలో కన్పించింది.. ఆర్పీపట్నాయక్ అద్భుతమైన సంగీతం అందించారు.. త్వరలోనే ఈచిత్రాన్ని థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్‌చేస్తున్నారు.



# సెన్సార్ పూర్తిచేసుకున్న 'దేశం కోసం భగత్‌సింగ్'



తెలుగు సినీ చరిత్రలోఎవరూ ఇంతవరకు చేయనటువంటి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల చరిత్రను ఆధారంగా తీసుకుని అద్భుతంగా తెర కెక్కించిన చిత్రం దేశం కోసం భగత్ సింగ్.. గతంలో అన్నలరాజ్యం, నాగమ నాయుడు, రాఘవేం ద్ర మహాత్మ్యం వంటిచిత్రాలను నిర్మించిన నాగలక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత రవీంద్ర గోపాల దేశం కోసం భగత్‌సింగ్ చిత్రాన్ని నిర్మించారు.. రవీంద్ర.జి. ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తూ ఈచిత్రాన్ని నిర్మించారు.. దేశభక్తి నేపథ్యంలో నిర్మించిన ఈచిత్రంలో రవీంద్ర గోపాల, రాఘవ, మనోహర్ ప్రధానపాత్రలో నటించారు.. సూర్య, జీవా, ప్రసాద్‌బాబు, అశోక్‌కుమార్, సుధ నటించారు.. మిగిలిన తారాగణం పాతకొత్త నటీనటుల కలయికలతో నిర్మించారు..

# కుటుంబ కథాచిత్రంగా.. 'కళ్యాణం కమనీయం'



యువహీరో సంతోష్ శోభన్, కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం... ఈచిత్రాన్నియూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన కథనాలతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించారు. జనవరి 14న ఈచిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానుంది... కంటెంట్ ఉనన మూవీ. సకుటుంబంగా థియేటర్‌కు వెళ్లి ఎంజాయ్ చేసే మూవీగాటాక్ రావటంతో పాటు విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి..ఈసందర్భగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు . హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, దర్శకుడికి, హీరోయిన్ ప్రియకి తెలుగులో ఇదే మొదటి సినిమా అన్నారు. ఎలాంటి కోవిడ్ నియమాలు లేని సంక్రాంతికి ఈసినిమా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు . పెద్దస్టార్లసినిమాలతో కూడ సంక్రాంతికి మళ్లీ ఒక కళ వచ్చిందన్నారు. వారి సినిమాలతో పాటు మా సినిమాకు కూడ ఈ అవకాశం రావటం చాలా అదృ ష్టంగా భావిస్తున్నానని అన్నారు. యూవీ క్రియేషన్స్ అనే ది నా ఫ్యామిలీ అన్నారు. వాళ్లెపుడూ నాకు వెన్నుదన్నుగా ఉంటారన్నారు.. వంశీ, విక్కీ, అజయ్ అన్న థాంక్స్ అన్నారు. నాకు దర్శకుడు అంటే దేవుడితో సమానం అన్నారు. ఇప్పటి వరకు చేసిన సినిమాలు కంటే ఇది చాలా కొత్తగా ఉంటుందన్నారు. ఈసినిమాకు ఎంత క్రెడిట్ వచ్చినా అది మొత్తం అనిల్‌కే దక్కాలి అన్నారు.. ప్రియా చాలాబాగా చేసింద న్నారు.. తను చేసిన పాత్ర అంత ఈజీ కాదని అన్నారు. కానీ అద్భుతంగా చేసిందన్నారు.. ప్రతి పాట కథను ముందకు తీసుకెళ్లేదిగా ఉంటుందన్నారు. హీరోయిన్ ప్రియ భవానీ శంకర్ మాట్లాడుతూ, ఇది తెలుగులోనా మొదటి సినిమా అన్నారు. చాలా ఎక్సయింటింగ్‌గా ఉందని అన్నారు. అలాగే భయంగానూ ఉందన్నారు. ఈసారి తెలుగులో మాట్లాడటానికి ట్రై చేస్తానని అన్నారు.. నటుదు దేవి ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చినందుకు అనిల్‌కు, మేకర్స్‌కు చాలా థాంక్స్ అన్నారు.



# ఈ తరానికి విలువల పరిచయం..

వీధి కన్నెరగని ఇల్లాలావిడ. ఓ వ్యాపకంగా.. ఈ తరానికి కొన్ని విలువలు పరిచయం చేద్దామని యూట్యూబ్‌లోకి వచ్చారు. తన అనుభవాలనే వీడియోలుగా మలిచారు. అవి ఆవిడను 30 లక్షల మందికి చేరువ చేసింది. ఆవిడే..చిన్నూ ఆంటీ వుఫ్ భ్రమరాంబ ఆ ఆంటీ ప్రయాణాన్ని గూర్చి తెలుసుకుందాం.

ఇల్లు, కుక్క పిల్లలు, మొక్కల పెంపకం.. ఇదే నాలోకం. ఏ సందేహమొచ్చినా యూట్యూబ్‌లో వెదికేస్తా. అలా దానికి చేరువయ్యా. నా అసలు పేరు విజయలక్ష్మి. మాది అనంతపురం. మావారు జిఎ రామచంద్ర కష్ణదేవరాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేశారు. ఆయనది ఉమ్మడి కుటుంబం. నేనే పెద్ద కోడల్ని. బాధ్యతలతో తీరికుండేదికాదు. కనీసం టివి ఎరుగనంటే నమ్ముతారా? ఇంటి పని, కాలక్షేపానికి ఫోన్‌లో పాటలు. ఇదే నాలోకం. మావారు 2018లో చనిపోయారు. అది నాకో పెద్ద దెబ్బ. పిల్లలు మౌనిక, రఘువినోద్.. ఇద్దరూ సాఫ్ట్‌వేరే ఉద్యోగాలతో బిజీ. యూట్యూబ్‌లో వంటలు, మొక్కల పెంపకం చూడటం, వాటిని ప్రయత్నించడం చూసి.. పిల్లలు 'నువ్వే ఛానెల్ పెట్టొచ్చుగా' అన్నారు. నిజానికి 2015లోనే ఖాతా తెరిచా. నా వంటల వీడియోలనూ పెట్టేదాన్ని. అయితే అవి నాకు మాత్రమే కనిపించేలా పోస్ట్ చేశా. పిల్లల ప్రోత్సాహంతో కొన్ని రాయలసీమ రుచుల వీడియోలు చేశా. ఎడిటింగ్ క్యాప్షన్ పెట్టడం వంటివన్నీ మా అమ్మాయి చూసుకుంటుంది.

**నా అనుభవాలే..** 'వంటలే కాదు, నీ అనుభవాలనీ పంచుకోవచ్చు' అంది మౌనిక ఓసారి. ఇప్పుడు అమ్మమ్మలు, నానమ్మల దగ్గర పిల్లలు పెరగడం అరుదు. వాళ్లకి కుటుంబ ప్రేమలు, విలువలు నేర్పాలనుకున్నా. ఉదాహరణలతో చెప్పొచ్చని అమ్మా-కొడుకు, నానమ్మ-మనవడు, మనవరాలు.. సిరీస్‌లు ప్రారంభించాను. ఇవన్నీ నా జీవితానుభవాలు, ఎదుర్కొన్న ఇబ్బందులే.. కాకపోతే సందేశాన్నీ జోడిస్తున్నా. కొద్దిరోజుల్లోనే మంచి స్పందన వచ్చింది. రెండు నెలల్లోనే 10 లక్షల మంది అనుసరించారు. అందరూ పెద్దమ్మ. అమ్మ, ఆంటీ, అమ్మమ్మ.. అంటూ బోలెడు మెసేజ్‌లు పెట్టేవారు. మొదటిరోజు కెమెరా ముందుకు రావడానికే భయపడ్డా. అలాంటిది లక్షలమంది ఇంట్లోని వ్యక్తిలా చూస్తోంటే చాలా సంతోషమేసింది. బయటికి వెళితే గుర్తుపట్టడం, సెల్ఫీలు అడగడం చేసేవారు. ఇది ఒకవైపే! 'హాయిగా ఇంట్లో ఉండొచ్చుగా.. ఈ వయసులో ఇవన్నీ అవసరమా' అని చాలా మంది చాలా మాటలనేవారు. ' నీ బాధను ఎవరూ పంచుకో లేరు. దాన్నుంచి బయటపడటానికి నువ్వే ప్రయత్నించాలి. అందుకు ఇదో మార్గం! కాబట్టి, నీకు నచ్చింది చేయమన్నరు పిల్లల, ఆప్తుల ప్రోత్సాహంతో కోలుకున్నా.

**సాయం కూడా....** అంశాల ఎంపికలో మా అమ్మాయి సలహా తీసుకుంటా. సంభాషణలు, ఎంతమంది ఉండాలి. ఆన్నవన్నీ నేనే చూసుకుంటా. ఒకసారి బాగుంది అనుకున్నాకే రికార్డు మొదలుపెడతాం. వీడియో అమ్మాయి తీస్తుంది. తను లేనప్పుడు వీడియోగ్రాఫర్ తీస్తాడు. ఇప్పటి వరకూ 400 వీడియోలు చేశా. 32 లక్షల మందికిపైగా అనుసరిస్తున్నారు. వీక్షణలు 260 కోట్లకు పైమాటే! సిల్వర్, గోల్డ్ ప్లే బటన్‌లూ అందుకున్నా. మావారికి సేవా గుణమెక్కువ. ఎవరికి సాయం కావాలన్నా ముందుండేవారు. ఏటా ఒక పేద విద్యార్థికైనా ఫీజు కట్టేవారు. అలా చదివి, ఉన్నతస్థాయిలో ఉన్నవాళ్లెందరో. ఈ వీడియోలు నాదైన శైలిలో నేను చేస్తున్న సేవ అనుకుంటా. ఇంకా అనాథ, వృద్ధాశ్రమాలు, అంధుల పాఠశాలలకూ ఆర్థికసాయం చేయడం ప్రారంభించా. నా ఛానెల్ పేరు 'చిన్నూ6542' రహస్యమేంటని చాలామంది అడుగుతుంటారు. అది నా ప్రపంచం. చిన్నూ నా కుక్కపిల్ల. ఆ సంఖ్య మావారి ఫోన్‌నంబరు అంకెలు, పిల్లల పుట్టినరోజులు. చాలా మంది ఆడవాళ్ల జీవితం ఇంట్లోనే గడిచిపోతుంది. కాస్త విశ్రాంతి దొరికాక ఏదైనా ప్రయత్నిద్దామంటే వెనక్కిలాగే వారే ఎక్కువ. మీకు ఏదైనా చేయాలనిపించిందా.. 'వయసు' పేరుతో ఆగిపోవద్దు. అదొక సంఖ్యే.



**చెలి చిట్కా** గులాబ్‌జామూన్‌పాకం మిగిలిపే అందులో కాసిన బ్రెడ్డు ముక్కలు వేయండి. పాకం వృథా కాదు.. కొత్త వంటకం రెడీ!

# 28వ పాశురం

కఱవైగళ్‌పిన్ శెన్రు కానమ్ శేర్న్దుణ్బోమ్,
అఱివొన్రుమిల్లాత అయ్‌క్కులత్తు, ఉన్తన్నై,
ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడైయోమ్.
కుఱైవొన్రు మిల్లాద గోవిన్దా! ఉన్దన్నోడు
ఉఱైవోచ్చు నమక్కు ఇంగు ఒళిక్కఒళియాదు,
అఱియాద పిళ్ళైగళోం అన్బినాల్, ఉన్నదన్నై
శిఱుపేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే.
ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో రెమ్బావాయ్



## తిరుప్పావై

**భావం:** పశువులను అడవిలోనికి తీసెకెళ్లి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకుల ములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకో జాలము. ఓ గోవిం దా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్న చిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోప గించుకోకు, లోక మర్యాద తెలియన పిల్లల ము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ని అడుగుతున్నారు.

**ఫలం :** అరిషడ్వర్గాలు నశించడం'

# శీతాకాలంలో ఆధునిక ఊలు డిజైన్లు

చలిని తట్టుకోవడానికి స్వెటర్ ఎంపిక సాధారణంగా ఉండాలని కోరుకోవడ లేదు నేటి నవతరం. వాటి రంగులు, డిజైన్లు.. ఆధునిక హంగులతో పోటీపడాలనుకుంటున్నారు. యాంకిల్ లెంగ్‌లో హుషారెత్తించాలనుకుంటున్నారు. సీతాకోకరెక్కలను ఒంటికి చుట్టేసుకున్నట్టు.. బబుల్ స్లీవ్స్‌తో 'భలే' అనిపించానుకుంటున్నారు. అందుకు తగినట్టే.. ఈ శీతకాలాన్ని శత హోయలుపోయేలా ఊలుదారాల అల్లికలను తమదైన సృజనతో మెరిపించాలని పోటీపడుతున్నారు డిజైనర్లు.














# ముత్యాల ముగ్గు



చాపాకు ఇందుసాయి
తడ, సూళ్ళూరుపేట
నెల్లూరు జిల్ల



12 చుక్కలు
2 వరుసలు
2 వరకు
సరి చుక్కలు


21 చుక్కలు
11 వచ్చేవరకు
మధ్య చుక్కలు





అడపాల మహాలక్ష్మి
టాటానగర్
బెంగుళూరు





నాగలక్ష్మీ
జగతిపురం,
ఎన్‌టిఆర్ జిల్లా

21 చుక్కలు
11 వచ్చు వరకు
మధ్య చుక్కలు

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్ రోడ్,లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500080.మెయిల్ : cheli@vaartha.com

# పూతరేకులు



**కావలసిన పదార్థాలు :** చక్కెర - కేజి, సగ్గుబియ్యం - ముప్పావు కేజి , జీడిపప్పు-పావుకేజీ, ఏలకులు-50 గ్రా , నెయ్యి-100గ్రా


**తయారీ :** పూతరేకుల కోసం రేకులను తయారు చేసుకోవడం కొంచెం కష్టమే. ఇందుకు ప్రత్యేకమైన కుండ కావాలి.

- సగ్గు బియ్యాన్ని చిక్కటి గంజి చేసుకోవాలి. ఒక గట్టి కాటన్ క్లాత్‌ను పలుచగా కట్ చేయాలి.
- కుండను మంట మీద బోర్లించి వేడెక్కిన తరువాత క్లాత్‌ను సగ్గుబియ్యం గంజిలో ముంచి వేడెక్కిన కుండ మీద పరచాలి.
- గంజి కుండకు అంటుకుని వేడికి పలుచని పొరలాగా వస్తుంది.
- ఆ పొర విరిగిపోకుండా అట్టకాడతో జాగ్రత్తగా తీయాలి.
- ఎన్ని రేకులు కావాలంటే అన్నింటికీ ఇదే పద్ధతి.
- రేకు ఏ సైజులో కావాలంటే క్లాత్‌ను ఆ సైజులో కట్ చేసుకోవాలి.
- చక్కె, జీడిపప్పు, ఏలకులను పొడి చేసి కలుపుకోవాలి.
- ఇప్పుడు రెండు ఒక రేకు తీసుకుని నెయ్యిరాసి చక్కెర, జీడిపప్పు, మిశ్రమాన్ని పలుచగా చల్లి పైన మరొక రేకు వేసి మడత వేయాలి.
- తెల్లగా నోరూరించే పూతరేకు రెడీ.
- ఇవి పదిహేను రోజుల వరకు తాజాగా ఉంటాయి.
- ఎక్కువ మోతాదులో రేకులను తయారు చేసుకుని ఎప్పుడు కావాలంటే అప్పు చక్కెర మిశ్రమాన్ని వేసి పూతరేకులను చేసుకోవచ్చు.
- అలాగే చక్కెర బదులు బెల్లం పొడి, ఖర్జూరాల పొడితో కూడా పూతరేకులు చేసుకోవచ్చు.
- జీడిపప్పుతో పాటు బాదం పలుకులు కూడా వాడవచ్చు. ❑

# తేగలలో పోషకాలు పుష్కలం

ఈ కాలంలో విరివిగా దొరికే తేగలను ఇష్టపడని వారుండరు. ఎలాంటి రసాయ నాలూ, ఎరువులూ వాడ కుండానే మొలకెత్తె ఇవి రుచిలో అమోఘం. ఇందులో పోషకాలూ పుష్కలం.

◆ తేగల్లో పొటాషియం, విటమిన్ బి1, బి2, బి3, విటమిన్ సి ఉంటాయి. పీచు, క్యాల్షియం, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలూ లభిస్తాయి. పోషకాహార లేమితో బాధ పడేవారు రోజూ కనీసం ఒక తేగ అయినా తింటే సరి. అలానే వీటిల్లో ఉండే పీచు. జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చేస్తుంది. పెద్దపేగుల్లో మలినాలు చేరకుండా, టాక్సిన్లలను తొలగిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికీ మంచి ఆహారం.



◆ ఎదిగే పిల్లలు తేగల్ని తింటే.. ఇందులోని క్యాల్షియం ఎముక దృఢత్వాన్ని పెంచుతుంది. మహిళల్లో ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకుంటుంది.

◆ తేగలోని యాంటీ ఆక్సిడెంట్లు.. తెల్ల రక్తకణాలను పెంచుతాయి. వ్యాధి నిరోధశక్తిని మెరుగుపరుస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె జబ్బులను దూరం చేస్తాయి.❑

# అందాల పూబంతి

- బంతి రేకల్ని శుభ్రంగా కడిగి నీళ్లల్లో వేసి మరిగించాలి. దానికి కాస్త తేనె కలిపి అందులో ముంచిన దూదితో ముఖాన్ని శుభ్రం చేయాలి. ఇలా రోజూ బయటికి వెళ్లిచ్చాక, మేకప్‌కి ముందూ చేస్తుంటే.. చర్మం శుభ్రపడుతుంది. ఈ మిశ్రమం మంచి టోనర్‌గానూ పనిచేస్తుంది.
- బంతి పూలను నీళ్లలో మరగనివ్వాలి. అవి కొద్దిగా అయ్యాక అందులో కాస్త గులాబీ నీరు, నిమ్మరసం చేర్చి ముఖం కడుక్కోండి. ఇది చర్మంపై టాన్‌ని తొలగిస్తుంది. నిర్జీవంగా మారిన చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది.
- బంతి పువ్వులో ఉండే గ్లైకో ప్రొటీన్, న్యూక్లియో ప్రొటీన్ అనే పదార్థాలు.. చర్మ కణాల పునరుత్పత్తికి సాయం చేస్తాయి. ఇవి మొటిమల్నీ తగ్గిస్తాయి. పావు కప్పు బొప్పాయి గుజ్జులో రెండు చెంచాల బంతి పూల ముద్దని కలిపి.. ముఖానికి రాయాలి. ఇలా వారానికోసారైనా చేస్తుంటే మేలు.



- జుట్టుకి తగిన పోషణ అందాలంటే! ఓ పది బంతిపూలను రేకలుగా విడదీసి, ముద్దగా నూరి, రెండు చెంచాల కలబంద గుజ్జు, కాస్త పెరుగూ కలిపి తలకు ప్యాక్‌లా వేయాలి. ఈ మిశ్రమాన్ని ఓ అరగంట ఉంచాక తక్కువ గాఢత ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. జుట్టు నిగనిగలాడుతుంది. ❑



## ఆఫ్ఘాన్‌తో వన్డేసిరీస్ రద్దుచేసుకున్న ఆసీస్!

**సిడ్నీ:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరగాలిసిన వన్డేసిరీస్‌ను ఆస్ట్రేలియా రద్దుచేసుకుంది. మార్చిలో భారతపర్యటన అనంతరం ఆసీస్‌నేరుగాయుఎఇ వెళ్లి ఆఫ్ఘన్‌తో మూడు వన్డే సిరీస్‌ను ఆడాల్సి ఉంది. అయితే ఆఫ్ఘన్ తాలిబన్‌ప్రభుత్వం అక్కడి మహిళలకు కఠిన ఆంక్షలు విధించడంపై నిరసన తెలియజేసేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఆస్ట్రేలియా ప్రభుత్వం అనుమతితోనే సిఎ ఇలాంటిప్రకటనచేసింది. ఇటీవల తాలిబన్లు ఆఫ్ఘన్‌లోని మహిళలు, ఆడపిల్లలపై విధించిన కఠిన ఆంక్షలకు వ్యతిరేకంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈనిర్ణయం తీసుకుంది. విద్య ఉద్యోగాల్లో మహిళల సామర్థ్యానికి తగినట్లు అవకాశాలు కల్పించడంలో తాలిబన్లు విఫలం అయ్యారని, ఆఫ్ఘన్‌సహా ప్రపంచవ్యాప్తంగా పురుషులతోసమానంగా మహిళలు క్రీడల్లో ఎదిగేందుకు మద్దతుగా నిలవాలని సిఎ నిర్ణయంచింది. ఈక్రమంలో ఆఫ్ఘన్‌క్రికెట్‌బోర్డుతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటాని, ఆదేశంలో మహిళలు, చిన్నారుల పరిస్థితులు మెరుగయ్యేందుకు అండగా నిలుస్తాం అని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది.

## తొలిరౌండ్‌లోనే ఓటమి!



**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్‌లో భారత్ ఫాన్స్‌కు షాక్ తగిలింది. భారత స్టార్ షట్లర్ పివిసింధు తొలిరౌండ్‌లోనేఓటమి పాలయింది. ఈ ఓటమితో ఆమె తొలిరౌండ్‌లోనే ఇంటిదారిపట్టింది. ఎన్నో అంచనాలతో బరిలో దిగిన సింధు ఇలా ఓడిపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఇదే టోర్నీలో భారత క్రీడాకారులు హెచ్‌ఎస్ ప్రణయ్ సాత్విక్‌జోడీ ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల సింగిల్స్ విభాగంలో సింధుపోటీపడింది. ఆరోసీడ్ అయిన సింధుస్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో 12:21, 21:10, 15:21తో ఓడిన సింధు ఇంటిదారిపట్టింది. ఇంతకుముందు కామన్వెల్త్‌క్రీడల సమయంలో సింధు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగా కొన్నినెలలపాటు విశ్రాంతితీసుకున్న ఆమె మలేసియా ఓపెన్‌లో తొలిసారి బరిలో దిగింది. ఈ టోర్నీలో తను ఆడిన తొలిమ్యాచ్‌లోనే ఓటమి పాలవడం గమనార్హం. తొలి మ్యాచ్ ఓటమి అయినా రెండోగేమ్‌లో అద్భుతంగా ఆడిప్రత్యర్థికి ధీటుగా బదులిచ్చింది. కానీ నిర్ణయాత్మక మూడోగేమ్‌లో మారిన్‌జోరుపెంచడంతో సింధు వెనకడుగు వేయాల్సివచ్చింది. సింధుతోపాటు మరో భారత క్రీడాకారిణి మాళవిక భన్సోడ్‌కూడా ఓటమి చవిచూసింది. కొరియాకు చెందిన అన్‌సియంగ్‌చేతిలో 9:21, 13:21తో వరుసగేమ్స్ కోల్పోయి ఓడిపోయింది.పురుషుల సింగిల్స్‌లో ఇద్దరుభారత ఆటగాళ్లమధ్య జరిగిన మ్యాచ్‌లో 22:24, 21:12, 21:18 తేడాతో ఏడోసీడ్ లక్ష్యసేన్‌నుప్రణయ్ ఓడించాడు. డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టి జోడీ కొరియాకు చెందిన చోయ్‌సోల్‌గ్యూకిమ్‌వోన్‌హోపై 21:16, 21:13తో ఘనవిజయం సాధించింది.

## రెండోవన్డేలో చెలరేగిన సిరాజ్

**కోల్‌కత్తా:** ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన శ్రీలంకతో జరిగిన వన్డేలో టీమిండియా పేసర్ మహ్మద్‌సిరాజ్ అదరగొట్టాడు. మ్యాచ్‌లో 5.4 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 30 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఈ మ్యాచ్‌లో లంక ఓపెనర్ అవిష్క ఫెర్నాండోను సిరాజ్ ఒక సంచలన బంతితో పెవిలియన్‌కు పంపించాడు.ఫెర్నాండోను సిరాజ్ అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఎలంక ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్‌వేసిన చివరి బంతిని ఫెర్నాండో కవర్‌డ్రైవ్‌షాట్ ఆడే ప్రయత్నంచేయగా బంతి స్వింగ్ అయి మిడిల్‌స్టంప్‌ను గిరాటేసింది. దీనితో అవిష్కఫెర్నాండో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. ఇందుకు సంబంధించిన విడియోప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఇక టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక భారత బౌలర్లు చెలరేగిపోవడంతో 215 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్, సిరాజ్ చెరోమూడు వికెట్లతో లంక పతనాన్ని శాసించగా ఉమ్రాన్‌మాలిక్ రెండు అక్షర్ ఒక వికెట్‌సాధించారు.

# శ్రీలంకతో వన్డేసిరీస్ భారత్ కైవసం

## నాలుగు వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి




**కోల్‌కత్తా:** నగరంలోని ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన రెండో వన్డేలో భారత్ శ్రీలంకజట్టుపై నాలుగు వికెట్ల తేడాతో 40 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. శ్రీలంక నిర్దేశించిన 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు గట్టిపట్టుదలతో ఆడింది. తొలివన్డేలో రెచ్చిపోయిన భారత బ్యాటర్లు రెండో వన్డేలోమాత్రం కాస్త నెమ్మదించారు. పిచ్‌కూడా స్లోగా ఉండటంతో లంక బౌలర్లక్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ భారత్‌పై ఒత్తిడిపెంచారు. అయినాకూడా 43.2 ఓవర్లలో ఆరువికెట్లునష్టపోయి 219 పరుగులుచేసి భారత్‌నెగ్గింది. దీనితో సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతంచేసుకుంది. కెఎల్‌రాహుల్ 103 బంతుల్లో 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. హార్దిక్ పాండ్యా 53 బంతుల్లో 36 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఆయన ఖాతాలో వేసుకున్నాడు. చివరిలో అక్షర్‌పటేల్ 21 బంతుల్లో 21 పరుగులుచేసి ఒకఫోర్, ఒకసిక్స్ సాధించి వేగంచూపించాడు. స్వల్పలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు తొలి వన్డేలో తరహాలో ఈసారి బోణీ లేదు. రెండుఫోర్లు, ఒకసిక్స్‌తో 17 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఐదుఫోర్లతో 12 బంతుల్లోనే 21 పరుగులుచేసినశుభ్‌మన్‌గిల్‌తమకు లభించిన ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. తొలివన్డేసెంచరీ హీరో విరాట్‌కోహ్లీ 4 పరుగులకే విఫలం అయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 28 పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితేభారత్ ఒకదశలో 86 పరుగులకే నాలుగు వికెట్లనష్టపోయి కష్టాల్లోపడింది. ఈదశలో కెఎల్‌రాహుల్, హార్దిక్‌పాండ్యాలు జట్టును ఆదుకున్నారు. తక్కువ లక్ష్యమే కావడంతో నెమ్మదిగా బ్యాటింగ్‌చేస్తూ స్కోర్‌ను రాబట్టారు. ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించారు. హార్దిక్ పెవిలియన్‌కు చేరాడు. అనంతరం వచ్చిన అక్షర్‌పటేల్ వేగంగాపరుగులుచేసాడు. చివరిలో కుల్దీప్‌యాదవ్ పది పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రాహుల్ మ్యాచ్‌ను విక్టరీతో ముగించాడు.

తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 39.4 ఓవర్లలోనే 215 పరుగులకు ఆలౌట్ అయింది. అరంగేట్రంచేసిన శ్రీలంక ఓపెనర్ నువనిందు ఫెర్నాడో 63 బంతుల్లో 50 చేసి అర్ధసెంచరీచేసాడు. చివరిలోదునిత్ వెల్లలాగే 32 పరుగులతో ఆకట్టుకున్నాడు. గత మ్యాచ్‌లోసెంచరీ హీరో దసున్‌శనక రెండుపరుగులకే కుల్దీప్ బౌలింగ్‌లో కీన్‌బౌల్డ్ అయ్యాడు. ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లుతీసాడు. అక్షర్‌పటేల్ ఒక వికెట్‌తీసాడు. యుజువేంద్ర చాహల్‌స్థానంలో జట్టులోకి వచ్చిన కుల్దీప్‌యాదవ్ మెరుపులు మెరిపించాడు. ప్రమాదకరంగా మారిన కుశాల్ మెండిస్, నువనిందుఫెర్నాండో జోడీని విడగొట్టాడు. కుల్దీప్ బంతిని అర్థంచేసుకోలేక పోయిన కుశాల్‌మెండిస్ ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాత చరిత్ అసలంక 15, దసున్‌శనక రెండుపరుగులకే కుల్దీప్ పెవిలియన్‌కు పంపిం్చాడు. అర్ధసెంచరీచేసిన నువనిందు ఫెర్నాండోసమన్వయలోపంతో రనౌట్ అయ్యాడు. ధనంజయ డిసిల్వా అక్షర్‌పటేల్‌బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లోయర్ ఆర్డర్‌ను ఉమ్రాన్‌మాలిక్,సిరాజ్‌లు ఔట్‌చేసారు. దీనితో శ్రీలంక 215 పరుగులకే ఆలౌట్ అయింది.



## ఆపోస్టులు ఎవ్వరినీ కించపరచేందుకు కాదు!

### ఇన్‌స్టా స్టోరీపై పృథ్వీషా క్లారిటీ



**న్యూఢిల్లీ:** సోషల్‌మీడియా వేదికగా తానుచేసేపోస్టులు ఎవరినీ ఉద్దేశించి చేసినవికాదని, అవిపూర్తిగా తన వ్యక్తిగతమని టీమిండియా యువోపెనర్ పృథ్వీషా అన్నాడు. రంజీట్రోఫీలో అస్సాంపై ట్రిపుల్ సెంచరీబాది అందరిదృష్టిని ఆకర్షించిన పృథ్వీషా భారత సెలక్టర్లకు తన ఆటతో స్ట్రాంగ్ సందేశం ఇచ్చాడు. రంజీ క్రికెట్ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదుచేసినప్లేయర్‌గా నిలిచిన పృథ్వీషా ఆస్ట్రేలియాతోజరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. 2021 జులైలో టీమిండియా తరపున చివరిసారి ఆడిన పృథ్వీషా రీఎంట్రీకోసం తీవ్రంగాప్రయత్నిస్తున్నాడు. దేశవాళీ, ఐపిఎల్‌లో సత్తాచాటినా సెలక్టర్లు ఆతడిని పట్టించుకోలేదు.ద్వితీయ శ్రేణి జట్టుకు కూడా ఆతడిని ఎంపికచేయలేదు. తీవ్ర ఆగ్రహంతో పృథ్వీషా ట్విట్టర్‌వేదికగా తన అసంతృప్తి వెళ్లగక్కాఉ. ఇన్‌స్టాస్టోరీలో సాయిబాబా అంటూ చేసిన పోస్ట్ తీవ్ర చర్చనీయాంశం అయింది. న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికచేయకపోవడంపై సాయిబాబా అంతా నువ్వుచూస్తూనే ఉంటావని ఆశిస్తున్నా అని పృథ్వీషా షేర్‌చేసాడు. సెలక్టర్లనుద్దేశించే ఈపోస్ట్‌చేసాడని అప్పట్లో ప్రచారంజరిగింది. ఆపోస్ట్ ఎవరినీ ఉద్దేశించి చేసింది కాదని తాజాగా షా స్పష్టంచేసాడు. అది నాపర్సనల్ అని ఆయన పేర్కొన్నాడు. తనపై జరిగిన ట్రోలింగ్‌ను పట్టించుకోనన్నాడు.డబ్బు, పేరుప్రఖ్యాతులవల్ల నాకు తలపొగరు వచ్చిందని విమర్శించేవాళ్లుఉన్నారని, కొంతమంది తమకు ఏదితోస్తే అదే సోషల్‌మీడియాలో రాస్తారని, నిజానికి అలాంటివాళ్లు నేరుగా నన్నుకలిసి మాట్లాడేదేమీ ఉండదని కానీ పిచ్చిరాతలు రాస్తారని వాటిని పట్టించుకోనన్నాడు. మంచి ప్రదర్శన చూపించినా సెలక్టర్లుపట్టించుకోకపోతే తీవ్రంగా బాధపడతానని పృథ్వీషా వెల్లడించాడు. ఇపుడు నాదృష్టిమాత్రం రంజీమీదే ఉందని, ముంబైని విజేతగా నిలపడంల నావంతుకృషిచేయాలని పృథ్వీషా చెప్పాడు.

## పెళ్లిలేకుండానే నవోమికి ప్రెగ్నెన్సీ!



**సిడ్నీ:** జపాన్ టెన్నిస్‌స్టార్ నవోమి ఒసాకా తొలిగ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్‌కు దూరం అయింది. కెరీర్‌లో నాలుగుగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుచుకున్న ఈజపాన్‌స్టార్ ఈ ఏడాదిమొత్తం ఆటకు దూరంగా ఉంటానని చెప్పింది. తానుప్రస్తుతం గర్భవతినని తెలిపిన ఒసాకా త్వరలోనే తల్లిని కాబోతున్నట్లు ట్వీట్‌చేసింది.మళ్లీ టెన్నిస్‌కోర్టులోకి రావాలనిచూస్తున్నా. కానీ నాజీవితానికి సంబంధించి చిన్న అప్‌డేట్‌మీతో పంచుకుంటున్నా.

నేనుభవిష్యత్తులో ఆడాల్సిన ఆట చాలా మిగిలే ఉంది. నాకు పుట్టబోయే బిడ్డ నామ్యాచ్‌లుచూడాలి. చూసి తన స్నేహితులతో ఆమెనాతల్లి అని చెప్పుకోవాలని పేర్కొంది. ప్రెగ్నెన్సీకి సంబంధించిన స్కాన్ రిపోర్టులుకూడా షేర్‌చేసింది. అయితే ఒసాకాకు ఇంకా పెళ్లికాలేదు. ఆమెప్రముఖ అమెరికన్ ర్యాపర్ సింగర్ అయిన కోరేడ్‌తోసహజీవనంచేస్తోంది. 2019నుంచి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారు. ఒసాకాకంటే కోరేడ్ ఓ ఏడాదిచిన్నోడు. ఇద్దరూ ఏడాదిపాటు సీక్రెట్‌గా సహజీవనంచేసారు. 2020లో వీరి రిలేషన్‌షిప్ బయటపడింది. అప్పటినుంచి ఇద్దరూ బహిరంగంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. తమ పెళ్లిగురించి ప్రకటించకపోయినా ఒసాకా మాత్రం తాజాగా తన ప్రెగ్నెన్సీగురించి ప్రకటించింది.

## ప్రవాసులకూ యుపిఐ సేవలు

**ముంబై, జనవరి 12:** విదేశాల్లో ఉండే భారతీయులు, భారత సంతతి వ్యక్తులు కూడా యుపిఐ సేవలను ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పించనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ప్రకటించింది. యుపిఐని అభివృద్ధి చేయడమే కాకుండా, దీని అమలు బాధ్యతలను చూస్తోంది ఈ సంస్థ. భారతీయ బ్యాంకుల్లో ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలున్న వారు యుపిఐ ద్వారా చెల్లింపులు, నగదు సేవలను వినియోగించుకోవచ్చు.

విదేశాల్లో ఉండే వారికి అక్కడి ఫోన్ నంబర్లు ఉంటాయి. ఆఫోన్ నంబర్లకు అనుసంధానమైన ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలకు లింక్‌చేసి, యుపిఐ సేవలను పొందొచ్చు. అంటే యుపిఐ సేవల కోసం భారతీయ సిమ్ కార్డు అవసరం లేదు. ముందుగా సింగపూర్, అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, ఒమన్, ఖాతార్, యుఎఇ, సౌదీ అరేబియా, హాంగ్‌కాంగ్ దేశాల్లో ఉండే వారికి



ఈ అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ దేశాల్లో ఉండే వారికి అక్కడి ఫోన్ నంబర్లు ఉంటాయి. ఆ ఫోన్ నంబర్లకు అనుసంధానమైన ఎన్‌ఆర్‌ఇ, ఎన్‌ఆర్‌ఒ ఖాతాలకు లింక్ చేసి, యుపిఐ సేవలను పొందవచ్చు. అంటే యుపిఐ సేవల కోసం భారతీయ సిమ్ కార్డు అవసరం లేదు. ముందుగా సింగపూర్, అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, ఒమన్, ఖతార్, యుఎఇ, సౌదీఅరేబియా, హాంగ్‌కాంగ్ దేశాల్లో ఉండే వారికి ఈ అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఈ దేశాల్లోని భారత సంతతి వారు ఎన్‌ఆర్‌ఇ ఖాతాను, ఈ దేశాల్లో నివసిస్తున్న భారతీయులు ఎన్‌ఆర్‌ఒ ఖాతాను తెరిచి, వాటితో యుపిఐ సేవలు పొందవచ్చు. మరో యుపిఐ యూజర్‌కు నగదు బదలీ, చెల్లింపుల సేవలను చేసుకోవచ్చు. విదేశీ మారకం నిర్వహణ చట్టం, ఆర్‌బిఐ నిబంధనలు వీరికి వర్తిస్తాయి.

## రియల్ ఎస్టేట్‌లో నంబర్ త్రీ హైదరాబాద్

**హైదరాబాద్, జనవరి 12:** దేశంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో కూడా రియల్ ఎస్టేట్ జోరందుకుంది. గత యేడాది హైదరాబాద్ స్థిరాస్తి విభాగంలోవాణిజ్య స్థలం వినియోగం 12శాతం పెరిగిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తన తాజా నివేదికలో వెల్లడించింది. మొత్తం 67 లక్షల చదరపు అడుగుల నిర్మాణ స్థలాన్ని కంపెనీలు అద్దెకు తీసుకున్నట్లు పేర్కొంది. దీనిద్వారా దేశవ్యాప్తంగా 8 ప్రధాననగరాల్లో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ కమర్షియల్ స్థలానికి



ఐటికంపెనీల నుంచి ఎక్కువ గిరాకీ లభిస్తున్నా, ఇటీవల కాలంలో ఇతర రంగాల కంపెనీలు అద్దెకు తీసుకోవడం చాలా పెరిగింది. కో వర్కింగ్, బిఎఫ్‌ఎస్‌ఐ విభాగాల కంపెనీలు ఇందులో ముందున్నాయని తెలిపింది. హైదరాబాద్‌లో చదరపు అడుగుల నిర్మాణ స్థలానికి సగటు అద్దె రూ.65గా ఉందని, 2021సంవత్సరంతో పోలిస్తే 6శాతం అధికమని తెలిపింది. ఇక నివాసగృహాల విషయానికివస్తే 2021లో హైదరాబాద్‌లో 43,847 కొత్త ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, 31,046 కొత్త ఇళ్ల అమ్మకాలు నమోదు అయ్యాయని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఇక 2021తో పోలిస్తే కొత్త ఇళ్ల నిర్మాణంలో 22.7శాతం ఇళ్ల అమ్మకాలలో 27.7శాతం వృద్ధి నమోదైంది. నివాస గృహాల చదరపు అడుగుల సగటు ధర 2021తో పోలిస్తే 5.6 శాతం అధికమై రూ.4,984కు చేరింది. నగరంలోని హైటెక్ సిటీ, కొండాపూర్, కూకట్ పల్లి, రాయదుర్గం, మణికొండ తదితర ప్రాంతాల్లో కార్యాలయాల గిరాకీ కూడా బాగానే ఉంది. ఇక నివాసాల విషయానికి వస్తే, గండిపేట, తెల్లాపూర్, కొల్లూరు, నార్సింగ్‌లలో ఆదరణ ఎక్కువగా ఉంది. ఇక్కడ కొత్త ప్రాజెక్టులు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే హైరదాబాద్ స్థిరాస్తి విభాగంలో ఐటి రంగమే ఒక ఇంధనంగా ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా హైదరాబాద్ బ్రాంచ్ సీనియర్ డైరెక్టర్ శామ్సన్ ఆర్థర్ తెలిపారు.

## వాణిజ్యం

## ఆమ్రపాలి గ్రూప్ ఎండీపై హత్య కేసు

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఎనిమిదేళ్ల క్రితం నాటి ఓ హత్య కేసులో ఆమ్రపాలి గ్రూప్ ఎండీ అనిల్ శర్మపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. ఆయనతో సహా మొత్తం ఆరుగురిపై అభియోగాలు మోపింది. బీహార్‌లోని లఖిసరాయ్‌లో ఉన్న బాలికా విద్యాపీఠ్ సెక్రటరీ డాక్టర్ శరత్ చంద్ర 2014 ఆగస్టులో హత్యకు గురయ్యారు. పాట్నా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. విద్యాపీఠ్‌కు చెందిన భూముల్ని, ఇతర ఆస్తుల్ని కాజేయాలన్న ఉద్దేశంతోనే శరత్ చంద్రను హత్యచేశారని సిబిఐ ఆరోపించింది. శరత్ చంద్ర భార్య ఫిర్యాదు మేరకు ఈ కేసులో పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. మరికొంత మందితో కలిసి అనిల్ శర్మ విద్యాపీఠ్ ట్రస్ట్‌ను దోచుకున్నారని ఆమె దానిలో ఆరోపించారు. 2009లో భూముల్ని, ఇతర ఆస్తుల్ని హస్తగతం చేసుకొని శరత్ చంద్రను పదవి నుంచి తొలగించారని పేర్కొన్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వివాదం ఏర్పడిందని తెలిపారు. హత్య జరగడానికి ముందు కూడా శరత్ చంద్రపై పలుసార్లు దాడులు జరిగాయని తాజాగా సిబిఐ పేర్కొంది. విద్యాపీఠ్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆయన పలుసార్లు ప్రశ్నించడం వల్లే అలా జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో తెలిసినట్లు తెలిపింది. విద్యాపీఠ్ ఆదాయాన్ని చట్టవిరుద్ధంగా వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేసుకోవడంపై శరత్ చంద్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొంది. దీంతో ఆయన, ఆయన ఇంటిపై పలుసార్లు దాడి చేసినట్లు వెల్లడించింది. మరోవైపు ఆమ్రపాలి గ్రూప్ నిధుల అవకతవకల నేపథ్యంలో అనిల్ శర్మపై ఇప్పటికే పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే.

## సాహ్ పాలిమర్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, జనవరి 12:** స్టాక్ మార్కెట్లో గురువారం సాహ్ పాలిమర్స్ సూపర్ ఎంట్రీ ఇచ్చింది. ఒక్కో షేర్ ధర రూ.100 కంటే తక్కువ ధర కలిగి ఉన్న ఐపిఒ నమ్మక ఇన్వెస్టర్లకు మాత్రం బలమైన రాబడులను అందించింది. తొలిరోజే మార్కెట్ అరంగేట్రంలో దాదాపుగా 30 శాతానికిపైగా ప్రీమియం రేటుకు జాబితా చేయబడింది. బిఎస్‌ఇ సూచిలో 30.77శాతం ప్రీమియంతో రూ.85 వద్ద లిస్టయ్యాయి. ఐపిఒలో స్టాక్స్ ఎలాట్ అయిన ఇన్వెస్టర్ల పంట పండిందనే చెప్పుకోవాలి. అలా షేర్లు కేటాయించబడిన వారికి ఒక్కో షేరుపై రూ.20 లాభాన్ని ఆర్జించాయి. లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. ఇది ఇన్వెస్టర్లు ఊహించిన దాని కంటే అత్యధిక పనితీరు. లిస్టింగ్ తర్వాత బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు 5శాతం వరకు పెరిగాయి. ఆ తర్వాత షా పాలిమర్స్ షేరు ధర రూ.89.25కి చేరుకుంది. కంపెనీ ఐపిఒ సమయంలో కంపెనీ షేర్లకు రూ.61-65ను ప్రైస్ బ్యాండ్‌గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ సమయానికి షా పాలిమర్స్ షేరు ధర ఇష్యూ ధర కంటే దాదాపుగా 37 శాతం వరకు పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చాయి. ఎన్‌ఎస్‌ఇలో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ 56,10,000 షేర్లకు వ్యతిరేకంగా 9,79,44,810 షేర్లకు బిడ్లను అందుకుంది. రిటైల్ ఇండివిజువల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 39.78 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ సెగ్మెంట్ 32.69 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ షేర్ 2.40 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది.

## ఉద్యోగులకు టిసిఎస్ వేరియబుల్ పే

**ముంబై, జనవరి12:** ఐటి కంపెనీల్లో ఉద్యోగులకు వేరియబుల్ పే విధానాన్ని అమలు చేస్తారని మనందరికీ తెలిసిందే. అయితే కంపెనీ పనితీరును బట్టివాటి చెల్లింపులు ఆధారపడి ఉంటాయి. ఈ సమయంలో ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ వెల్లడించింది. తాను 100 శాతం వేరియబుల్ పే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన చేసింది. టిసిఎస్ ఇటీవల విడుదల చేసిన మూడో త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. దీంతో కంపెనీ షేర్లు కూడా స్టాక్ మార్కెట్లో నష్టాలను చవిచూశాయి. కానీ కంపెనీ తనఉద్యోగులకు మాత్రం శుభవార్త చెప్పింది. అర్హులైన ఉద్యోగులందరికీ 100 శాతం వేరియబుల్ పే చెల్లింపులు చేస్తామని తెలిపింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నిర్ణయం వల్ల దాదాపుగా 70శాతం మంది ఉద్యోగులు లాభపడనున్నట్లు సమాచారం. ఐటి రంగంలో అత్యుత్తమ కంపెనీగా కొనసాగుతున్న టిసిఎస్, మిగిలిన 30శాతం మంది ఉన్నతాధికారుల పనితీరు ఆధారంగా వేరియబుల్ వేతనాన్ని ప్రకటించింది. ఉన్నతాధికారుల పనితీరు అద్భుతంగా ఉంటే 100 శాతానికి పైగా చెల్లింపు చేయాలని కంపెనీ నిర్ణయించినట్లు సమాచారం. ఆపరేటింగ్ మార్జిన్ సమస్య ఉన్నప్పటికీ, రెండవ త్రైమాసికంలోనూ టిసిఎస్ తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ పే చెల్లించింది. టిసిఎస్ కంపెనీ ఆటుపోట్లు ఉన్నప్పటికీ తన ఉద్యోగులకు రెండు త్రైమాసికాల్లోనూ 100 శాతం వేరియబుల్ పే చెల్లించాలని నిర్ణయించింది. అయితే అదే సమయంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు 65శాతం వేరియబుల్ పే మొత్తం లభిస్తుందని, సి3ఎ కేటగిరీ, అంతకంటే ఎక్కువ ఉన్న ఉద్యోగులకు వారి పనితీరు ఆధారంగా బోనస్ ఇవ్వబడుతుందని కంపెనీ మానవ వనరుల డిపార్ట్‌మెంట్ పంపిన అంతర్గత మెయిల్‌లో వెల్లడించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లోనే ముగిసాయి. ఆరంభంలో పాజిటివ్‌గా ఉన్నప్పటికీ ఎఫ్అండ్ఒ కాంట్రాక్ట్‌ల గడువు ముగియనున్న నేపథ్యంలో ఎఫ్‌ఐఐల భారీ విక్రయాలతో లాభాలు ఆవిరైపోయాయి. రోజంతా ఊగిసలాడిన సెన్సెక్స్ చివరికి 147 పాయింట్లు క్షీణించి 59,958 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 38 పాయింట్లు నష్టపోయి 17,858 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరోవైపు ఐటి దిగ్గజాల డిసెంబరు త్రైమాసిక ఆదాయాలు, యుఎస్ ద్రవ్యోల్బణ డేటా అంచనాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తత కొనసాగుతోంది. అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బిఐ లైఫ్, లార్సెన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, దివీస్ ల్యాబ్స్, బిపిసిఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## 11% క్షీణించిన రత్నాభరణాల ఎగుమతులు

**న్యూఢిల్లీ, జనవరి 12:** గతేడాది డిసెంబర్‌లో మొత్తం రత్నాభరణాల ఎగుమతులు 11.25 శాతం తగ్గి రూ.19,432.88 కోట్లుగా నమోదయ్యాయని జెమ్స్ అండ్ జ్యుయెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) తెలిపింది. ధరలు పెరగడం, జీవనవ్యయంపై ప్రభావం చూపడం వంటి కారణాలతోనే ఎగుమతులు పడిపోయాయని కూడా జిజెఇపిసి ఒక ప్రకటనలో తెలిపింది. అంతకుముందు 2021, డిసెంబర్‌లో రత్నాభరణాల ఎగుమతులు రూ. 21,896.46 కోట్లుగా ఉంది. అలాగే 2022 ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో మొత్తం ఎగుమతులు 6.28 శాతం పెరిగి రూ.2,27,534.50 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో రూ.2,14,087.94 కోట్ల విలువైన రత్నాభరణాల ఎగుమతులు నమోదయ్యాయి. గతేడాది తొమ్మిది నెలల కాలంలో మొత్తం ఎగుమతులు సానుకూల ధోరణిని సూచిస్తున్నాయి. కానీ డిసెంబర్ నెలకు సంబంధించి గణాంకాలు ద్రవ్యోల్బణం, ఇతర అంతర్జాతీయ ప్రతికూల పరిణామాల కారణంగా తగ్గాయని జిజెఇపిసి చైర్మన్ అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.